Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 01 | సంచిక : 267 | శుక్రవారం | అక్టోబరు 17, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No.03 | Issue No.267 | Friday | 17 October 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## రాయలసీమకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం..

### మోదీనే మన జాతీయ నేత

- మోడీ సహకారం తో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు
- సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు

**ప్రజాభూమి ప్రతినిధి,కర్నూలు :** ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్ లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ పిలుపే తారకమంత్రం అవుతుందని సీఎం అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ


2 పేజీలో..



## మల్లన్న సేవలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

- ప్రధాని వెంట చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన సేవలో పాల్గొన్న మోదీ
- శ్రీ శివాజీ మహరాజ్ స్మారక స్ఫూర్తి కేంద్రం పరిశీలన

**ప్రజాభూమి ప్రతినిధి,శ్రీశైలం :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం శ్రీశైలం పర్యటనకు విచ్చేశారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం అధికారులు, వేద పండితులు, జిల్లా అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. మొదటిగా స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేసిన ప్రధాని మోదీ అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించిన తర్వాత ఆలయం బయట కాసేపు ధ్యానంలో గడిపారు. ఆలయ వేద పండితులు వేదమంత్రోచ్చారణాల మధ్య మోదీకి, చంద్రబాబు నాయుడు కి పవన్ కళ్యాణ్ కి ఆశీర్వచనం అందజేశారు.





- మిగతా 2లో..



## న్యాయవాదిపై కోర్టు ధిక్కార కేసు

**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** సిజెఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై దాడికి యత్నించిన న్యాయవాదిపై కోర్టు ధిక్కార కేసుకు అటార్నీ జనరల్ అనుమతించినట్లు సుప్రీంకోర్టుకు గురువారం సమాచారం అందిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

- మిగతా 2లో..



## పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట

**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఊరట లభించింది. అదనపు సాక్షులను అనుమతిస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను గౌహతి హైకోర్టు కొట్టివేసింది.

- మిగతా 2లో..

## నమోను నమ్మితే న్యాయం జరుగుతుంది

### అక్కడ నమో ఇక్కడ సీబీఎన్..

- అభివృద్ధి కావాలంటే ఒకే ప్రభుత్వం ఉండాలి
- కర్నూలు సూపర్ జిఎస్ టి- సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్



**ప్రజాభూమి ప్రతినిధి, కర్నూలు :** మన నమోని నమ్మితే కచ్చితంగా న్యాయం జరుగుతుందని ,అక్కడ నమో ఇక్కడ సీబీఎన్ ఉండాలని,అదే విదంగా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రభుత్వం కొనసాగింపు ఉండి తీరాలని మంత్రి నారా లోకేష్ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లపై పొగడ్తల వర్షం కురిపించారు.

- మిగతా 2లో..



## అత్యాచార నిందితుడిని పట్టుకున్న రైల్వే పోలీసులు

**ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు:** ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం గుంటూరు స్టేషన్‌కు చేరుకున్న సంత్రగాచి స్పెషల్ రైలులోని మహిళా బోగీలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు.

- మిగతా 2లో..



## మోదీ ఒక కర్మయోగి..

### ఆయన రెండు తరాలను నడుపుతున్నారు : పవన్ కల్యాణ్

- ప్రధాని మోదీపై పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం
- ఫలితం ఆశించని కర్మయోగి మోదీ అని కితాబు
- కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

2 లో

**ప్రజాభూమి ప్రతినిధి, కర్నూలు :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ విధమైన ఫలితాలూ ఆశించకుండా దేశం కోసం పనిచేసే ఒక కర్మయోగి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ప్రధాని ముందుకు సాగుతున్నారని ఆయన ప్రశంసించారు. కర్నూలు శివారు నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 2.37 కోట్ల విలువైన బంగారం పట్టివేత

- కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్‌కు వచ్చిన ప్రయాణికుడు
- డీఆర్ఐ అధికారుల తనిఖీల్లో 7 బంగారు కడ్డీలు గుర్తింపు
- 1.8 కిలోల బరువు ఉన్న ఈ కడ్డీల విలువ రూ. 2.37 కోట్లు ఉంటుందని అంచనా

2 పేజీలో..

## చమురు, గ్యాస్ దిగుమతుల్లో వినియోగదారుల ప్రయోజనాలకే భారత్ ప్రాధాన్యత

- రణధీర్ జైస్వాల్



**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** రష్యా నుండి చమురు కొనుగోలును తగ్గిస్తామని ప్రధాని మోడీ తనకు హామీ ఇచ్చారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై కొన్ని గంటల వ్యవధిలోనే భారత విదేశాంగమంత్రిత్వశాఖ స్పందించింది. ఇంధన వనరుల విషయంలో వినియోగదారుల ప్రయోజనాలకే భారత్ ప్రాధాన్యతనిస్తుందని విదేశాంగమంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. చమురు, గ్యాస్‌ల

2 పేజీలో..

## ప్రైవేట్ కోరల్లో శిల్పారామం !

ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి (తురక అమరనాథ్) - తిరుపతి

తిరుమల విశిష్టతతో అంతర్జాతీయ ప్రాధాన్యం పొందుతున్న పవిత్ర క్షేత్రం, టెంపుల్ సిటీ తిరుపతి నగరం రోజు రోజుకూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నప్పటికీ, మరోవైపు ప్రభుత్వ భూములపై ప్రైవేటు ఆక్రమణలు ఆందోళన కలిగిస్తున్నాయి. కోట్లు కోట్లు విలువైన ప్రభుత్వ భూములు కొందరు ప్రవేట్ వ్యక్తుల కోరల్లోకి జారిపోతూ, అధికారులు కళ్లుమూసి చూడటం నగర ప్రజల్లో చర్చనీయాంశమైంది. తిరుచానూరులోని శిల్పారామం గతంలో తిరుచానూరు పెద్ద చెరువు వందల ఎకరాలు పంటలకు నీరు సరఫరా చేసిన ఘనత ఈ చెరువుది.

- లీజుల పేరిట ప్రభుత్వ భూముల దోపిడీ
- ఎంత కట్టుకుంటే అంత ఇస్తారు" అంటున్న అధికారులు!




నగరం విస్తరిస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో హస్తకళల ప్రోత్సాహానికి ప్రతీకగా శిల్పారామంను స్థాపించిన తిరుమల సందర్శనకు వచ్చే భక్తులు తిరుపతి నగర ప్రజలు ఆహ్లాదకరంగా వీక్షించేందుకు అనుగుణంగా శిల్పారామంను నెలకొల్పారు. ఆ ప్రాంగణం ప్రస్తుతం ప్రైవేటు సంస్థల 'లాభ కేంద్రంగా' మారిపోతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం కట్టిన ఈ శిల్పారామం భూమిని లీజు పేరుతో ప్రైవేటు సంస్థలకు ఇచ్చి, ఆ పరిమితులు దాటి నిర్మాణాలు సాగుతున్నా తమకేమీ కనిపించలేదు అనే విధంగా వ్యవహరిస్తున్నారు.



వివరాలు 2లో..

ప్రజాభూమి
శుక్రవారం, అక్టోబర్ 17, 2025


# సంపాదకీయం

## తాయిలాలకు లొంగితే అంతే సంగతులు !



ఎన్నికల ముందు హామీలు ఇచ్చే వారిని ప్రజలు నమ్మడం మానేస్తే ప్రజాస్వామ్యం బోలపేతం అవుతుంది. అంతెందుకు అసలు నాయకుల హామీలను పట్టించుకోవద్దు. ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీల హామీలను దరిచేరకుండా చూసుకోవాలి. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం కాదు..ప్రజలు తమ ఎజెండాను నాయకుల ముందు ఉంచాలి. గ్రామాల వారీగా ప్రజలే ఎజెండా విధించాలి. రోడ్లు వేస్తారా లేదా అడగాలి. మంచినీటి సరఫరా చేస్తారా లేదా నిలదీయాలి. ఇలాంటి సమస్యల ను ఏ గ్రామానికి ఆ గ్రామ ప్రజలే గుర్తించి నాయకులకు ఎజెండా నిర్దేశించాలి. కిలోరూపాయి బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి లొంగితే అంతే సంగతులు. అలా చేసి అధికారంలోకి వచ్చిన నేతలు రాష్ట్రాలను లూటీ చేసేస్తున్నారు.అందుకు తెలుగు రాష్ట్రాలు పక్కా ఉదాహరణ అని చెప్పవచ్చు. బీహార్‌లో పదేళ్లుగా అటుఇటుగా ఎన్‌డిఎ ప్రభుత్వమే నడుస్తోంది. నితీశ్ కుమార్ సిఎంగా పెద్దగా మార్పులకు శ్రీకారం చుట్టింది లేదు. అంతకుముందు లాలూ ప్రసాద్ యాదవ్ కూడా కుటుంబ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. లాలూ లేదా, నితీశ్ కుమార్‌లు పెద్దగా బీహార్‌లో ప్రభావితం చేసేంతగా పాలన సాగించలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. బీహార్ ఓ రకంగా కళింగ రాజ్యంగా చెప్పకోవాలి. పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని మౌర్యులు పాలించారు. ఆర్య చాణక్యుడు అక్కడే ఉండేవారు. నలంద విశ్వవిద్యా లయం ఒకప్పుడు ప్రపంచానికి మార్గం చూపింది. ఇలాంటి నేల బీహార్‌లో ఇప్పుడు అరాచకం సాగుతోంది. ఇకపోతే రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల అది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. బీహార్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని స్థాపించి దేశ రాజకీయాలను మలుపు తిప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. మరోమారు ఎన్‌డిఎ అధికారం కోసం ఎత్తులు వేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకం గా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. అయితే బంగ్లా చొరబాటు దారుల సమస్య కూడా తీవ్రంగా ఉంది.

ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఇకపోతే ఓట్ల తొలగింపు ఆరోపణలు చేస్తున్న రాహుల్ సక్రమంగా రుజువు చేయలేక పోయారు. సుప్రీం కూడా తొలగించిన ఓట్లకు సంబంధించి రుజువులతో అఫిడవిట్ వేయాలని సూచించినా వెనక్కి పోయింది. మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! అయితే అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు విన్యాసాలు చేస్తున్నాయి. తాజాగా 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలో బీహార్ అభివృద్ధికి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ పార్టీల్లో స్పష్టత లేదు. కేవలం ఓట్లు కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం అందరిపనిగా మారింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నేతల కుయుక్తులను గమనించాలి. తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి. తాయిలాలు ఆశపడితే మరో ఐదేళ్లు లొంగిపోవాల్సి ఉంటుందని గుర్తించాలి.

## అత్యాచార నిందితుడిని పట్టుకున్న రైల్వే పోలీసులు

తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. 35 ఏళ్ల మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగిలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశించాడు. కొద్దిసేపటికే తలుపు మూసివేసి ఆమెను కత్తితో బెదిరించాడు. ఆమె వద్ద ఉన్న రూ.5,600, సెల్‌ఫోన్, హ్యాండ్‌బ్యాగును లాక్కొని దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. పెదకూరపాడులో ఫలకనామ ఎక్స్‌ప్రెస్ క్రాసింగ్ కోసం రైలును నిలిపివేశారు. అదే అదునుగా పెదకూరపాడు రైల్వే స్టేషన్ దిగి పారిపోయాడు. మంగళవారం రైలు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకున్న అనంతరం బాధితురాలు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నడికుడి జీఆర్పీ పోలీసులకు బదిలీ చేశారు.

## చమురు, గ్యాస్ దిగుమతుల్లో వినియోగదారుల ప్రయోజనాలకే భారత్ ప్రాధాన్యత

ముఖ్యమైన దిగుమతిదారుగా భారత్ ఉంది. ఇంధనం విషయంలో భారతీయ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటానికే మేము ప్రాధాన్యతనిస్తాము. మా దిగుమతి విధానాలు కూడా పూర్తిగా ఈ లక్ష్యంతోనే మార్గనిర్దేశం చేస్తాయి. స్థిరమైన ఇంధన ధరలు, సురక్షితమైన సరఫరాలను నిర్ధారించడం మా ఇంధన విధానాల లక్ష్యాలు. ఇందులో భాగంగానే.. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎనర్జీ వనరులను విస్తృతంగా ఉపయోగించడం, వాటిని వైవిధ్యపరచడం కూడా ఉన్నాయి అని రణధీర్ జైస్వాల్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇక అమెరికా విషయానికొస్తే.. మేము చాలా సంవత్సరాలుగా మా ఇంధన సేకరణను విస్తరించడానికి ప్రయత్నిస్తున్నాము. గత దశాబ్దంలో ఇది క్రమంగా పురోగమిస్తోంది. అమెరికాలో ప్రస్తుత పరిపాలన భారత్‌తో ఇంధన సహకారాన్ని మరింత పెంచుకోవడంలో ఆసక్తి చూపుతోంది. దానికి తగ్గట్టుగా చర్చలు కొనసాగుతున్నాయి అని రణధీర్ తన ప్రకటనలో వెల్లడించారు.

# మల్లన్న సేవలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



అమ్మవారి స్వామి వార్ల ప్రసాదాలను అలాగే చిత్రపటాన్ని మోడీకి ఆలయ అధికారులు అందించారు. మోదీకి గౌరవపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా శ్రీశైల ఆలయ కళా రూపాన్ని మోదీ కి ప్రదానం చేశారు. ప్రధానమంత్రి గారికి ఆలయ విశేషాలను అధికారులు తెలియచేశారు. సుమారు గంట సేపు ప్రధాని ఆలయంలో గడిపారు.
శ్రీ శివాజీ మహారాజ్ స్మారక స్ఫూర్తి కేంద్రానికి ప్రధాని మోదీ
శ్రీశైలంలోనే ఉన్న ఛత్రపతి శ్రీ శివాజీ మహారాజ్ స్మారక స్ఫూర్తి కేంద్రాన్ని శ్రీశైలం పర్యటనలో ప్రధాని మోదీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా సందర్శించారు. కేంద్రంలోని గోడలపై ఉన్న శివాజీ జీవిత విశేషాలు తెలియజేసే చిత్రాలను ఆసక్తిగా మోదీ పరిశీలించారు. కేంద్రంలో ఉన్న అతి పెద్ద శివాజీ చిత్రానికి మోదీ నమస్కరిం చారు. దర్బార్ హాలు, ధ్యాన మందిరాల ప్రాముఖ్యతను అధికారులు మోదీకి వివరించారు. ధ్యాన మందిరంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి పూలను సమర్పించి నమస్కరించారు. కేంద్రం నిర్వహణ వివరాలను తెలుసుకొని నిర్వాహకులను అభినందించారు.

# ప్రైవేట్ కోరల్లో శిల్పారామం!

**లీజు పరిమితిని మించి నిర్మాణాలు!**
సమాచారం మేరకు ఐదు సంవత్సరాల లీజు కాలానికి "లావణ్య ఫోటో ఫ్రేమ్" అనే ప్రైవేటు సంస్థకు శిల్పారామంలో స్థలం కేటాయించబడింది. కానీ ఆ సంస్థ ఇచ్చిన పరిమితికి మించి నిర్మాణాలు చేపడుతుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై ప్రజాభూమి ప్రతినిధి శిల్పారామం సీఈఓ స్వామి నాయుడు ని ఫోన్ ద్వారా సంప్రదించగా, ఆయన "మేము లీజుకు ఇచ్చాం, వారు ఎంత కట్టుకుంటే అంత మాకు డబ్బులు ఇస్తారు" అని నిర్లక్ష్య ధోరణితో సమాధానం ఇచ్చి ఫోన్ కట్ చేశారు. ఒక మీడియా ప్రతినిధిగా వివరణ కోరితేనె అంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యక్తి సామాన్య ప్రజలతో ఎలా వ్యవహరిస్తారో ఊహకందని పరిస్థితి.

**హస్తకళలకు కేటాయించిన స్థలాలు – ప్రైవేటుల చేతుల్లోకి!**



ప్రభుత్వం శిల్పారామాన్ని స్థాపించిన ఉద్దేశ్యం స్థానిక హస్తకళాకారులను ప్రోత్సహించడం. అయితే వారిని విస్మరించి, వాణిజ్య లాభాల కోసం ప్రైవేటు సంస్థలకు స్థలాలు ఇవ్వడం పట్ల కళాకారుల వర్గం తీవ్రంగా స్పందిస్తోంది. హస్తకళల కోసం కేటాయించిన భూములు లాభాల కోసం ఉపయోగిస్తే ప్రభుత్వ సంకల్పం ఎక్కడ? అని ప్రశ్నిస్తున్నారు.

**ప్రజా ఆస్తులపై మోసపూరిత లావాదేవీలు?**
ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల ప్రమేయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు లబ్ధిదారుల చేతుల్లోకి ప్రభుత్వ భూములు వెళ్ళేలా ప్రణాళికాబద్ధంగా ఒప్పందాలు కుదుర్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మనల్ని ఎవరు అడుగుతారు? అనే ధీమాతో అధికారులు వ్యవహరిస్తున్న తీరు తిరుపతి ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది.

**ప్రవేట్ వ్యక్తుల ప్రభుత్వ భూములు ధరాదత్తం చేస్తే చేస్తే భవిష్యత్ తరాలకు ఏమి మిగులుస్తారు?**
ప్రజల ఆస్తి, ప్రభుత్వ భూములు ఇలా ప్రైవేటులకే దారదత్తం చేస్తే భవిష్యత్ తరాలకు ఏమి మిగులుస్తారు? అని సామాజికవేత్తలు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి లాభాల కోసం ప్రభుత్వ యంత్రాంగం ప్రైవేటు వ్యక్తులతో చేతులు కలపడం పట్ల అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# రాయలసీమ కు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం...

చిప్ ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ, వంటి సంక్షేమ పథకాలను కేంద్ర సహకారంతోనే సూపర్ హిట్ చేశామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి 16 నెలలుగా ప్రధాని మోదీ అందిస్తున్న సాయాన్ని మరువలేం అన్నారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రాబోతోందని సీఎం చెప్పారు. రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరో స్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్ తయారీ, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వీటితో పాటు సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ రావడానికి కారణమైన ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నట్టు సీఎం వ్యాఖ్యానించారు.

కేంద్రంలో రాష్ట్రంలోని ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. ముఖ్యమంత్రిగా.. ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. అత్యంత అంకిత భావంతో దేశానికి సేవలు అందిస్తున్న మోదీ ఓ విశిష్టనేత అని కొనియాడారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారని.. ఆయన 21 వ శతాబ్దపు నేత అని సీఎం వ్యాఖ్యానించారు. ఎలాంటి విరామం లేకుండా ప్రజల సేవలోనే ఆయన అంకితమై ఉన్నారని.. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు.

**జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లాభమే**
ఒకే దేశం ఒకే పన్ను – ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ది కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్ గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు.

**ఏపీలో రూ.13,429 కోట్ల కేంద్ర ప్రాజెక్టులు**
రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. అలాగే ఇంకొన్నింటిని శంకుస్థాపనలు చేశారు. మరో రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. రూ.9,449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఇక రూ.2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేశారు.

# నమోను నమ్మితే న్యాయం జరుగుతుంది

నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్ లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిధిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు.సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమో కి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమో కి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జిఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబుకి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. కేంద్రం లో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ అని మంత్రి లోకేష్ అన్నారు.

## న్యాయవాదిపై కోర్టు ధిక్కార కేసు

న్యాయవాది రాకేష్ కిషోర్‌పై కోర్టు ధిక్కార కేసును విచారించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ)చీఫ్, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్‌లు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చిలతోకూడిన ధర్మాసనాన్ని కోరారు. అక్టోబర్ 6న జరిగిన ఈ ఘటనపై సోషల్‌మీడియా తీవ్రంగా వ్యవహరిస్తోందని, న్యాయవ్యవస్థ సమగ్రత మరియు గౌరవాన్ని కించపరుస్తోందని న్యాయవాది వికాస్‌సింగ్ పేర్కొన్నారు. సోషల్‌మీడియాపై నిషేధాజ్ఞలు జారీ చేయాలని మెహతా, సింగ్‌లు కోర్టును కోరారు.ప్రాథమిక హక్కు అయిన భావవ్యక్తీకరణ, స్వేచ్ఛ సంపూర్ణమైనది కాదని, ఇతరుల సమగ్రత, గౌరవానికి భంగం కలిగించకూడదని ధర్మాసనం మండిపడింది. అయితే ఈ ధిక్కార కేసును అత్యవసరంగా జాబితా చేసేందుకు ధర్మాసనం నిరాకరించింది. వారం రోజుల తర్వాత అత్యవసర కేసుల జాబితా అనంతరం పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది. అక్టోబర్ 6న సుప్రీంకోర్టు విచారణ సమయంలో సిజెఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి యత్నించిన సంగతి తెలిసిందే.

## పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట

క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై ఉత్తర్వులు జారీ చేస్తూ.. జస్టిస్ అరుణ్ దేవ్ చౌదరితో కూడిన సింగిల్ జడ్జ్ బెంచ్ సోమవారం కామ్రూప్ మెట్రోపాలిటన్ అదనపు సెషన్జ్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వును పక్కన పెట్టింది. ఈ కేసులో ట్రయల్ కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఆర్ఎస్ఎస్ కార్యకర్త అంజన్‌కుమార్ బోరా దాఖలు చేసిన తొమ్మిదేళ్ల నాటి పరువునష్టం కేసులో .. 2023 మార్చిలో ట్రయల్ కోర్ట్ మెజిస్ట్రేట్ ఆరుగురు సాక్షుల వాంగ్మూలాలను రికార్డింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ముగ్గురు అదనపు సాక్షుల జాబితాను అనుమతించేందుకు నిరాకరిచింది. ఈ ఉత్తర్వులను బోరా సవాలు చేశారు. ఈ కేసులో కొత్త సాక్షులను చేర్చుకోవడానికి అనుమతిస్తూ కామ్రూప్ మెట్రోపాలిటన్ అదనపు సెషన్స్ జడ్జి సెప్టెంబర్‌లో ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ గతేడాది జులైలో గౌహతి హైకోర్టును ఆశ్రయించారు. వరుస విచారణల తర్వాత.. గౌహతి హైకోర్టు ఉత్తర్వులను తోసిపుచ్చింది. అలాగే కేసు విచారణను త్వరగా పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 2.37 కోట్ల విలువైన బంగారం పట్టివేత

**హైదరాబాద్, ప్రజాభూమి ప్రతినిధి :** శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్ చేరుకున్న ఒక ప్రయాణికుడిని డీఆర్ఐ అధికారులు తనిఖీ చేయగా, అతని వద్ద 7 బంగారు కడ్డీలు లభ్యమయ్యాయి.సుమారు 1.8 కిలోల బరువున్న ఈ బంగారు కడ్డీల విలువ సుమారు రూ. 2.37 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాణికుడి నుంచి స్వాధీనం చేసుకున్న వాటిలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 5 బంగారు బిస్కట్లు, రెండు కట్ పీసులు ఉన్నాయి. అధికారులకు అనుమానం రాకుండా వాటిని లగేజీ డోర్ మెటాలిక్ లాక్‌లో కొంత భాగాన్ని, అలాగే పొద్దు తిరుగుడు గింజలు ఉన్న ప్లాస్టిక్ పౌచ్‌లో మరికొంత బంగారాన్ని దాచి తరలించే ప్రయత్నం చేశాడు.

## మోదీ ఒక కర్మయోగి..



ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ కేవలం దేశాన్ని మాత్రమే కాకుండా, ఏకంగా రెండు తరాలను ముందుకు నడిపిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశం తలెత్తుకునేలా చేశారు. భారత పతాకానికి ఉన్న పౌరుషంలాగే, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్ఠను ఆయన నిలబెట్టారు" అని అన్నారు. కూటమి బలోపేతంపై కూడా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన కూటమి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడాలి. కనీసం 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా కొనసాగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడని కీర్తించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా సమష్టిగా పనిచేస్తామని, రాబోయే తరాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా 3

శుక్రవారం ,అక్టోబరు 17, 2025

## జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా నైపుణ్యాలు

**- కెరీర్ పరంగా ప్రపంచవ్యాప్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు**
**- నైపుణ్యాభివృద్ధి సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ప్రస్తుతం జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా యువత నైపుణ్యాలు సముపార్జించాలని.. అప్పుడే కెరీర్ పరంగా ప్రపంచ వ్యాప్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.గురువారం జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాల యం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యా లయంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్‌డీసీ) ద్వారా అందిస్తున్న సేవలకు సంబంధించిన వివరాల ను, సంస్థ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఏపీ ఎస్ఎస్‌డీసీ ద్వారా ఎప్పటిక ప్పుడు నైపుణ్యాభివృద్ధి శిక్షణ



కార్యక్రమాలతో పాటు జాబ్ మేళాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రష్యా, జర్మన్, ఖతార్ తదితర దేశాల్లో కూడా వివిధ ఉద్యోగావకాశాలు పొం దేందుకు ఆయా భాషల్లో శిక్షణతో పాటు ఉద్యో గాలు పొందేందుకు చేయూత నందిస్తాం ద న్నా రు. ఇలాంటి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ వెంట జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వెంట సీపాన శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు ఉన్నారు.

# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం

**❖ గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది ❖ ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ ❖ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ❖ నారా లోకేష్ సారధ్యంలో పండుగలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం ❖ కర్నూలులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ❖ ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని**



ప్రజాభూమిప్రతినిధి,కర్నూలు

వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగిన వారని... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తోందని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామి వారిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అనంతరం ప్రధాని కర్నూలు చేరుకున్నారు. కర్నూలులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జీఎస్టీ బచత్ ఉత్సవ్ పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ మువ్వెన్నల జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు. బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తున్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ కీలకంగా మారింది." అని ప్రధాని అన్నారు.

### ఆంధ్ర ప్రదేశ్ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది

"కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఏపీ అభవృద్ధి ఉంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి -ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా పచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి.

ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేసే సంస్థ ఏర్పాటు కావడం ముదావహం. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుంది. ఆపరేషన్ సింధూర్ లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశాం. కర్నూలును భారత్ డ్రోన్ హబ్ తయారు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషం. ఆపరేషన్ సింధూర్ ద్వారా డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పింది. డ్రోన్ల తయారీ ద్వారా కర్నూలు భారత్ కు ఓ గర్వకారణంగా నిలుస్తుంది." అని ప్రధాన మంత్రి చెప్పారు.

### ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రగతికి మార్గాలు

"ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయి. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది. దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం. తద్వారా దేశ ఇంధన సామర్ధ్యం పెరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి. తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉంది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోంది. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. 20 వేల సిలెండర్ల సామర్ధ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్ ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీ మోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచు తున్నాం.

సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి దేశం వికసిత్ భారత్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది." అని మోదీ వెల్లడించారు.

### ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

"పౌరులకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది ఎన్డీఏ ప్రభుత్వ నినాదం. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అధ్యాయం దేశంలో ప్రారంభమైంది. ప్రజల జీవితాలను సులభతరం చేసే సంకల్పంతో ఎన్డీఏ పని చేస్తోంది. 12 లక్షల ఆదాయం ఉన్న ప్రతీ ఒక్కరికి పన్ను లేకుండా చేశాం. వృద్ధుల కోసం ఆయుష్మాన్ భారత్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నాం. సరిగ్గా నవరాత్రి ముందు జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చాం. ప్రజలపై పన్నుల భారం తొలగించాం. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగలా చేసుకున్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం. ఈ జీఎస్టీ సంస్కరణల వల్ల రూ.8 వేల కోట్ల మేర ప్రజలకు ఆదా అవటం సంతోషం. కానీ ఆ ప్రయోజనాలు అందరికీ అందాల్సి ఉంది... అప్పుడే అది సఫలమైనట్టు. 21 వ శతాబ్దం భారత దేశానిది, 140 కోట్ల మంది భారతీయులది." అని ప్రధాని చెప్పారు.

### శ్రీశైల దర్శనం ఆనందాన్నిచ్చింది

"ఢిల్లీ నుంచి నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా... వివిధ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుంచి సీఎం, డెప్యూటీ సీఎంలతో కలిసి శ్రీశైల దేవస్థానానికి హెలీకాప్టరులో వెళ్లారు. దేవస్థానంలో కొలువైన శ్రీశైల భ్రమరాంబిక, మల్లిఖార్జున స్వామి వార్లను ప్రధాని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల క్షేత్రం విశేషాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రధానికి వేదశీర్వాచనాలిచ్చి... తీర్ధ ప్రసాదాలు అందించారు. ఆ తర్వాత ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని ప్రధాని సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్శించారు.

అక్కడున్న శిల్పాలను, చిత్రపటాల్లోని విశేషాలను ప్రధానికి నిర్వాహకులు వివరించారు. అనంతరం భ్రమరాంబిక గెస్ట్ హౌసులో ప్రధాని భోజన విరామం తీసుకున్నారు. ఆ తర్వాత హెలీకాప్టర్ ద్వారా కర్నూలులో సూపర్ సేవింగ్స్-సూపర్ జీఎస్టీ బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన స్కూలు విద్యార్థులు అందించిన చిత్రపటాన్ని ప్రధాని అందుకున్నారు.

రాయలసీమ ప్రాంతంలో కొలువైన అహోబిలం నర్సింహస్వామి, మహా నందీశ్వరుడు, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ప్రాశస్త్యాన్ని ప్రధాని తన ప్రసంగంలో గుర్తు చేసుకున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో తొలి జ్యోతిర్లింగం ఉన్న సోమనాధ్ ఆలయం ఉన్న గుజరాత్ లో తాను జన్మించానని.. విశ్వనాధుడి భూమి వారణాసిలో సేవచేసే అవకాశం దక్కిందని అన్నారు. రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిదని.. ఇప్పుడు శ్రీశైలం వచ్చి మల్లిఖార్జున స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని కూడా దర్శించానని ఛత్రపతి శివాజీ, అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవి లాంటి శివభక్తులకు ప్రణామాలు తెలిపారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి లాంటి ధీరులకు నమస్కారం చేస్తున్నానని ప్రధాని అన్నారు. ఈ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం



పవన్ కళ్యాణ, మంత్రి నారా లోకేష్ సహా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో సుస్థిర ఆర్థిక ప్రగతి

**- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జీఎస్టీ 2.0 చేయూత**
**- రవాణా, ఆతిథ్య రంగాలకు కొత్త ఉత్తేజం**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా 99 శాతం వస్తువులు, సేవలు పన్ను రహితం కావడం లేదా సున్నా శాతం, 5 శాతం, లేదా 18 శాతం జీఎస్టీ పరిధిలోకి వచ్చాయని.. ఈ సంస్కరణలు సుస్థిర ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం, ది కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన ఆటోలు, సరుకుల రవాణా వంటి వివిధ పనులకు ఉపయోగించే చిన్న వాహనాల ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జీఎస్టీ 2.0 సంస్కరణలు తోడ్పడతాయని.. రవాణా, ఆతిథ్య రంగాల్లో మరింత అభివృద్ధికి వీలవుతుందన్నారు. ప్రయాణికుల రవాణా వాహనాలు, వస్తువుల రవాణా వాహనాలకు 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందని వివరించారు. సూపర్ జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు దాదాపు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు రూ. 300 కోట్లు, ప్రతికుటుంబానికి నెలకు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేల వరకు ఆదా అవుతుందని వివరించారు.

సర్క్యులర్ ఎకానమీతో పాటు కుటుంబ ఆర్థిక సాధికా రతకు ఈ సంస్కరణలు ఎంతో మేలుచే స్తాయన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.ఆర్టీవోలు ఆర్. ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు వై. నాగేశ్వరరావు, వి.పద్మాకర్, అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.ప్రియద ర్శిని, కృష్ణాజిల్లా లారీ ఓనర్ల అసోసియేషన్, విజయవాడ టాక్సీ ఓనర్ల అసోసియేషన్, ఎన్ఏఎంటీఏ అసోసియేషన్, టీఎన్ టీయూసీ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ బాబూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికల బంగారు భవితకు బాసటగా నిలుద్దాం



**- వివక్ష లేని వాతావరణంలో విద్య, సమాన అవకాశాల కల్పనకు కృషిచేద్దాం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: బాలికలకు సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు అందించడంతో పాటు వారు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు సమష్టిగా కృషిచేద్దామని, వారి బంగారు భవితకు బాసటగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించగా వీటిలో విజేత లుగా నిలిచిన వారికి గురు వా రం కలెక్టరేట్‌లో జరిగిన కార్య క్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారు లతో కలిసి పతకాలు, బహుమతులు ప్రదానం చేశారు. బాలికలకు శుభాకాంక్షలు తెలియజేసి.. బాగా చదువుకొని కెరీర్‌లో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి బాలికకు సమానత్వం, సరైన అవకాశాలు కల్పించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, వివిధ రంగాల్లో రాణి స్తున్న మహిళామణులను ఉదాహరిస్తూ ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ కార్యక్రమాలు, పథకా లను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదగాలని బాలికలకు సూచిం చారు. అదేవిధంగా వివక్ష, బాల్య వివా హాలు, హింస వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి కట్టుగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎం హెచ్‌వో డా. ఎం.సు హాసిని, జిల్లా శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి షేక్ రుక్సా నా సుల్తానా బేగం, డీఈవో యూవీ సుబ్బా రావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రజనీ కుమారి, డా. జె.ఇందుమతి, డాక్టర్ మాధవి, గైడ్ టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 17, అక్టోబర్ 2025


## కానిస్టేబుల్స్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి ఉత్తర్వులు




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ఏలూరు జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వారికి ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి ఉత్తర్వులను ఇచ్చారు. గురువారం నాడు ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారిని హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ 317 కె.రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ 110 వై మనోహర్ మరియు హెడ్ కానిస్టేబుల్ 150 ఎన్ వి వి కుమారు లు జిల్లా ఎస్పీ ని ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ ని కలిసి వారికి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి ఉత్తర్వులను ఇచ్చిన దానిపై జిల్లా ఎస్పీ కి ప్రత్యేకముగా కృతజ్ఞతలను తెలియ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి పొందడం అనేది ఉద్యోగస్తులు చేసుకున్న పుణ్యం అని, ప్రతి ఒక్కరు ప్రజలకు మెరుగైన సేవలను అందించుట కొరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ మెరుగైన సేవలు అందించాలని,ఇప్పటి వరకు మీరు కానిస్టేబుల్ గా విధి నిర్వహణ చేసిన ఇప్పటి నుంచి మీకు ఇన్వెస్టిగేషన్ చేసే అధికారాలను కలిగి ఉంటారని, విధి నిర్వహణ లో మీరు ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకుంటూ ప్రజల యొక్క సమస్యల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించి ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించినారు

## కౌన్సిలర్ నేత్రు సుబ్బలక్ష్మి చొరవతో ఎస్ ఎస్ నగర్ రోడ్డు మరమ్మతులు

### హర్షం వ్యక్తం చేస్తున్న ఎస్ఎస్ నగర ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం



మున్సిపాలిటీ 27వ వార్డు ఎస్ఎస్ నగర్ రోడ్డు అధ్వానంగా ఉందని పలుమార్లు మున్సిపల్ సమావేశంలో తెలపడం జరిగినది మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి చిన్న స్పందించి మున్సిపల్ జెసిబి ద్వారా పనులు ప్రారంభించడం జరిగింది రోడ్డు మరమ్మతు పనులను 27వ వార్డు కౌన్సిలర్ నేత్రు సుబ్బలక్ష్మి గణేష్ దగ్గరుండి పర్యవేక్షణ చేస్తూ రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగినది. ఇదే విధంగా ఉదయం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. వారితో నాయకులు బత్తిన చిన్న నేత్రూ గణేష్ యాదవ్ డాక్టర్ గణేష్ శ్రీనివాస్ యాదవ్ సైదం నాగరాజు సెక్రెటరీ నాగేశ్వరావు రవితేజ పాల్గొన్నారు అనంతరం కౌన్సిలర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలందరూ నా దృష్టికి తీసుకో రావడం జరిగినది వెంటనే స్పందించి గురువారం మరమ్మతులు మొదలుపెట్టడం జరిగినది దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు అనంతరం స్థానిక ప్రజలు డాక్టర్ గణేష్ మాట్లాడుతూ వార్డులో ఎప్పుడు పిలిస్తే పలికే వ్యక్తి 27 వార్డు కౌన్సిలర్ సుబ్బలక్ష్మి గణేష్ వారు చాలా కష్టపడి మున్సిపల్ నిధులు తీసుకొచ్చి వార్డు లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం సంతోషమనీ త్వరలో ఈ ఎస్ ఎస్ నగర్ రోడ్డు ని కూడా మరమ్మత్తులు కాక బీటీ రోడ్డుగా మార్చే విధంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారని దానికి ఎస్ఎస్ నగర్ ప్రజలు అందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని ముఖ్యంగా వార్డులో పలన సమస్య అని తెలపక 24 గంటల్లో సమస్యలు క్లియర్ చేసే విధానం వాట్సప్ ద్వారా గ్రూప్ పెట్టి సమస్య క్లియర్ చేయడం మర్చిపో లేనిది అని గెలిచిన ఐదు సంవత్స రాల నుండి ఇప్పటి వరకు సమ స్యల మీదే పోరాడుతున్నారని ఇలాంటి కౌన్సిలర్ ఉండడం మాకు ఎంతగానో ఆనందమని మా మద్దతు ఎప్పుడు సేవ గుణం ఉండే కౌన్సిలర్ అయినటువంటి నేత్రు సుబ్బలక్ష్మి గణేష్ కె అని తెలిపారు అలాగే నాయకులు బత్తిని చిన్నా మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు కౌన్సిలర్ సమాచారం ప్రకారంగా చైర్మన్ బత్తిన నాగలక్ష్మి చొరవతో అభివృద్ధి కార్యక్రమాలకు ముందుకు వెళ్తున్నామని త్వరలో ఈ రోడ్డు సమస్యను కూడా శాశ్వత పరిష్కారం చేస్తా మని తెలిపారు.

## అక్టోబర్ 15 న ఐదు అద్భుత సందర్భాలు : స్కూల్ కస్పాండెంట్ రాంబాబు



ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట

అక్టోబర్ 15 న ఐదు అద్భుత సందర్భాలు కలిగి ఉన్నాయని జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాబు అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి లోని జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు మాట్లాడుతూ భారతదేశానికి ఒక శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయనకు మిసైల్ మ్యాన్ అనే బిరుదునిచ్చారని అత్యంత ప్రతిష్టాత్మకమైన భారత రత్న అవార్డు ఇచ్చి భారత దేశం గౌరవించిందని చెప్పారు. అలాగే చేతుల పరిశుభ్రత దినోత్సవం అని కనుకనే చేతులను శుభ్రం ఉంచుకోవాలని ఆరోగ్యంగా జీవించాలని తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ యోహన్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ అందుల ఆసరా దినోత్సవమని అంధత్వం శాపము కాదని, మనం వారికి ఆసరాగా నిలవాలని వారి హక్కులను కాపాడాలని మనం చనిపోయిన తర్వాత నేత్రదానం చేయుట వలన అందులకు దృష్టి కలగడానికి ఆసరాగా మీరిచ్చిన నేత్రాల ద్వారా జీవించే ఉంటారని విద్యార్థులకు తెలియజేశారు. అంతర్జాతీయ గ్రామీణ మహిళ దినోత్సవం ఈ రోజేనని గ్రామ అభివృద్ధి సాధించడంలో, కుటుంబ జీవిత విధానం మెరుగుపరచడంలో గ్రామీణ మహిళల పాత్ర ఎంతో కీలకమని గుర్తు చేశారు. ప్రపంచ విద్యార్థుల దినోత్సవం అని కోఆర్డినేటర్ మణికుమార్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన మాటలను గుర్తు చేశారు. ప్రపంచాన్ని అన్లాక్ చేయాలంటే విద్యార్థులదే కీలకమైన పాత్రని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ రాంబాబు ప్రిన్సిపల్ యోహాను బాబు , మణికుమార్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్ళచెరువు గ్రామంలో వైయస్ జగన్ తల్లి

### మేడవరపు ఫ్యామిలీకి వైఎస్. విజయలక్ష్మి పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట

మేడవరపు అశోక్ శ్రీనివాసరావు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం వైఎస్ విజయమ్మ హామీ ఇచ్చారు. అధైర్య పడకండి అందరం ఉన్నామని భరోసా కల్పించారు. చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ దివంగత మేడవరపు అశోక్ శ్రీనివాస్ కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి తల్లి వైఎస్. విజయలక్ష్మి బుధవారం పరామర్శించారు. మండలంలోని కళ్లచెర్వులోని అశోక్ స్వగృహానికి వచ్చిన విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతోన్న అశోక్ తల్లి మేడవరపు వరాలమ్మను పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైఎస్. విజయలక్ష్మిని కలిసిన వారిలో కామవరపుకోట జడ్పీటీసీ కడిమి రమేష్, రామన్నపాలెం వైసీపీ సీనియర్ నేత ఉప్పలపాటి శ్రీనివాసరావు, అన్నపనేని రాజశేఖర్, ఆరుమళ్ల ధర్మ, వీరరాఘవులు తదితరులు ఉన్నారు.

## జీలుగుమిల్లిలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన బాలరాజు

ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి



జీలుగుమిల్లిలో గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సందర్భంగా అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాని కూడలి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జాతీయ రహదారి మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, “జీఎస్టీ వ్యవస్థ దేశ ఆర్థిక అభివృద్ధికి కీలకం. ప్రజలు, వ్యాపారులు పన్ను చెల్లింపులో పారదర్శకత పాటించడం ద్వారా దేశ ఆర్థిక బలం మరింత పెరుగుతుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు కక్కిరాల ఉపేంద్ర, పద్దం వెంకట కృష్ణ, సీమకుర్తి శ్రీనివాస్, జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్, ఆర్టీవో అధికారులు, జీఎస్టీ అధికారులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాయంకుల ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి – కామవరపు కోట



శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న భిక్షా కార్యక్రమాలు గురువారం నాటికి 14వ రోజుకు చేరుకున్నాయి. 14వ రోజు భిక్షులను కామవరపుకోట మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బిక్ష కార్యక్రమంలో పాల్గొన్న రాయంకుల సత్యనారాయణ మాట్లాడుతూ మాల ధారణ చేసిన స్వాములకు 50 రోజులపాటు బిక్షలను ఏర్పాటు చేయడం మామూలు విషయం కాదన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన అన్నదాన కమిటీ సభ్యులను అభినందించారు. అన్నదాన కమిటీ సభ్యులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. బిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని కల్పించిన అన్నదాన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్వాముల వద్దన కార్యక్రమంలో పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు ( బొజ్జన్న,) ఎంపీటీసీ బొల్లు సత్యనారాయణ, రామన్నపాలెం మాజీ సర్పంచ్ ఉప్పలపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి అష్టలక్ష్మీ బింది, గంట సమర్పణ



ప్రజాభూమి ప్రతినిధి – ద్వారక తిరుమల

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆల యానికి దత్తత దేవాలయమైన ఐఎస్ జగన్నాధపురం కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో స్వామివా రికి అభిషేక పూజ కార్య క్రమాల్లో వినియోగించేందుకు సుమారు ఒక లక్ష 25 వేల రూపాయలు విలువగల 985 గ్రాముల వెండి అష్టలక్ష్మి బిందె మరియు వెండి గంట బహుకరించిన ఉంద్రాజవరంకి చెందిన గన్నమనేని వెంకట రాజీవ్ ఈ కానుకలు గురువారం ఈవో ఎన్వీ సత్యనారాయణమూర్తికి అందజేశారు ఈ సందర్భంగా దాతకి ఈఓ ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి సంబంధిత బహూకరణ రశీదును స్వామివారి ప్రసాదాలను అందించి ప్రత్యేకంగా అభినందించారు.

## పీహెచ్‌సీలో వైద్యుల సమ్మెకు ఆశా వర్కర్స్ సంఘీభావం



ప్రజాభూమి ప్రతినిధి – ద్వారక తిరుమల

గత పది రోజులకు పైగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్సీల్లో పనిచేస్తున్న డాక్టర్లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరితో ఉన్నది కావున డాక్టర్ల న్యాయమైన సమస్యల పరిష్కరించాలని కోరుతూ వారు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో గురువారం ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్స్ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు ద్వారకాతిరుమల మండలం సిహెచ్ పోతేపల్లి గ్రామంలోని పిహెచ్సి వద్ద ఆశా కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మి మండల నాయకురాలు లలిత తదితరులు మాట్లాడారు సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలని ఇన్సర్విస్ పీజీ కోట పునరుద్ధరణ చేయాలని నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని గిరిజన ప్రాంతంలో సేవలు అందిస్తున్న వైద్యులకు 50 శాతం మూలవేతనం ప్రత్యేకంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పట్టణం మాస్టర్ ప్లాన్ కు రాజముద్ర పడడం చాలా శుభ పరిణామం : కొండ్రెడ్డి కిషోర్

ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం



పట్టణం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు కూటమి కౌన్సిలర్స్ మరియూ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామ చంద్ర రాజు కరుటూరి రమాదేవి వలవల తాతాజీ తెలగారపు జ్యోతి మాట్లాడుతూ 30 ఏళ్లలో జరగబోయే అభివృద్ధికి జంగారెడ్డి గూడెం పురపాలకసంఘం మాస్టర్ ప్లాన్కు ఆమోదముద్ర పడిందని ఇటీవల ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఇందుకు సంబంధించిన జీవోను విడుదల చేశారు దీంతో మాస్టర్ ప్లాన్ పట్టణంలో అమలులోకి వచ్చింది ఇప్పటి వరకు ఐఎల్ యూపీ మ్యాప్ ద్వారా ప్లాన్లు ఇచ్చేవారని ఇక నుంచి మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇంటి ప్లాన్లు ఇతర ప్లాన్లను ఆమోదించనున్నారని రాబోయే 30 ఏళ్లలో జరగబోయే అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని దీనిని రూపొందించారని రహదారుల విస్తరణ అభివృద్ధికి ఈ ప్లాన్ దోహదం పడనుంది పట్టణ పరిధిలో ఓ.ఆర్.ఆర్ సుమారు ఏభై కిలోమీటర్ల సర్కిల్ పరిధిలో ఉన్న పల్లెలను అనుసందానం చేస్తూ వస్తుందని ఇదే కనుక జరిగితే పట్టణం లో ఉన్న భూముల రేట్లు అమాంతంగా పెరుగుతాయని ఈ ఓ.ఆర్.ఆర్. కి కావలసిన భూములు అన్ని ప్రభుత్వ భూములనే వాడనున్నారని అన్నారు మాస్టర్ ప్లాన్లో హానికారక పరిశ్రమలకు చోటు ఉండదని అన్నారు పట్టణంతో పాటు పరిసరాల్లోని పలు పంచాయతీలను కలిపి మాస్టర్ ప్లాన్ రూపొందించారు ఇందులో వాణిజ్య వ్యవసాయ జోన్ గాను కేటాయించనున్నారని మిగిలిన భూములను విట్రాన్స్ పోర్టు ప్రొటెక్టడ్ మిక్స్ ప్రజా ప్రయోజనం రిక్రియేషన్ రవాణా గ్రీన్ జోన్ బ్లూజోన్ తదితరాలుగా గుర్తించనున్నారని అన్నారు దీనికి సహకరించిన పార్లమెంటు సభ్యుల పుట్టా మహేష్ కుమార్ చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగానే పట్టణం అభివృద్ధితో పాటు నిర్మాణాలు లేఅవుట్లు అన్నీ మాస్టర్ ప్లాన్ ప్రకారం జరుగుతాయని పట్టణవాసులు దీని ప్రకారం అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర్రావు సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ బొబ్బర రాజుపాల్ కుమార్ తూటికుంట దుర్గారావు తూటికుంట రాము గెడా సుబ్రహ్మణ్యం తెలగారపు హనుమంతు తోట సతీష్ మరియూ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు రవాణా రంగానికి గొప్ప వరం



ప్రజాభూమిప్రతినిధి – చింతలపూడి

ప్రభుత్వం వాణిజ్య వ్యాపార రవాణా కోసం ,ఆర్థిక వ్యవస్థ పటిష్ట పరచడానికి జి ఎస్ టి 2.0 ను అమలు చేస్తుంది అని నూజివీడు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అన్నపూర్ణ, జమీర్ లు అన్నారు. గురువారం నూజివీడు రవాణా శాఖ,జి ఎస్టీ శాఖ సంయుక్తంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక టూ వీలర్ షో రూమ్ డీలర్లు,ఆటో యూనియన్ లు, ట్యాక్సీ డ్రైవర్ లతో జి ఎస్ టి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో పాల్గొన్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అన్నపూర్ణ, జమీర్‌లు మరియు జీఎస్టీ శాఖ అధికారి విల్సన్‌లు మాట్లాడుతూ కేంద్రం తగ్గించిన జి ఎస్ టి రవాణా ,లాజిస్టిక్స్ రంగాలకు భారీ లాభా లు అందిస్తుందని, దీని వలన వ్యాపార నిర్వహణ సులభం అవుతుందని అన్నారు. పన్నుల ధరలు తగ్గడం వల్ల వ్యాపారులకు తక్కువ ఖర్చుతో సేవలు అందించే అవకాశం ఉందని అన్నారు.రవాణా వాహనాలు, బస్సులు, ఇన్సూరెన్స్ రంగాలలో ఏడు శాతం నుండి పది శాతం వరకు పొదుపు సాధ్యం అవుతుంది అని అన్నారు.గతంలో ఉన్న ఇరవై ఎని మిది శాతం ఇప్పుడు కేంద్రం ఇప్పుడు పద్దెనిమిది శాతం తగ్గింది అని అధికారులు అన్నారు. సులభమైన పన్ను వేగవంతమైన రవాణా, బలమైన ఆర్థిక వ్యవస్థ అనేది ప్రభుత్వ నినాదం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు సొసైటీ చైర్మన్ టి.రామారావు, తాటి అప్పారావు, హీరో షో రూమ్ డీలర్లు సయ్యద్ ఖాజా మొహిద్దిన్,ఆటో యూనియన్ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## రుణ బకాయిలు చెల్లించండి : ఎస్ సి కార్పొరేషన్ ఈడీ ముక్కంటి

ప్రజాభూమి ప్రతినిధి – చింతలపూడి



ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ తీసుకున్నా వారు బకాయిలు కట్టాలని, ఏలూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈ డి ముక్కంటి గురువారం చింతలపూడి లో అన్నారు .చింతలపూడి మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ విభాగాలలో రుణాలు తీసుకొని బకాయిలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015-16 2016-17-18 సంవత్సరాలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 581 మందికి లోన్ ఇవ్వటం జరిగిందని, 15 కోట్ల 23 లక్షలు బకాయిలు బకాయిలు ఉన్నాయని, తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఎండి మరియు ఈసీ ఆదేశాల మేరకు అన్ని ఎస్సీ కార్పొరేషన్ లకు టార్గెట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ఏలూరు జిల్లాకు టార్గెట్ కేటాయించారాని అందులో భాగంగా ప్రతి నెల 63 లక్షలు 46 వేల రూపాయలు టార్గెట్ వసూలు చేయాలని తెలిపారు. అందులో భాగంగా చింతలపూడి మండలంలో 13 కార్లకి 83 లక్షలు 16 వేల రూపాయలు బకాయిలు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. అలాగే, అలాగే సెల్ఫ్ ఎంప్లాయి స్కీమ్ కింద 38 మందికి ఇచ్చారని, 51 లక్షల 98 వేలు రూపాయలు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. ఈ బకాయిలు వసూలు చేయడానికి చింతలపూడి మండలం తిరుగుతున్నామని, చింతలపూడి మండలం కాకుండా అన్ని మండలాల్లో తిరుగుతామని, తెలిపారు. ఈ బకాయిలు కడితే కొత్తవారికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. చింతలపూడి తహసిల్దార్, ,ఎంపీడీవో చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ ల ద్వారా ఎస్సీ కార్పొరేషన్ లోన్లు తీసుకున్న వారిని, కార్యాలయానికి పిలిపించి, వారి ద్వారా డిక్లరేషన్ తీసుకొని, ఎన్ని వాయిదాలు ద్వారా కడతారో, వారి వద్ద నుండి తీసుకున్నట్లూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ,కోనసీమ 5

శుక్రవారం 17, అక్టోబర్ 2025

# జీఎస్టీ ఫలాలు... ప్రతి ఒక్కరికి చేరాలి

## జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన అవసరం




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణల ప్రతిఫలాలు ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా విస్తృతమైన ప్రచారం చేస్తున్నట్లు స్టేట్ జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి సత్యనారాయణ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన జీఎస్టీ తగ్గింపు అవగాహన సమావేశం లో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక దేశం ఒక పన్ను నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టి తగ్గింపు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులుకు మేలు జరిగేలా జిఎస్టి సంస్కరణలు చేశారన్నారు. గతంలో 4 స్లాబులుగా ఉన్న జీఎస్టీ ను 2 స్లాబ్ లుగా సంస్కరించి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా జిఎస్టి ఉందన్నారు. సూపర్ జిఎస్టి –సూపర్ సేవింగ్స్ పట్ల అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రభుత్వం అవగాహన సదస్సులు, ఇంటింట ప్రచారం, ర్యాలీలు నిర్వహిస్తుందన్నారు. అంతిమంగా జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లాభాలను, చేకూరే ప్రయోజనాలను తెలియజేయడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో ఒక నూతన అధ్యయమని పేర్కొన్నారు. విద్యా, వైద్యం కు సంబంధించిన వస్తువులపై పూర్తి రాయితీ ఇచ్చిందన్నారు. భవన నిర్మాణ రంగం, వ్యవసాయ యంత్రాలు, ఆక్వా కల్చర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించి నూతన జిఎస్టి 2.0 అమ లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఆటో యూనియన్ల గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయ కులు కడియాల రాఘవన్, మేడిశెట్టి శేషారా వు, మేడిశెట్టి సూర్యనారాయణ, దొమ్మలపాటి విజయలక్ష్మి, ఆటో యూనియన్ నాయకులు, ఓనర్లు, డ్రైవర్లు, మినీ గూడ్స్ వెహికల్స్ నాయ కులు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపార వర్గాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో 18 వ తేదీన శనివారం ఉదయం 08.30 గంటలు నుండి 12.00 గంటల వరకు 33/11 కవి ఆర్ సి పి టౌన్ సబ్ స్టేషన్ లో మెయింటన్స్ వర్క్ ( ఎబిఎస్ రిపేర్ వర్క్ ) కారణంగా 11 కేళి సిపిఎం టౌన్ –1,2,3, చెల్లూరు ఫీడర్, ఓదురు ఫీడర్ లో విద్యుత్ అంతరాయము కలుగునని డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కే.రత్నాలరావు తెలియజేసారు.విద్యుత్ సరఫరా నిలిపివేసిన ప్రాంతంలో రామచంద్రపురం టౌన్ ముచ్చిమిల్ రోడ్డు, వివిఎస్ఎం కాలేజ్, రత్నంపేట ముచ్చిమిల్లి,స్టిల్ వాల్ స్ట్రీట్, అంకం వారిస్ట్రీట్, గుబ్బల వారి పేట, మార్కెట్ సెంటర్,స్టేట్ బ్యాంక్ స్ట్రీట్ మున్సిపల్ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్,జూనియర్ కాలేజ్, శ్రీ రామపేట చప్పిడివారు సావరం, లలిత నగర్, లైన్స్ కళ్యాణమండపం ఎల్ఐసి ఆఫీస్, ముచ్చిమిల్లి, ఆదర్శ హాస్పిటల్ స్ట్రీట్ జీవి కేవీఎం స్కూల్ ఆర్డిఓ ఆఫీస్ హౌసింగ్ బోర్డ్ విద్యుత్ నగర్ మరియు నూకమిల్లి నరసరావుపేట ఓదఃరు, చోడవరం ఆక్వా సర్వీసులు ఈ ప్రాంతంలో విద్యుత్తు నిలిపివేయబడునన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన అన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ వాహనాల ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

జగ్గంపేట, స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ నిర్వహించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్ మోటార్ సైకిల్, ఆటోలతో అవగాహన ర్యాలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కాకినాడ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో నవీన్ ప్రసంగిస్తూ ఈరోజు దేశ ప్రజలందరికీ ఉపయోగపడేలా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 వల్ల ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని దీనిపై అందరూ ప్రచారం నిర్వహించాలని అన్నారు. రవాణా, లాజిస్టిక్ రంగానికి కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని వాహనాల కొనుగోలు, నిర్వహణ ఖర్చు తగ్గిందని, సులభమైన పన్ను వేగవంతమైన రవాణాకు ఈ జీఎస్టీ 2.0 ఉపయోగపడుతుందని దీనివల్ల శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సరుకు రవాణాకు గతంలో 28% జిఎస్టి ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని, బస్సులు మినీ బస్సులు గతంలో 28% ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని రైలు మల్టీ మోడల్ రవాణాకు గతంలో 12 శాతం జీఎస్టీ ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించారని ట్రాక్టర్లు గతంలో 12 శాతం ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించాలని తగ్గించాలని వాహనాలు విడిభాగాలు మరియు ఇతర వ్యాపార కొనుగోలు పై జిఎస్టి తగ్గించడం జరిగిందని దీనివల్ల సరళమైన పన్ను విధానంతో తక్కువ ఖర్చుతో పూర్తి సామర్థ్యంతో సేవలందించే అవకాశాలు అందరికీ కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, ఎంపీపీ తోట రవి, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మారిశెట్టి రాధా, పాలకుర్తి సురేష్, రేఖ బుల్లి రాజు, బోండా రాజేష్ పీలా మహేష్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దుర్గారావు, రాజా, జగ్గంపేట లోగల ఐదు ఆటో యూనియన్ అధ్యక్షులు గుంపాన దొరబాబు, వట్టిపల్లి దుర్గాప్రసాద్, రాయుడు వెంకటరమణ, కేదా సురాజు, మంజేటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు చీకట్ల నాగరాజు, బి సూరిబాబు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0తో రవాణా రంగానికి సూపర్ గిఫ్ట్

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – జీఎస్టీ 2.0 సంస్కరణలతో రవాణా, లాజిస్టిక్స్ రంగాలకు ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం భాగంగా గురువారం రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద ఆటో, క్యాబ్, మాక్సి వ్యాన్ డ్రైవర్లు నిర్వహించిన భారీ ర్యాలీని ఎమ్మెల్యే, జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4,320 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మించామని, గత ప్రభుత్వ కాలంలో ధ్వంసమైన రోడ్లను పునరుద్ధరించామని తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవ పథకం కింద అర్హులందరికీ రూ.15,000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. నూతనంగా అమలులోకి వచ్చిన జీఎస్టీ 2.0 తో వాహనాల కొనుగోలు, నిర్వహణ ఖర్చులు తగ్గాయని, డ్రైవర్లు, వినియోగదారులు లబ్ధి పొందనున్నారని వివరించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు ప్రకారం బస్సులు, మినీ బస్సులు, సరుకు వాహనాలు – 28% నుండి 18%కి, ట్రాక్టర్లు – 12% నుండి 5%కి, విడిభాగాలు, ఉపకరణాలు – 28% నుండి 18%కి, రవాణా సేవలు, వాహన అద్దెలు – 12% నుండి 5%కి, థర్డ్ పార్టీ బీమా – 12% నుండి 5%కి, ఈ సంస్కరణలతో రవాణా రంగం బలోపేతమవుతుందని, ప్రతి డ్రైవర్ జీఎస్టీ 2.0 గురించి అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఓ శ్రీనివాస్, గుత్తుల రాంబాబు, ఈదాల సత్యనారాయణ మూర్తి, చిన్నం శ్రీనివాసరెడ్డి, కొప్పిశెట్టి ప్రసాద్, తోట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి విద్యార్థి దశ కీలకమైనది



ప్రజా భూమి ప్రతినిధి–తాళ్లపూడి

విద్యార్థి దశలో కేవలం చదువుపైనే తమ దృష్టి పెట్టాలని, ప్రభుత్వం ఇస్తున్న టాబ్‌లను స్కూల్స్ కు చెందిన చదువులకు మాత్రమే ఉపయోగించు కోవాలని, సోషల్ మీడియాకు లోనవటం, అలాగే గొడవలకు వెళ్లవద్దని తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ, ట్రైనీ ఎస్సై ఆదిత్య శ్రీనివాస్ హితవు పలికారు. బుధవారం సాయంత్రం గ్రామం లో జరిగిన విద్యార్థులు పరస్పరం తోపుల్లటకు దిగిన సంఘటన నేపథ్యం లో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు వేగేశ్వరపురం జూనియర్ కళాశాల, హైస్కూల్ నందు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఒక్కసారి పోలీస్ రికార్డుల్లోకి ఎక్కితే జీవితాంతం బలైపోతరని తెలిపారు.అందువల్ల మనమీద ఎంతో నమ్మకం తో స్కూల్కి, కాలేజికి తల్లి తండ్రులు పంపుతున్నారంటే వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దని, హద్దులు దాటితే ప్రమాదలు ఎదోరొస్తాయని పోలీస్‌లు హెచ్చరించారు.

## వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

### -తిరుప్పావడ సేవ, లక్షతులసి పూజల్లో ఎమ్మెల్యే.





ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆయనకు మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష తులసి పూజ, తిరుప్పావడ సేవల్లో పాల్గొన్నారు. ప్రధాన హోమాలు, దిగ్దేవతా బలిహరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు ఎమ్మెల్యేకు ప్రసాదాలను అందజేశారు. దేవస్థానం నూతనంగా తీసుకువచ్చిన కళ్యాణం లడ్డూను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో దేవస్థానం చేసిన ఏర్పాట్లు బాగున్నాయన్నారు. తిరుమల తరహాలో కళ్యాణం లడ్డు భక్తులకు అందు బాటులోకి తీసుకొచ్చామన్నారు. 450 గ్రాముల బరువుతో రూ.100లకు భక్తులకు కళ్యాణం లడ్డు గురువారం నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కూటమి ప్రభుత్వ లక్ష్యం

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కావాల్సిన చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా రావులపాలెం సీఆర్సీ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. 400మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిఆర్సి సభ్యులను అభినందించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళ లు సమతుల్యమైన పోషక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. మన ఇంటి పరిసరాల్లో సేంద్రియ విధానంలో ఆకుకూరలు పండించి వినియోగించుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని సూచించారు. కిషోర బాలికల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సేవాభావంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## జిఎస్టిపై అవగాహన సదస్సు

### -ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా శాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక రవాణా శాఖ కార్యాలయం దగ్గరలో జిఎస్టి తగ్గింపు పై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్డీఏ ప్రభుత్వం పలు వస్తువులపై భారీగా అందించిన జిఎస్టి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమర్షియల్ టాక్స్ అధికారిని ఎన్ని వస్తువులపై జిఎస్టి గతంలో ఎంత ఉండేది ఇప్పుడు ఎంత తగ్గింది అనేది ఒక కరపత్రం రూపంలో ముద్రించి ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు.ఆ యొక్క కరపత్రం జీఎస్టీ గైడ్ లాగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, కమర్షియల్ టాక్స్ అధికారి జీఎస్టీ రాయితీలపై ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన అంశాలను వివరించారు ఈ సందర్భంగా రవాణా శాఖ ముద్రించిన బ్రోచర్లను శాసనసభ్యులు ఆవిష్కరించగ వాటిని వాహనదారులకు, ప్రజలకు పంపిణీ చేశారు అనంతరం జీఎస్టీ పై రాయితీ పొందిన వాహనాల ర్యాలీని శాసనసభ్యులు ఆనందరావు జెండా ఊపి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, జె. సురేష్ కుమార్, ఎ ఎం వి ఐ డి. కౌశిక్, లారీ యూనియన్ ప్రతినిధులు, ఆటో యూనియన్ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

ఉప్పలగుప్తం మండలం లో టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 33/11.కెవి బె మెయింటెనెన్స్ మరియు 11 కెవి టి. చల్లపల్లి ఫీడర్,11 కెవి ఆర్డబ్ల్యూఎస్ ఫీడర్,11 కెవి గోపవరం ఫీడర్స్ లైన్స్ ట్రీ ట్రిమ్మింగ్ మరియు మరమ్మత్తులు జరుగును. టి.చల్లపల్లి, గోపవరం, సరిపల్లి, ఎస్.యానం,వాసాల తిప్ప, నక్క రామేశ్వరం, గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాంబాబు ఒక ప్రకటనలో కోరారు.

## క్యాట్ ఒలింపియాడ్లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్(నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) పోటీ పరీక్షలో స్థానిక రామచంద్రపురం శ్రీ చైతన్య స్కూల్ సి బ్యాచ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 27 మంది విద్యార్థులు రెండవ దశ పోటీ పరీక్షకు ఎంపికయ్యారని స్కూల్ ప్రిన్సిపాల్ కె.రాము తెలియజేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మ్యాథ్స్ లో 10,ఫిజిక్స్ లో 3 మరియు కెమిస్ట్రీ లో 14 మంది విద్యార్థులు రెండవ దశ పోటీ పరీక్షకు హాజరవుతారని తెలిజేశారు. రెండవ దశ కు అర్హత సాధించిన విద్యార్థులను అభినందిస్తూ నవంబర్ లో జరిగే రెండవ దశకు బాగా ప్రిపేర్ కావాలని రీజినల్ ఇన్చార్జి నరేష్ అన్నారు.తమ పాఠశాలలో ఇస్తున్న ఐఐటి శిక్షణ వలన తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉంటున్నారని ఎగ్జిక్యూటివ్ ఏ జి మ్ సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఎంపికైన విద్యార్థులను,శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు మరియు సహకరించిన తల్లి దండ్రుల కు అభినందనలు తెలియజేశారు.

## పొలంబడి ద్వారా వ్యవసాయ సాగులో మెలుకువలు

### -వ్యవసాయ అధికారి అశోక్

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు



విత్తనం నాటిన నాటి నుండి కోతకు వచ్చే వరకు 14 వారాలపాటు నిర్వహించే పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయం సాగులో మేలుకువలు, పద్ధతులు తెలుసుకుని అధిక దిగులు పొందుతున్నారని కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలో మేలైన వ్యవసాయ పద్ధతులు పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వి .అశోక్ వారి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా విత్తనం నుండి కోత వరకు క్రమం తప్పకుండా 14 వారాలు నిర్వహించడం జరుగుతుందని అశోక్ తెలియజేశారు. ఈ పొలంబడి ద్వారా మేలైన వ్యవసాయ పద్ధతులను అనుసరించి సాగు మెలకువలతో వ్యవసాయం చేసే విధంగా రైతులను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా పదవవారం వ్యవసాయ అధికారి అశోక్ వరిలో ఆశించేటువంటి బ్యాక్టీరియా ఎండాకు తెగులు (బి ఎల్ బి) వ్యాప్తికి సంబంధించి అనుకూల పరిస్థితులు , తెగులు లక్షణాలు , నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించి వివరించారు . ఈఎండాకు తెగులు అనేది ముఖ్యంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు ఉన్నప్పుడు, వాతావరణంలో అధిక తేమ శాతం , మోతాదుకి మించి యూరియా వాడడం కారణంగా ఎక్కు వగా ఈ తెగులు వ్యాపిస్తుందనీ నివారణకు ముందు జాగ్రత్తగా సూడోమోనాస్ ను 10 గ్రాము లు ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి , అంతేకాకుండా స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ ం టెట్రా సైక్లిన్ హైడ్రోక్లోరైడ్ (ప్లాంటోమైసిన్) ను రెండు గ్రాములు చొప్పున లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను. రైతులు వరిలో పాటించాల్సినటువంటి నీటి యాజమాన్య పద్ధతులను విపులంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అయి న శ్రీనివాస్ , ప్రశాంత్, వ్యవసాయ సహాయకులు ప్రసాద్ మరియు స్థానిక ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకట్రావు ,రైతులు జక్కయ్య తాతారావు, కోడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు -ఆబాద్ పేటలో వార్డు పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బాలాజీ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని ఆబాద్ పేటలో పర్యటించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆబాద్ పేటలో ప్రధానంగా కాలువల సమస్య ఎక్కువగా ఉందని, డ్రైనేజ్ నీరు రహదారుల పైకి వచ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుకోసం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలోనే రహదారులు, కాలువల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న రూ.92 కోట్లతో వార్డుల అభివృద్ధి చేపడతామన్నారు. రాజకీయాలకు అతీతంగా వార్డుల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా ముందుకెళతామని తెలిపారు. హిందూపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా నిలబెట్టేందుకు పట్టణ ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్



ఇర్షాద్ అహమ్మద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు అజ్మతుల్లా, ఇందాద్, యూసఫ్, మున్సిపల్ డిఈఈ మదన్ కుమార్, ఏఈ జనార్ధన్, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యపై మహిళల ఆందోళన

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మేజర్ పంచాయతీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మహిళలు గురువారం నిరసన తెలిపారు. వారి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయంలోని, తాసిల్దార్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. మెయిన్ రోడ్డు లో బస్టాండ్ ప్రాంతం నుంచి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. 13వ వార్డు కాలనీల గుండా ముదిగుబ్బ వంకలోకి చేరుతుండటంతో ఆ మురికి నీరు ఇళ్లలోకి చేరుతుందని వాపోయారు. తమ కాలనీలో గల పాత డ్రైనేజీ కాలువ ఆక్రమణకు గురై మూసుకుపోవడంతో దుర్వాసన, దోమల బెడద పెరిగిందని తెలిపారు. ఈ కాలువకు మెయిన్ రోడ్డులో నిర్మించే కొత్త డ్రైనేజీ మురికి నీరును అనుసంధానం చేస్తే మరింత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ కాలనీలోను మెయిన్ రోడ్డు లో మాదిరిగా డ్రైనేజీ నిర్మిస్తే తమ కాలనీకి ఎలాంటి ముక్కు ఉండదని పేర్కొన్నారు. లేని పక్షంలో నిర్మాణ పనులను అడ్డుకుంటామని మహిళలు హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు తమ కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

### -కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని నిరసన ర్యాలీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కక్షిదారులు, న్యాయవాదులకు అందరికీ అనుకూలంగా ఉన్న కర్నూలులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పలు కోరారు. ఇందులో భాగంగా గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయడం వల్ల న్యాయవాదులు, కక్షిదారులకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం అమరావతిలో హైకోర్టు ఉండటంతో అటు న్యాయవాదులు ఇటు కక్షిదారులు అనేక వ్యయప్రయాసాలకు గురికావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆలోచించి కర్నూలును న్యాయ రాజధాని చేయడంవల్ల రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, రాజశేఖర్, నాగరాజు రెడ్డి, సుదర్శన్, సిద్దు, ఇందాద్, శ్రీరాములు, మనోహర్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలపై సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

### -వాహన మేళాలో మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల నూతన వాహనాల కొనుగోలుదారులకు ఎంతో అనుకూలంగా ఉందని మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ పేర్కొన్నారు. గురువారం స్థానిక చర్చి మైదానంలో వివిధ కంపెనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాహన మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా మారిందన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు ఇలా వివిధ వాహనాలపై జీఎస్టీ తగ్గించడం వల్ల ఆయా వాహనాల కొనుగోలుదారులకు భారీ ఉపశమనం కలుగుతుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీఎస్టీ తగ్గింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ గొప్ప నిర్ణయంపై పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆనందదాయకమైన ఊరటను అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కరుణా సాగర్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, టీడీపీ నాయకులు శివ శంకర్, రామాంజినమ్మ, అజ్మతుల్లా, ఇందాద్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఈనెల 26న ఉచిత మేగా వైద్య శిబిరం

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణం కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఈనెల 26వ తేదీన ఉదయం 9-00 గం నుండి మధ్యాహ్నం 1-00 గం వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంపు చైర్మన్ చాంద్ భాషా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్వాతి క్లినిక్ నందు ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కీ.శే. డా శింగనమల నాగమణి గారి జ్ఞాపకార్థం, యువర్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ధర్మవరం కెమిస్ట్రీ , డ్రగ్గేస్ట్ అసోసియేషన్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం న నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉచిత మేగా వైద్య శిబిరం నందు న్యూమరాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, ఎముకలు మరియు కీళ్ల వైద్యం, గైనకాలజిస్ట్, చర్మవ్యాధి, జనరల్ సర్జన్, చిన్నపిల్లలకు వైద్యం, దంత వైద్యం, అప్తాల్మిక్ వంటి చికిత్సలు ఉచితంగా అందజేస్తారు. చికిత్స అనంతరం రోగులకు మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. కావున ఈ సదవకాశాన్ని ధర్మవరం మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ముఖ్యంగా ఈ శిబిరమునకు వచ్చువారు మీ పాత రిపోర్టులు లేదా తమ వైద్యుల సలహా మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకొని రావలెను. ఉచిత వైద్య శిబిరం కరపత్రాలు విడుదల కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శీలా నాగేంద్ర, సెక్రటరి ఆర్. జయరాం, ట్రెజరర్ వంకదారి మోహన్, సభ్యులు డాక్టర్ బి వి సబ్బారావు, రాధాకృష్ణ, చాంద్ భాషా, పోలా ప్రభాకర్, వై కే శ్రీనివాసులు, కేతా లోకేష్, కెమిస్ట్రీ , డ్రగ్గేస్ట్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు ఊతం.. రైతుకు సాయం

### - జీఎస్టీ తగ్గింపుతో దిగి వచ్చిన సేద్యపు పరికరాల ధరలు

ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి):

అన్నదాతలకు చేయూతనిచ్చేందుకు వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించి ప్రభుత్వం ఊరట కల్పించి మేలు చేసింది. వ్యవసాయ రంగంలో రైతులు యంత్రాలకే ప్రాముఖ్యతను ఇచ్చి పంటలు పండిస్తుండటంతో అవి మరింత కీలకంగా మారాయి. వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు ఇతర పరికరాలపై 5 శాతం జీఎస్టీ మాత్రమే ప్రస్తుతం వసూలు చేస్తున్నారు. కొత్త జీఎస్టీ వల్ల రైతులకు మరింత ప్రయోజనం చేకూరనుంది. జీఎస్టీ తగ్గింపు ఇలా 1800 సీసీ కంటే ఎక్కువ ఇంజన్ సామర్థ్యం కలిగిన ట్రాక్టర్ కు గతంలో 12 శాతం జీఎస్టీ ఉండగా 7 శాతానికి తగ్గించారు. ట్రాక్టరు, టైర్లు, ట్యూబుల కొనుగోలుపై 18 శాతం జీఎస్టీ అని 5 శాతానికి తగ్గించారు. ట్రాక్టరు విడిభాగాల కొనుగోలుపై కూడా 18 శాతం జీఎస్టీ ఉండగా ప్రస్తుతం 5 శాతానికి తగ్గించారు. హార్వెస్టర్లు, నూర్పిడి యంత్రాలు వాటి విడిభాగాలకు గతంలో 12 శాతం జీఎస్టీ ఉండగా ప్రస్తుతం 5 శాతం మాత్రమే పన్నుఅమలు చేస్తున్నారు. అలాగే నేల తయారీ సాగు యంత్రాలు, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, యంత్రాలు, బిందు, సూపర్ సేద్య పరికరాల కొనుగోలు, చేతి పంపులు, కంపోస్ట్ యంత్రాల కొనుగోలుపై 12 శాతం జీఎస్టీ ఉండగా అప్పుడు 5 శాతానికి తగ్గించారు.

**రైతులపై తగ్గిన భారం:** రైతులకు భారం తగ్గించి కూటమి ప్రభుత్వం ఎంతో మేలు చేసింది. జీఎస్టీ తగ్గింపు రైతులకు సంతోషాన్ని కలుగజేసింది. జీఎస్టీ తగ్గింపు వివరాలను రైతులకు పూర్తిగా అవగాహన కలిగించేందుకు గ్రామాల్లో కరపత్రాలు అందజేసి ప్రచారం నిర్వహిస్తున్నామని చిప్పగిరి మండల ఇంచార్జి వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు.



## కాకతీయ విద్యానికేతన్ లో ప్రపంచ ఆహార దినోత్సవం కార్యక్రమం

ప్రజాభూమి,ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ నందు ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి పాఠశాల డైరెక్టర్లు శెట్టిపి పద్మ ,శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. అక్టోబర్ 16వ తేదీ పురస్కరించుకొని ప్రపంచ ఆహార దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శనగా ఉంచమన్నారు. విద్యార్థినీ విద్యార్థులు జింక్ ఫుడ్స్ కు దూరంగా ఉండవలెనని ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా "మెరుగైన ఆహారాలు మరియు మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలపండి "అనే నినాదాన్ని అందరూ పాటించి ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఫుడ్ స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఈఓ గంగప్పకు ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండల విద్యాశాఖ అధికారి గంగప్పను గురువారం ప్రూవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గంగప్పకు ఇటీవల విజయవాడలో గుర్రం జాషువా, మాధురి అవార్డులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మండల విద్యాశాఖ అధికారిగా గంగప్ప ఓవైపు విద్యాభివృద్ధికి కృషి చేస్తూ మరోవైపు సంగీతం, సాహిత్యం పై కూడా పట్టు పెంచుకొని అవార్డులు దక్కించుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఇందులో భాగంగా ఆయా రంగాల్లో గంగప్ప చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు పాంచజన్య శ్రీనివాసులు, ఆల్ అమీన్ రియాజ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఆనంద్

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ గురువారం పర్యటించారు పుట్లూరు మండలంలోని ఏ కొండాపురం గ్రామం వద్ద అనంతపురంబి గుంటూరు 544 డి నేషనల్ హైవే పనులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, పుట్లూరు తహసీల్దారు భాషలతో కలిసి పనులను పర్యవేక్షించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.



## డబుల్ ఇంజన్ సర్కార్ తో జెట్ స్పీడ్ తో అభివృద్ధి

- దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు ఒక వరం
- గూగుల్ ఏఐ డేటా సెంటర్ దేశంలోనే ఒక ఐకాన్ గా ఉంటుంది : ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రంలో జెట్ స్పీడ్ తో అభివృద్ధి జరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటికే నాలుగు రోజులుగా ప్రధాని సభ ఏర్పాట్లలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని మోదీ రాయలసీమ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయలసీమలోని పుణ్యక్షేత్రాల గురించే కాకుండా ప్రజల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. భారత దేశానికి ప్రధాన మంత్రి మోదీ, ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక వరం లాంటివారన్నారు. వారు ప్రతి నిత్యం అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకులన్నారు. అలాంటి ఇద్దరు గొప్ప నాయకులతో కలిసి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కృషితో గూగూల్ ఏఐ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకొస్తున్నారన్నారు. ఈ సంస్థ రాకతో ఏపీకి ప్రపంచ పటంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రధాన మంత్రి సహకారంతో రాష్ట్రంలో మరిన్ని అద్భుతమైన ప్రాజెక్టులు వస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

## గంగప్పకు సన్మానాల వెల్లువ

### ప్రతిష్ట అవార్డులపై అభినందనలు
### వివిధ రంగాల్లో ఎంఇఒ ప్రతిభ



ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి

ఓ వైపు విధి నిర్వహణను సమర్థ వంతంగా నిర్వహిస్తూనే మరోవైపు తన కళా నైపుణ్యాలతో ఎన్నో అవార్ధులను అందుకుంటూ ప్రత్యేతను చాటుకుంటున్నారు హిందూపురం మండల విద్యా శాఖ అధికారి ఎ హెచ్ గంగప్ప. ప్రస్తుత కూటమి ప్రభుత్వము విద్యా వ్యవస్థ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకున్న తరుణంలో అందుకు అనుగుణంగా తన బాధ్యతలను నిర్వహిస్తూ ఉన్నతాధికారుల మన్ననలను పొందుతూ... కళా రంగం లో తన ప్రతిభ ను చాటుతూ అన్ని వర్గాల అభినందనలను అందుకుంటున్నారు గంగప్ప. ఇటీవల విజయవాడ లో మాధురి, గుర్ర%శీ% జాషువ అవార్డులు అందుకోగా అభినందనలు వెల్లువత్తుతున్నాయి. గతవారం క్రితం హిందూపురం లో 2025 డియస్సి లో ఎంపిక అయిన నూతన ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో కూడా తనకు అప్పగించిన బాధ్యతలను ఎంతో సమర్థ వంతంగా నిర్వహించడం తో పాటు ఆట, పాటలు... సాంస్కృతిక కార్య క్రమాలతో అలరింప చేయడం తో నూతన ఉపాధ్యాయులు, అధికారులు కూడా గంగప్ప ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గురువారం ప్రైవేట్ పాఠశాలల యూనియన్ చే పెద్ద ఎత్తున సన్మానం అందకున్నారు. ఎంఇఓ గంగప్ప సేవలు, కళాత్మకత ను ప్రశంసించారు.

# యువతకు ఊతం ఎక్కడ!

## ఉద్యోగ కలలపై చీకట్లు.. ఎదురు చూపులే.. నిరాశలై..

ప్రజా భూమి తొండూరు:
విద్య పూర్తిచేసి ఆశలతో ముందడుగు వేసే ప్రతి యువకుడి మనసులో ఒకే కల స్థిరమైన ఉద్యోగం, భవిష్యత్తుకు భరోసా. కానీ నేటి పరిస్థితుల్లో ఆ కలలు చిద్రం అవుతున్నాయి. సంవత్సరాల పాటు కష్టపడి చదివిన డిగ్రీ, సర్టిఫికేట్ చేతిలో ఉన్నా ఉద్యోగం మాత్రం అందడం లేదు. రోజురోజుకూ అవకాశాలు తగ్గిపోతుండటంతో యువతలో ఆందోళన, నిరాశ పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో వేలాది మంది యువకులు పోటీ పరీక్షల కోసం రోజులు గడుపుతుండగా, నియామకాలు ఆలస్యం అవుతున్నాయి. కొందరు ప్రైవేట్ రంగం వైపు వెళ్తే, అక్కడ కూడా స్థిరత్వం లేదు. ఈ పరిస్థితి రాష్ట్ర భవిష్యత్తుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.రాష్ట్రంలోని యువతలో నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతోంది. ప్రతి సంవత్సరం వేలాది మంది పట్టభద్రులు, ఇంజనీర్లు, డిగ్రీదారులు ఉద్యోగాల కోసం తపన పడుతున్నా, తగిన అవకాశాలు అందక నిరాశలో మునిగిపోతున్నారు. ప్రభుత్వ రంగంలో నియామకాలు మందగించగా, ప్రైవేట్ రంగంలో కూడా కొత్త అవకాశాలు తగ్గిపోవడం పరిస్థితిని మరింత దిగజార్చింది.



**విద్య ఉన్నా ఉద్యోగం లేనిదే!**

యువతలో చాలామంది ఉన్నత విద్యను పూర్తి చేసినప్పటికీ, తగిన నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉద్యోగాలు సాధించడం కష్టమవుతోంది. ప్రైవేట్ కంపెనీలు అనుభవం ఉన్నవారినే కోరుకుంటుండగా, కొత్తగా వచ్చిన యువతకు అవకాశం దొరకడం లేదు. “విద్యతో పాటు నైపుణ్యం కూడా అవసరం” అని నిపుణులు సూచిస్తున్నారు.

**ప్రభుత్వ నియామకాల మందగింపు**

గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ నియామకాలు ఆలస్యం అవుతున్నాయి. విద్య, ఆరోగ్య, పోలీసు, గ్రామ, పట్టణ అభివృద్ధి శాఖల్లో ఖాళీలు వేలల్లో ఉన్నా, వాటిని భర్తీ చేయడంలో వేగం కనబడడం లేదు. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది అభ్యర్థులు నిరాశలో ఉన్నారు.

**ప్రైవేట్ రంగంలో కూడా క్షీణత**

ఐటీ, టెక్స్టైల్, ఆటోమొబైల్, నిర్మాణ రంగాలలో ఒకప్పుడు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించేవి. అయితే, ప్రస్తుతం మార్కెట్ మాంద్యం, ఆటోమేషన్, రోబోటిక్స్ వృద్ధి కారణంగా ఉద్యోగావకాశాలు తగ్గుముఖం పట్టాయి. చిన్న పరిశ్రమలు మూతపడడం, పెట్టుబడులు తగ్గడం కూడా యువతపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.

**నైపుణ్యాభివృద్ధి కీలకం**

ప్రస్తుత యుగం సాంకేతికత ఆధారంగా నడుస్తోంది. కొత్త ఉద్యోగాలన్నీ డిజిటల్ పరిజ్ఞానం, టెక్నికల్ స్కిల్స్, కమ్యూనికేషన్ సామర్థ్యాలను కోరుకుంటున్నాయి. కాబట్టి ప్రభుత్వ, విద్యాసంస్థలు కలిసి యువతలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం అత్యవసరం.

**యువతలో ఆందోళన పెరుగుతోంది**

ఉద్యోగం దొరకకపోవడంతో చాలా మంది యువకులు పట్టణాలనుంచి గ్రామాలకు తిరిగి వెళ్తున్నారు. కొందరు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కొందరు వలస వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. ఇది సమాజానికి ప్రమాద సూచికగా భావిస్తున్నారు నిపుణులు.

**ప్రభుత్వ చర్యల అవసరం**

యువతలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టాలి. స్థానిక పరిశ్రమలకు పన్ను రాయితీలు, స్టార్టప్‌లకు ప్రోత్సాహం, స్వయం ఉపాధి రుణాల సులభ లభ్యత వంటి చర్యలు అవసరమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.నేటి యువత నిరుద్యోగం అనే సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, వారు దేశాభి వృద్ధికి మూలస్తంభాలు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు సమన్వయంతో ముందుకు వచ్చి కొత్త అవకాశాలు సృష్టిస్తే మాత్రమే ఈ సమస్య పరిష్కారమవుతుంది. విద్యతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవడం, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం కూడా సమయానుసారం అవసరం. ఉద్యోగం అంటే కేవలం జీవనాధారం మాత్రమే కాదు అది మన గౌరవం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక. కాబట్టి యువతను ప్రోత్సహించడం, వారికి తగిన వేదికలు కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ నిజమైన అభివృద్ధి దిశగా సాగగలదు.యువతే దేశ భవిష్యత్తు. వారికి ఉపాధి కల్పించడం, నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా మాత్రమే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగం అనే చీకటి తొలగాలంటే ప్రభుత్వ, పరిశ్రమలు, విద్యాసంస్థలు సమిష్టిగా కృషి చేయాల్సిన సమయం వచ్చింది.

# దోమకాటు నివారణకు రైతు కొమ్మా శివప్రతాప్ రెడ్డి వినూత్న ఆలోచన

## అరటి గెలలకు ప్లాస్టిక్ కవర్లు - ఒక్కొక్క కవర్ రేటు ఆరు రూపాయల యాభై పైసలు

ప్రజాభూమి,పులివెందుల
రైతు పండించిన పంట దోమ కాటుకు, దుమ్ముకు గురి కాకుండా రైతు కొమ్మా శివ ప్రతాప్ రెడ్డి పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన రైతు వినూత్న ఆలోచనతో ప్లాస్టిక్ కవర్లు బయట ప్రాంతాల నుండి తెప్పించి తన తోటలోని 7500 అరటి చెట్లకు ఉన్న గెలకు గన్ సహాయంతో ఏర్పాటు చేయించారు. ఈ కవరు ఒక్కొక్కటి ఆరు రూపాయల యాభై పైసలు పెట్టి కొనుగోలు చేసి అరటి గెలలకు వేయడం వల్ల దోమకాటు నివారిం చవచ్చు అని, గాలికి దుమ్ము పట్టకుండా అరటి కాయలు నాణ్యంగా ఉంటాయని, గాలికి ఒకదానిపై ఒకటి పడినప్పుడు రాసుకొని కాయకి గార పట్టకుం డా ఈ కవర్ ఎంతో మేలు చేస్తుందని రైతన్న అంటున్నాడు. ఖర్చు కొద్దిగా ఎక్కువ అయినప్ప టికీ ఈ కవర్లతో ఎంతో మేలు ఉందని ఈ కవర్లు దాదాపు యాభై వేల రూపాయలు ఖర్చు వచ్చింద ని కవర్లు తొడిగిన వారికి అంతా కలిసి మొత్తం 60 వేల పైన ఖర్చు వచ్చిందని రైతు తెలిపారు. ఈ అరటి గెలలకు తొడిగే గన్ పులివెందుల డిగ్రీ కాలేజీ రోడ్డులో ఒక వెల్డింగ్ షాప్ లో తయారు చేస్తారని ఈ గన్ 1500 రూపాయలతో కొనుగోలు చేయడం జరిగిందని రైతు తెలిపారు. ఒకప్పుడు అరటి గెలలు దెబ్బ తినకుండా ప్లాస్టిక్ సంచులు కట్టేవారిని ఇప్పుడు ఈ కవర్లు రావడంతో చాలా సులభ పద్ధతి లాభమైన పద్ధతిని ఆయన అన్నా రు. అరటి మొక్కలు ఏపుగా పెరగడం వలన అరటి గెలలకు స్టూళ్లు వేసుకొని కట్టేవారని,కానీ ఇప్పుడు ఈ గన్ తయారు చేయించుకోవడంతో చాలా సులభంగా ఉందని 7500 గెలలకు రెండున్నర రోజుల్లో ముగ్గురు మనుషులు ఈ కవర్లు అమర్చ దం జరిగిందన్నారు. ఈ కవర్లు ఏర్పాటు చేయడం వల్ల కాయ నాణ్యతగా ఉండడంతో వ్యాపారస్తులు కొనుగోలు చేసేందుకు సుముఖత చూపుతారని రైతు కొమ్మా శివప్రతాప్ రెడ్డి తెలిపారు.



# ప్రజావైద్యం ప్రజల ప్రాథమిక హక్కు

- కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వ కుతంత్రాలకు కళ్లెం వేస్తాం
- సంతకాలు చేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
ప్రజావైద్యం ప్రజల ప్రాథమిక హక్కు అని, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభత్వ కుట్రలు, కుతంత్రాలను వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పులివెందుల పట్టణంలోని జగన్ క్యాంప్ కార్యాలయం పక్కనే ఉన్న వైయస్సార్ ఆడిటోరియంలో కోటి సంతకాల సేకరణకార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి లు సంతకాలు చేశారు. ఈ సందర్భగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడు తూ, పులివెందుల మండలం,లింగాల మండలం , తొండూరు మండలం , సింహాద్రి పురం మండలం నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కోటి సంతకాల సేకరణలో భాగస్వా మ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు.తమ వంతుగా పులివెందుల నియోజకవర్గం నుంచి స్వచ్చందంగా సంతకాలను సేకరించి కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపించే ప్రణాళిక సిద్ధంగా ఉందన్నారు. ప్రజావైద్యం తమ ప్రాథమిక హక్కు అంటూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తున్నారన్నారు.



# కూటమితోనే అభివృద్ధి పాలన సాధ్యం

- ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్దే లక్ష్యంగా పాలన
- ప్రధాన రోడ్ల పనులపై సమీక్షా
- త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాభూమి, వేంపల్లె
టిడిపి కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం ప్రధాన రోడ్ల పనులపై ఆయన సమీక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని తమ కూటమి ప్రభుత్వం ఓ వైపు ప్రజా సంక్షేమంతో పాటు మరోవైపు అభివృద్దే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. విజనరీ కలిగిన నేత సీఎం చంద్రబాబు నాయుడు అని, ఆయన సారథ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బీటెక్ రవి కృషి ఎనలేనిదన్నారు. తమ మంచి ప్రభుత్వంతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ ఇఇ ఎం.కే.మాధవి, డీఇ వేణుగోపాల్, ఏఇ మనోహర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామి రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్, మహమ్మద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లల రక్షణ, విద్య, సాధికారతే లక్ష్యం

## - పిహెచ్సి డిహెచ్ఇఓ షఫిఉన్నిషా

ప్రజాభూమి, వేంపల్లె
ఆడపిల్లల రక్షణ, విద్య, సమానత్వం, సాధికారతే లక్ష్యంగా సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తాళ్లపల్లి పి హెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేటర్ (డిహెచ్ఇఓ) షఫిఉన్నిషా అన్నారు. గురువారం పిహెచ్సి పరిధిలోని ఏపి రెసిడెన్షియల్ గురుకుల మైనారిటీ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు వంటివి అన్యాయాలను నిరోధించడం, ఆడ పిల్లలను విద్యను అందించడం, సమాజంలో వీరిని గౌరవించేలా ప్రజల్లో అవగాహన కల్పించడమే సేవ్ గర్ల్ చైల్డ్ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం వెయ్యి మంది మగ పిల్లలకు 918 మంది మాత్రమే ఆడ పిల్లలు ఉన్నారన్నారు. దీనితో అసమతుల్యత ఏర్పడి సామాజిక సంక్షోభం వస్తుందన్నారు. ఆడ పిల్లలను సంరక్షించి, చదివించాలనే ఉద్దేశంతో 2025, జనవరి 22న బేటి బాచావో బేటి పడావో కార్యక్రమాన్ని దేశ ప్రధాని ప్రారంభించారన్నారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, ఒక వేళ నిర్వహిస్తే భారీ జరిమానాతో పాటు 3 ఏళ్ల జైలుశిక్ష విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుగుణమ్మ, సిహెచ్ఓలు వెంకటరత్నం, రమాదేవి, సూపర్వైజర్ అంకయ్య, స్టాఫ్ నర్సు అరుణ, ఏఎన్ఎం స్వర్ణ, ఆశాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# జీఎస్టీ తగ్గింపుతో పేద ప్రజలకు మేలు

## -మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. వెంకట ప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల
జీఎస్టీ తగ్గింపుతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలోపులివెందుల సీఐ సీతారామిరెడ్డి, సేల్స్ టాక్స్ ఆఫీసర్ జ్ఞానానంద రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వల్ల 99 శాతం వస్తువులు సేవలు పన్ను రహితంగా ఉన్నాయన్నారు. దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరం గా ఉందన్నారు దీనిని ప్రతి ఒక్కరు కూడా సద్విని యోగ పరచుకోవాలని వారు కోరారు. కిరాణా సామాగ్రి, దుస్తులు తదితర వాటిపై కూడా జీఎస్టీ తగ్గిందన్నారు. రోజువారి నిత్యవసరాలతో పాటు మందులు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలపై కూడా జీఎస్టీ తగ్గింది అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మద్యం విక్రయించాలి-ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల 19 వైన్ షాపులు,బార్ లైసెన్స్ దారు లకు,నౌకరు నామాదారులకు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లాంచ్ చేసిన ఏపీఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేయించి ఆ యాప్ ఏ విధంగా పని చేస్తుందో వారికి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన వైన్ షాపుల వద్దకు వెళ్లి సురక్ష అప్ ద్వారా ప్రతి బాటిల్ ను క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి చేసి అమ్మేలా వారికి వివరించడం జరిగిందన్నారు.షాపు వద్ద గల వినియోగదారులకు కూడా ఈ సురక్ష అప్ ను డౌన్లోడ్ చేయించి అది ఎలా పని చేస్తుందో తెలియపరచడం జరిగింద న్నారు. ఈ యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని పూర్తిగా గుర్తించడానికి వీలు అవుతుంది అన్నారు. ఎటు వంటి మద్యాన్ని వినియోగదారులు తీసుకుంటు న్నారో ఆ బాటిల్ పై వివరాలను ఈ సురక్ష యాప్ ద్వారా ఒరిజినలా, కాదా అని చాలా సులభంగా గుర్తించవచ్చు అన్నారు. కావున వినియోగదారులు ఈ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సురక్ష యాప్ వినియోగదారు లకు ఒక మార్గదర్శిలాగా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ యాప్ గురించి కాని లేదా ఏదైనా ఇతర వివరాలు తెలుసుకోవలసిన వాళ్లు ప్రోహిబి షన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, వారిని సంప్రదించా లన్నారు. వివరాల కొరకు9866609927, 9440902603. ఫోన్ చేయవచ్చన్నారు.



# విద్యుత్ అధికారులు రైతుల పట్ల సమన్యాయం చూపించాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
విద్యుత్ అధికారులు రైతుల పట్ల సమన్వయం చూపించాలని రాజకీయ నాయకుల ప్రలోభాలకు లో పడి పని చేయడం సరికాదని రైతు చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి బుధవారం విలేకరుల సమావే శంలో పేర్కొన్నారు. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పంచాయతి పరిధిలో శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆలయ సమీపంలోని సగిలేరు నది ఒడ్డు వెంబడి 40 ట్రాన్స్ పార్మర్లు ఎలాంటి సర్వీసులు పొందకుండా భూమికి మూడు అడుగుల ఎత్తులో ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు చేసి భూమిపైనే కలిగిన విద్యుత్ తీగలు ఉన్నాయి. సగిలేరు నదికీ నీరు వరద రూపంలో వస్తే విద్యుత్ తీగలుఅందులో మునిగిపోతే విధ్యుత్ అందులో సరపరా జరిగి వేలమంది ప్రాణాలు గాల్లో కలిసి పోయే ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ అవి మాత్రం అధికారులకి కనిపించడం లేదు. ప్రత్యక్షంగా సగిలేరు నది వెంట దాదాపు 40 కి పైగా విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు ఉండేది అందరికి ప్రమాదకరంగా కనిపిస్తుంటే విద్యుత్ అధికారులు ఏనాడైన ఒక్క నోటీసు ఇచ్చారా అక్కడికి వెళ్లి పరిశీలించడంగాని చేశారా వాటిని తొలగించే దైర్యంలేదా అధికార పార్టి నాయకులబెదిరింపులు, ఒత్తిడికి వెళ్ళే దైర్యం చేయడం లేదా ఇటీవల కాలంలో సగిలేరు నది ఒడ్డున గుంతపల్లి గ్రామ సమీపంలో ట్రాన్స్ పార్మర్ల తీగలు తగిలి ఇద్దరు వ్యక్తులు చనిపోయిన విషయం తెలిసిందే ప్రమాదకరంగా ఉన్న ఇవ్వన్ని తొలగించ కుండ అధికారికంగా సర్వీసు పొందిన నా యొక్క విద్యుత్ ట్రాన్స్ పార్మర్ మాత్రమె అక్రమైనదని తెలిసిందా లేక తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పిందే విని కుట్ర పూరితంగా తొలగించాలని నిర్ణయం తీస్సుకున్నారా అక్రమంగా 40 ట్రాన్స్ పార్మర్లను తొలగించాలని లేని పక్షంలో నేను న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని తెలిపారు. ముందుగా విద్యుత్ ఏడికి వినతి పత్రం సమర్పించారు.



# సృష్టిలో ప్రతి జీవికీ ఆహారం అవసరం

## - ఎన్ఎస్ఎస్ అధికారి డా.తిరుపతి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
సృష్టిలో జీవిస్తున్న ప్రతి జీవికీ ఆహారం అవసరమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం 14 అధికారి డా.తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం జాతీయ సేవా పథకం 14 ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారం మితంగా తీసుకుంటే ఔషధంలా పని చేస్తుందన్నారు. నేటి తరం జీవన విధానంలో ప్రాచాత్య సంస్కృతీకీ అలవాటు పడి సాంప్రదాయ సమతుల్యమైన ఆహారం తీసుకోవడం లేదన్నారు. ఎక్కువగా జంక్ ఫుడ్ కీ అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నట్లు వివరించారు. చిన్న వయసులోనే కంటి చూపు తగ్గడం, రక్తహీనత, బలహీనత, కీళ్ల నొప్పులు, తల వెంట్రుకలు తెల్లగా మారడం వంటి అనర్థాలు చోటు చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లతో పాటు తగిన నీరు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మన చేతుల్లోనే మన ఆరోగ్యం

- ఎం.పి.ఎస్. పాఠశాలలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్
- కార్యక్రమంలో ఎం.ఈ.ఓ రవి
- పానాసోనిక్ హెచ్.ఆర్ కిరణ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ అరుణ



ప్రజా భూమి ప్రతినిధి – సత్యవేడు:
మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని సంపూర్ణ ఆరోగ్యం కోసం చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని ఎంఈఓ రవి అన్నారు. సత్యవేడు మండలంలోని ఎంపిఎస్ పాఠశాలలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్, యాంకర్ పానాసోనిక్ ఆర్థిక సహకారంతో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ఈవెంట్ ను నిర్వహించారు. ఎంఈఓ రవి, కిరణ్ కలిసి హ్యాండ్ వాష్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు లోని 11 పాఠశాలల విద్యార్థుల కోసం డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ చేతులు శుభ్రంగా లేక పోతే దానికి ఉండే క్రిములు, బాక్టీరియా, వైరస్ లు మనం తీసుకొనే ఆహారం ద్వారా మన శరీరంలోకి వెళ్ళడం జరుగుతుందనీ, తద్వారా తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. హ్యాండ్ వాష్ యొక్క ప్రాముఖ్యత, దానిని ఎలా చేయాలో ప్రాక్టికల్ సెషన్ ద్వారా వివరించడం జరిగినదన్నారు. ఈ సందర్భంగా పానాసోనిక్ హెచ్.ఆర్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనానికి ముందు, ప్రతి సారి ఎలా చేతులు శుభ్రం చేసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించాలని, రోజు దినచర్యగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యానికి బాధ్యతతో ఉండాలన్నారు. చేతుల శుభ్రత ప్రాముఖ్యత తెలపడం కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 వ తేదీని గ్లోబల్ హేండ్ వాషింగ్ డే గా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం వెంకటలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ థియేటర్ కి ఇన్వర్టర్ బహూకరణ



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్
తిరుపతి జిల్లా గూడూరు ప్రగతి సేవా సంస్థ మరియు శ్రీకృష్ణ సేవా సమితి సంయుక్తంగా గురువారం ఉదయం 10:30 గంటలకు గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు పేషెంట్లకు ఆపరేషన్ థియేటర్ లో చికిత్స చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాకి ఇబ్బంది లేకుండా ఇన్వర్టర్ అవసరం ఉందని 19,000 రూపాయలు ఇన్వర్టర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ..ప్రగతి సేవా సంస్థ మరియు శ్రీకృష్ణ సేవా సమితి సంయుక్తంగా హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్ కి ఇన్వర్టర్ అందజేస్తున్నామని గతంలో హాస్పిటల్ కి అనేక ఉపయోగ పరికరాలను అందజేసినప్పటికీ ఈ రోజు ఇన్వర్టర్ ని ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. సమాచారం ఇచ్చిన ఒక్క రోజులోనే ప్రగతి సేవా సంస్థ మరియు శ్రీకృష్ణ సేవా సమితి ఇన్వర్టర్ ని అందజేస్తున్నామని తెలిపారు. హాస్పిటల్స్ సూపర్డెంట్ జరీనా బేగం, డాక్టర్.రాజా ప్రసన్న మరియు సిబ్బందికి ఇన్వర్టర్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్, చిరంజీవి, ప్రగతి కుటుంబ సభ్యులు పయ్యావుల.మురళి నాయుడు, కె.ఆర్.ఎం.ప్రభాకర్ ఐటిఐ, రిటైర్డ్ ఎస్.ఏ.ప్రభాకర్, వాచ్ షాపు.రాము, వెంకటేశ్వరరావు, గోల్డ్.మల్లికార్జున, డిష్.నాగరాజు, తూపిలి.యశ్వంత్, వెంకట్రావు, శంకర్, కృష్ణారెడ్డి.హాస్పిటల్స్ సిబ్బంది మౌల పాల్గొన్నారు...

## గిరి స్తంభాలా ఈశ్వర స్వామి కార్తీక్ మాసంకి ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా ఊనుగుంటపాలెం గిరిజన కాలనీలో వెలసివున్న శ్రీశ్రీ గిరి స్తంభాల ఈశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకురాలైన పఠ్ర తుల సమ్మ దేవుడమ్మ ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు పూజలు నిర్వహించారు. దాతల దాతృత్వంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. వచ్చిన భక్తులుకు పలు రకాల ప్రసాదాలు, స్వామి వారి దీవెనలతో అందజేశారు. తులసమ్మ దేవుడమ్మ పేదరాలైనా విశేష పర్వదినాలు అయినప్పుడు తన సహకారంతోనో దాతల దాతృత్వం తోను స్వామి వారికి ప్రత్యేక పూల అలంకరణ చేసి వివిధ రకాల ప్రసాదాలు అందజేశారు...

## అవిలాల చెరువు పునరుద్ధరణ

### -తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి– తిరుపతి రూరల్
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్జీటీ మార్గ దర్శకాల ప్రకారం అవిలాల చెరువు పునరుద్ధరణ పనులను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. తిరుపతి పరిసర ప్రాంతాలకు ముఖ్యమైన నీటి వనరుగా ఉన్నందున చెరువులో నీటి నిల్వ సామర్థ్యం, ఇన్ ఫ్లో మరియు ఔట్ ఫ్లో విధానాల పై ఆయన చర్చించారు. చెరువుకు వచ్చే వాన నీటి మార్గాలను ఔట్ ఫ్లో వ్యవస్థను చెరువు చుట్టూ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, తుడా కార్యదర్శి,ఉద్యవనసాఖాధికారులు పాల్గొన్నారు...

## బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయండి

### -ఎంటీఏ తిరుపతి జిల్లా అధ్యక్షులు జడ చలపతి డిమాండ్



ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు
డీఎస్సీలో పోస్టుల భర్తీ తర్వాత మిగిలిన ఖాళీ పోస్టులకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించి జూన్లో బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని మహాజన టీచర్స్ అసోసియేషన్ (ఎంటీఏ) తిరుపతి జిల్లా అధ్యక్షుడు జడ చలపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా విద్యాశాఖ అధికారిని గురువారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ... బదిలీలు పొందిన ఉపాధ్యాయుల్లో చాలా మందికి రిలీవర్ లేక పాత పాఠశాలలోనే కొనసాగిస్తున్నారని, జీతం మాత్రం బదిలీ అయిన పాఠశాలలో పొందాలని ఉత్తర్వులిచ్చారని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యా యులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి రెగ్యులర్ హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు చాలా అవసరమన్నారు. ఈ సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ధన్వంతరి జయంతి శోభాయాత్ర జయప్రదం చేయండి

### - భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్:
నాయీ బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని తిరుపతిలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ నెల 18వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు తిరుపతి పట్టణంలోని గాంధీభవన్ వద్ద రాష్ట్రవ్యాప్తంగా నాయీ బ్రాహ్మణులు పాల్గొనే శోభాయాత్ర, నాదస్వరం డోలు కచేరీ నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, టిటిడి చైర్మన్ బి.రాజగోపాల్ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నాయీ బ్రాహ్మణ సోదరులు తమ నాదస్వరం, డోలు వాయిద్యాలతో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు.

## గూడూరు నియోజకవర్గంలో 5 వేల కోట్లతో శరవేగంగా అభివృద్ధి పనులు - కలెక్టర్ వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్
తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలో క్రిస్ సిటీ, సాగర మాల రహదారి నిర్మాణ అభివృద్ధి పనులు 5 వేల కోట్ల మేర పనులు శరవేగంగా జరుగుతున్నాయని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. చెన్నై కోల్ కతా జాతీయ రహదారి నుండి కృష్ణపట్నం పోర్టు వరకు నాయుడుపేట, చిల్లకూరు తదితర నాలుగు ప్రాంతాల్లో 3 వేల కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న సాగరమాల రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్నామని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆయన గూడూరు నియోజకవర్గం పరిధిలోని చిల్లకూరు మండలంలో జరుగుతున్న సాగరమాల ప్రాజెక్టు రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. వరగలి క్రాస్ రోడ్ ప్రాంతంలో నాలుగు వరసల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పారిచర్లవారిపాలెం లో ఏర్పాటై ఉన్న మేఘ కంపెనీ కార్యాలయంలో మేఘ కంపెనీ ప్రతినిధులతో స్థానిక అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న తీరు పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ..సాగరమాల రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. తమ్మినపట్నం ప్రాంతంలో 2500 ఎకరాల్లో క్రిస్ సిటీ ఏర్పాటు కానున్న నేపథ్యంలో అక్కడ భూములను పరిశీలిస్తున్నామని చెప్పారు. నాయుడుపేట, శ్రీ సిటీ తరహాలో పోర్టుకు సంబంధించి పరిశ్రమలు ఏర్పాటు కావడానికి అనువైన ప్రదేశమని చెప్పారు. మొత్తం మీద గూడూరు నియోజకవర్గంలో 5 వేల కోట్లతో అభివృద్ధి పనులు సరే వేగంగా జరుగుతున్నాయని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఈ సందర్భంగా వెల్లడించారు...

## సాగరమాల ప్రాజెక్టు పనులు పరిశీలన

- సుమారు ?3000 కోట్ల వ్యయంతో 125 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ల నిర్మాణం
- సుమారు 2500 ఎకరాల్లో 1200 కోట్లతో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పనులు
- చెన్నై-కోల్కతా నేషనల్ హైవేను కృష్ణపట్నం పోర్టుతో అనుసంధానం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్
సాగరమాల ప్రాజెక్టు పనులపై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సాగరమాల ప్రాజెక్టు కింద గ్రీన్ ఫీల్డ్ హైవేల పనులను ఈ రోజు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు మొత్తం నాలుగు ప్యాకేజీలుగా రూపుదిద్దుకున్నాయి. సుమారు 3000 కోట్ల వ్యయంతో 125 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ రోడ్లు ప్రధానంగా చెన్నై–కోల్కతా నేషనల్ హైవేను కృష్ణపట్నం పోర్టుతో అనుసంధానించేలా రూపకల్పన చేయబడ్డాయి అన్నారు. ప్రధాన ప్యాకేజీలు నాయుడుపేట – కృష్ణపట్నం పోర్టు (సౌత్ గేట్) వరకు సుమారు 36 కిలోమీటర్లు, వరగలి క్రాస్ – కృష్ణపట్నం పోర్టు వరకు సుమారు 35 కిలోమీటర్లు ముత్తుకూరు పరిధిలో సుమారు 19 కిలోమీటర్ల ప్యాకేజీ ఇంకో ఇంటర్నల్ కనెక్టివిటీ ప్యాకేజీ, కలిపి మొత్తం నాలుగు ప్యాకేజీలు గలవని తెలిపారు. ఈ నాలుగు ప్యాకేజీలలో మూడు తిరుపతి జిల్లా పరిధిలో, ఒక ప్యాకేజీ నెల్లూరు జిల్లా పరిధిలో ఉన్నాయని ఈరోజు అన్ని ప్యాకేజీలను సైట్‌లో పరిశీలించి, భూసేకరణ, మైనింగ్, ఇరిగేషన్ తదితర శాఖలతో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పనులలో మూడు ప్యాకేజీలు 2025 డిసెంబర్ నాటికి, మిగతా ప్యాకేజీ 2027 జూన్ నాటికి పూర్తి కానున్నాయని అన్నారు. ఈ హైవేలు పూర్తయిన తర్వాత కృష్ణపట్నం పోర్టుకు కనెక్టివిటీ మరింత బలపడుతుందన్నారు. దీని వలన ప్రాంతీయ పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ మరింత పెరుగుతాయన్నారు. అదేవిధంగా కృష్ణపట్నం ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (క్రిస్ సిటీ) ప్రాజెక్టు కింద సుమారు 2500 ఎకరాల్లో 1200 కోట్లతో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.ఈ ప్రాజెక్టుకు గౌరవ ప్రధానమంత్రి 2025 జనవరిలో శంకుస్థాపన చేశారు. ఇప్పటికే ?200 కోట్లకు పైగా పనులు పూర్తి అయ్యాయి. ఈ ప్రాజెక్టు కూడా 2026 డిసెంబర్ నాటికి పూర్తి కానుందని. మొత్తం 4500 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులు గూడూరు నియోజకవర్గ పరిధిలో శరవేగంగా సాగుతున్నాయి అని తెలిపారు. ఈ పనుల పురోగతిని సమీక్షించడానికి ఈరోజు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్లు, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో సమీక్షించామన్నారు.

## సత్యవేడుపై పార్టీ దృష్టి సారించాలి

- నాయకులతో శంకర్రెడ్డికి సమన్వయం లేదు.
- నాయకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకుంది.
- ఇలాగే ఉంటే లోకల్ బాడీ ఎన్నికల్లో ఉనికి కూడా కష్టమే
- బలంగా ఉన్న పార్టీని నిర్వీర్యం చేస్తున్నారు.
- విజయ్ కుమార్ నాయుడు (సీనియర్ టీడీపీ నేత) మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



ప్రజాభూమి ప్రతినిధి – కేవీబీపురం:
సత్యవేడు నియోజకవర్గంపై టీడీపీ అధిష్టానం దృష్టి సారించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. గురువారం పార్టీకి పలు సలహాలతొ కూడిన లేఖను సమర్పించారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని పరిస్థితుల గురించి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా సత్యవేడు టీడీపీలొ నెలకొన్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీని నముకున్న వారికి తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సస్పెంషన్ తరువాత సత్యవేడులొ పార్టీ చాలా బలహీనంగా మారిందన్నారు. అనతంరం వచ్చిన కో ఆర్డినేటర్ నాయకులను పక్కన పెట్టి ఆయన సొంత్త నిర్ణయాలను తీసుకోవడం బాధాకరమన్నారు. పార్టీ ఆదేశాలతో ఎమ్మెల్యేని గెలిపించు కుంటే, ఎమ్మె ల్యేపై కుట్రలు చేయడమే కాకుండా, పార్టీ ఆదేశాలను తుంగ్గలొ తొక్కి,అధినేత ఆదేశాలకు వ్యతిరేఖంగా సభలు, సమా వేశాలను పెట్టిన వారికి కో ఆర్డినేటర్ పధవులు కట్ట బెట్టడం ధారుణమన్నారు. పార్టీలొ పరిస్థితులను సర్దుమనిగించి నామినేటెడ్ పధవులతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని, పార్టీని మరింత్త బలోపేతం చేయాలన్న ఉదేశంతో అధిష్టానం శంకర్ రెడ్డిని సత్యవేడుకు పంపిందని తెలిపారు. అయితే మొదట్లో అందరితో సంప్రదింపులు జరిపిన ఆయన పదవుల పంపకాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడంతోనే చిక్కులు వచ్చాయన్నారు. పధవుల పంపకాల విషయంలొ కో ఆర్డినేటర్ ఏడు మండలాల నేతలతొ సమన్వయం చేసుకుని పదవులు ఇవ్వ లేదని, అందు చేతనే నియోజకవర్గం నేతలు ఆయన తీరును వ్యతిరేఖిస్తు న్నారన్నారు. శంఖర్ రెడ్డికి నేతలతొ సమన్వయం అయ్యే ధోరణి లేదని,ఈ పద్దతి సత్యవేడు లాంటి నియోజకవర్గంలో సరికాదన్నారు. పార్టీ అదిష్టానం గుర్తించి సత్యవేడులొ నాయకులను మార్చకుండా, పార్టీని గాడిలొ పై పెట్టే చర్యలు చేపట్టాలన్నారు. ఈ పరిస్తితులను అదిస్టాణం దృష్టిలో పెట్టుకోకుంటే త్వరలొ జరగనున్న లోకల్ బాడీ ఎన్నికల్లొ తీవ్ర నష్టం తప్పదని ఆయన జోస్యం చెప్పారు. దయచేసి రాష్ట్ర నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. దీనిపై అధిష్టానం సమయస్పూర్తి నిర్ణయం తీసుకుంటుందన్న ఆశాభావంతో వేచివున్నామన్నారు.

## రెవెన్యూ సిబ్బంది పై సస్పెన్స్ వేటు వేసిన జిల్లా కలెక్టర్

### -ఫారెస్ట్ భూముల వెబ్లాండ్ అక్రమ నమోదులో ఆరుమంది సస్పెన్స్

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:
సత్యవేడు మండలం వానెల్లూరు ఫారెస్ట్ భూములకు సంబంధించి వెబ్లాండు అక్రమ నమోదులో స్థానిక రెవెన్యూ అధికారులు 6 మందిపై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సస్పెన్స్ వేటు వేశారు. గురువారం తహసిల్దారు రాజశేఖర్ ఒక ప్రకటనలో వివరాలు తెలుపుతూ బుధవారం రాత్రి వానెల్లూరు ఫారెస్ట్ భూములకు సంబంధించి వెబ్లాండు అక్రమ నమోదు ఉత్తర్వులు జారీ చేశారు. వానెల్లూరు గ్రామంలో 197/1 లో 252.16 ఎకరాల ఫారెస్ట్ భూములు300 ఎకరాలు సంబంధించి వెబ్లాండ్ భూమాయాజాలం పై ఇటీవల స్థానిక పోలీస్ స్టేషన్లో వీరిపై కేసులు నమోదు చేయడంతో పరిపాలన సౌలభ్యంలో భాగంగా జిల్లా అధికారులు వీరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సస్పెండ్ అయిన వారిలో ఇంచార్జ్ ఆర్ఐ సురేష్, వానెల్లూరు విఆర్వో రాఘవేంద్ర, గ్రామ సర్వేయర్ వెంకటేష్, కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, కన్నవరం పూర్వపు సచివాలయ వీఆర్వో భార్గవ్, సత్యవేడు పట్టణంలోని సచివాలయ పూర్వపు సిబ్బంది పూర్ణ చందునాయుడు ఉన్నారన్నారు.

## శ్రీ కనకదుర్గ మల్లేశ్వరి స్వామి ఆలయ కమిటీ సభ్యులు పనబాక భూలక్ష్మికి ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్
విజయవాడ నగరంలోని ఇంద్ర కీలాద్రి పై వెలసిన శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మికి నాయుడుపేట పట్టణంలోని పనబాక భూలక్ష్మి సేవా సమితి కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులుగా ఆమె ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో పనబాక భూలక్ష్మి, గంగాధరయ్య దంపతులను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. పనబాక భూలక్ష్మి దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.నరసింహులు నాయుడు, ఎ.సాయి నాయుడు, కె.నరసింహులు నాయుడు, ఎ.శ్రీనివాసులు నాయుడు, జి.చిరంజీవి నాయుడు జి.శ్రీనివాసులు నాయుడు, పాస్టర్లు నిక్సన్, వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు...



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

శుక్రవారం 17, అక్టోబర్ 2025

# పంచాయతీలో అవినీతి తిమింగలం

- లక్షల్లో డిమాండ్ కోట్లల్లో ఆదాయం
- గాంధీపురం మఠం భూములపై సెక్రటరీ చేతివాటం...!
- ఎమ్మెల్యే పై నెట్టే ప్రయత్నం
- మఠం భూములపై నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ
- తెర వెనక డీఎల్పీఓ హస్తం




ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి – తిరుపతి

తిరుపతి రూరల్ మండల పరిధిలోని గాంధీపురం పంచాయతీలో అవినీతి అనే తిమింగలం పంచాయతీ సెక్రటరీ రూపంలో పెరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములు, మఠం భూములు, అనుమతి లేని ప్రదేశాలు అన్నా సెక్రటరీ దృష్టిలో అన్నీ డబ్బుగా మారుతున్నాయంటూ ప్రజలు మండిపడుతున్నారు. శ్రీహథీరాం బాబాజీ మఠానికి చెందిన భూములు ఎన్నో సంవత్సరాలుగా కోర్టు వివాదంలో ఉండగా, ఆ భూములపై పంచాయతీకి ఎలాంటి అధికారాలు లేకపోయినా, సెక్రటరీ లత తన స్వలాభం కోసం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ ఉందని అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బోర్ల అనుమతులు, కరెంట్ మీటర్లు, హౌస్ ట్యాక్స్‌లు ఏం కావాలన్నా కాసులు కంపల్సరీ అన్న రీతిలో ప్రతి పనికి ఓ ప్రైజ్ టాగ్ పెట్టి వసూలు చేస్తుందని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి పనిలోనూ లక్షల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై ప్రజా భూమి ప్రతినిధి వివరణ కోరగా అయ్యవారు చెప్పారు అధికారులు చేశారు అనే తీరులో ఎమ్మెల్యే పై నెట్టే ప్రయత్నం చేశారు. ఇలాంటి అధికారులను నియోజకవర్గ ప్రజా ప్రతినిధి అయ్యుండి ఎమ్మెల్యే ఎలా సమర్థిస్తారని, ఓట్లేసి గెలిపించిన ప్రజా ప్రతినిధి ఇలా చేస్తారా అని అనేక అనుమానాలు, అనేక ప్రశ్నలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఇదే కాకుండా, ప్రభుత్వ భూములపై, అనుమతి లేని ప్రదేశాల్లో ఆరు నుండి ఏడు అంతస్తుల విలాసవంతమైన భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నా, పంచాయతీ అధికారులు మౌనం పాటిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. "మాకు సంబంధం లేదు" అంటూ అధికారుల నిర్లక్ష్యం ఆ అవినీతికి ముసుగుగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. మఠం భూములపై పంచాయతీకి సంబంధం లేకుంటే, ఎలా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారాల వెనుక డీఎల్పీఓ సురేష్ నాయుడు హస్తం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గాంధీపురం పంచాయతీ అవినీతి పరంగా తిరుపతి రూరల్ మండలంలో అగ్రస్థానంలో ఉందని స్థానికులు వాపోతున్నారు. ప్రజా భూములను దోచుకునే అధికారులను సమర్థించడం ఎలా న్యాయం? అంటూ ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. గాంధీపురం పంచాయతీ సెక్రటరీతో పాటు, ఈ అవినీతి జాలంలో ఉన్న అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని, ఇప్పటి వరకు వసూలు చేసిన అక్రమ సొమ్మును ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధి వెంటనే స్పందించకపోతే, ప్రజా ఉద్యమం తప్పదని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# జీఎస్‌టీ 2.0 సంస్కరణలు - రవాణా శాఖ ఆధ్వర్యంలో చిన్న వాహన ర్యాలీలు





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

"వికాస్ విశ్వాస్ – నమ్మకమైన అభివృద్ధి" కార్యక్రమం నాలుగో వారంలో భాగంగా, బాలాజీ తిరుపతి జిల్లాలోని ఆరు సర్కిళ్ల వాణిజ్య పన్ను శాఖ అధికారులు జిల్లా సమన్వయకర్త (జీఎస్‌టీ ఛాంపియన్‌షిప్) అయిన జాయింట్ కలెక్టర్ గారు, జిల్లా మానిటరింగ్ అధికారి మరియు అదనపు కమిషనర్ (వాణిజ్య పన్నులు) గారి ఆధ్వర్యంలో, జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది సమన్వయంతో ఈరోజు రవాణా శాఖ సహకారంతో కింది కార్యక్రమాలు నిర్వహించారు.

**రవాణా శాఖ ఆధ్వర్యంలో చిన్న వాహన ర్యాలీలు:**

రవాణా శాఖ మరియు వాణిజ్య పన్ను శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గూడూరు, వెంకటగిరి, మంగళం–తిరుపతి, చంద్రగిరి, సుల్లురుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో ఆటోలు, టాక్సీలు, లైట్ మోటార్ వాహనాలతో ర్యాలీలు నిర్వహించబడ్డాయి. ప్రజలకు నెక్స్ట్ జనరేషన్ జీఎస్‌టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను తెలియజేసే లక్ష్యంతో ఈ ర్యాలీలు చేపట్టబడ్డాయి. ఈ సందర్భంగా జీఎస్‌టీ 2.0 వల్ల వస్తువుల ధరలు తగ్గడం, వినియోగదారులకు అందుబాటులో వస్తువులు చేరడం, వ్యాపార సౌలభ్యం పెరగడం వంటి అంశాలను వివరించారు. ముఖ్యంగా రెండు చక్రాల వాహనాలు, అన్ని రకాల కార్లు (లగ్జరీ వాహనాలు తప్ప), ట్రాక్టర్లు మరియు వాటి స్పేర్ పార్ట్స్ ధరల్లో వచ్చిన తగ్గింపును ప్రజలకు వివరించారు. అలాగే "బిఫోర్ అండ్ ఆఫ్టర్ జీఎస్‌టీ" ధర తేడాలను చూపించే ఫ్లయర్లు ప్రజలకు పంపిణీ చేశారు.

**రవాణా సంఘాల అవగాహన సమావేశాలు:**

రవాణా సంఘాల ఆధ్వర్యంలో వివిధ పట్టణాలు, మండల కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలలో ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు, వ్యాపారులు, డ్రైవర్లు మరియు ప్రజలకు జీఎస్‌టీ 2.0 వల్ల లభించే ప్రయోజనాలను వివరించారు. ఇందులో పన్ను విధానాల సరళత, ఆపరేటింగ్ ఖర్చుల తగ్గింపు, ఆదా పెరుగుదల వంటి అంశాలను చర్చించారు. సమావేశాల ద్వారా జీఎస్‌టీ 2.0 వాణిజ్య సౌలభ్యం, ఇంధన వ్యయ తగ్గింపు మరియు రవాణా రంగంలో సౌకర్యవంతమైన వ్యాపార వాతావరణం సృష్టించడంలో ఎలా దోహదపడుతుందో వివరించారు. "బిఫోర్ అండ్ ఆఫ్టర్ జీఎస్‌టీ" ఫ్లయర్లు ప్రజలకు పంపిణీ చేశారు.

**కార్యక్రమాల డాక్యుమెంటేషన్:**

జీఎస్‌టీ 2.0 మరియు సూపర్ జీఎస్‌టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల మొదటి, రెండో, మూడో, నాలుగో వారాల కార్యకలాపాలకు సంబంధించిన షెడ్యూలింగ్ మరియు డాక్యుమెంటేషన్ పనులను గ్రామ/వార్డు మరియు మండల స్థాయిల్లో జీఎస్‌డబ్ల్యూఎస్ ఛాంపియన్లు పూర్తిచేశారు.

# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం - అనారోగ్యానికి చేరువలో ప్రజలు



ప్రజా భూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు పట్టణంలోని తొట్టంబేడు తాహసిల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యంతో అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు. ఈ తంతు గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్నప్పటికీ ముందున్న అధికారులు కానీ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు కానీ వారి విధులకు వచ్చామా వెళ్ళామా అనే తీరులో వ్యవహరిస్తున్నారు. రోజుకు తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజలు పలు సమస్యల పై తిరుగుతూ ఉంటారు. అయినప్పటికీ తాహసిల్దార్ కార్యాలయం ఆవరణ ప్రహరీ ధ్వంసం అయ్యి గత కొద్ది నెలలు గడిచినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిర్లక్ష్యం కారణంగా ధ్వంసం మైన ఆ ప్రహరీ మార్గం గుండా కార్యాలయం వద్దకు పందులు విషపూరిత మైన సర్పాలు ప్రజల మధ్యలో దర్శనమిస్తున్నాయి. కార్యాలయం ఆవరణంలోనే చెత్త గుట్టలు గుట్టలుగా వేయడం అక్కడే తగలబెట్టడం చేస్తున్నారు. ఇవన్నీ అధికారులు చూస్తున్నప్పటికీ అధికారుల తీరు మాత్రం మారట్లేదు. మనకెందుకులే మనం ఆఫీస్ లోపల ఉంటాం బయట ప్రజలకు ఏమైతే మనకెందుకు అనే తీరులో వ్యవహరిస్తున్నారు. తొట్టంబేడు తాహసిల్దార్ కార్యాలయం అధికారుల పై ఉన్నత స్థాయి అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు ఎటువంటి హానీ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తొట్టంబేడు కార్యాలయం చుట్టూ ప్రహరీ కు మరమ్మత్తులు చేయించవలసిందిగా అలాగే అధికారుల పై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు...

# శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ..!





ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 17 నుండి 19వ తేదీ వరకు జరగనున్న పవిత్రోత్సవాలకు గురువారం సాయంత్రం 6 గం.లకు శాస్త్రోక్తంగా పుణ్యహావాచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ నిర్వహించారు. అంతకుముందు ఉదయం ఆచార్య ఋత్వికరణం చేపట్టారు. పవిత్రోత్సవాల్లో మొదటిరోజైన అక్టోబరు 17వ తేదీన ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్ర ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రెండో రోజు అక్టోబరు 18వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 19వ తేదీ రాత్రి 7 గంటలకు పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో వేదపఠనం, ఆలయశుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# సమాజ సేవే జీవిత ఆశయం

## -డాక్టర్.యల్లంపాటి కోటేశ్వరబాబు



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

సమాజ సేవే తన జీవిత ఆశయమని ప్రముఖ సంఘం సేవకులు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్.యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడుకండ్రిగ మండలం గోవిందప్పకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు 70 మందికి గురువారం ఆయన విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు వంటి సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్.యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ.. తాను గత కొన్నేళ్లుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో వేలాది మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి తన వంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. తాను పేద కుటుంబంలో జన్మించినందున పేద విద్యార్థుల కష్టాలు తెలుసన్నారు. విద్యతో పేదరికం జయించవచ్చన్నారు. అందుకే పేద విద్యార్థులను తాను ప్రోత్సహిస్తున్నానని కోటేశ్వరబాబు తెలిపారు. గోవిందప్పకండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సుబ్రహ్మణ్యం సూచనల మేరకు తాను ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తునన్నారు. ఈ పాఠశాలకు విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. భవష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తానని డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చలముని, స్వరూప, పవిత్ర, పురుషోత్తం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు...

# వైసీపీ సీనియర్ రాజకీయ నాయకుడు కోడవలూరు కు ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు వైసీపీ సీనియర్ రాజకీయ నాయకుడు,రాజకీయ వ్యూహకర్త, వైకాపా నాయకుడు కొడవలూరు దామోదర్ రెడ్డికి వైకాపా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎంపిక కావడంతో గురువారం మధ్యాహ్నం ఎం ఎల్ సి మేరిగ మురళీధర్ ఘనంగా సన్మానించారు. దామోదర్ రెడ్డి సేవలను కొనియాడారు.కొడవలూరు దామోదర్ రెడ్డి రాజనీతికలిగిన నాయకుడు,పెద్దాయన శిష్యుడిగా కొనసాగుతూ,అనేకమంది ఎంపీ,ఎమ్మెల్యేలు గెలుపుకు క్రియాశీలకంగా పనిచేస్తూ తాను నిరాడంబరుడుగా కొనసాగుతున్నాడు. రాజకీయాలలో ఆయన చేస్తున్న సేవలు వెలకట్టలేము అన్నారు. ఈ సన్మాన కార్యక్రమము లో వాకాడు గ్రామపంచాయతీ ఉప ప్రథమ పౌరుడు పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రాజా రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వాకాటి జనార్దన్ రెడ్డి,వైకాపా నాయకుడు గూడూరు సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# చంద్రగిరిలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సు..!



ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పథకంలో భాగంగా, ప్రజల్లో పన్ను చెల్లింపుపై అవగాహన, నూతన జీఎస్టీ వల్ల వినియోగదారులకు కలిగే లాభాలను గురించి అవగాహన కల్పించేందుకు తిరుపతి జీఎస్టీ శాఖ మరియు ప్రాంతీయ రవాణా శాఖ సంయుక్తంగా చంద్రగిరిలోని టవర్ క్లాక్ వద్ద ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి మురళీమోహన్ మాట్లాడుతూ, "వాహనాలపై జీఎస్టీ పన్ను గతంలో 28 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి తగ్గడం వాహన వినియోగదారులకు గొప్ప అవకాశం. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పన్నులు సక్రమంగా చెల్లించడం ద్వారా దేశ అభివృద్ధికి లో భాగస్వాములు కావాలి," అని తెలిపారు.అలాగే తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ నూర్జహాన్ మాట్లాడుతూ, "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పథకంలో భాగంగా జీఎస్టీ శాఖ గత నాలుగు వారాలుగా పలు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, మరియు వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రవాణా శాఖతో కలిసి ఈరోజు ఆటోమొబైల్ డీలర్లు, లాజిస్టిక్స్ రంగ ప్రతినిధులు, ఆటోమొబైల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ప్రజల్లో పన్ను చెల్లింపు అవగాహన కు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారులు పి. శ్రీనివాసరావు, ఎ. మోహన్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరత్నం, తెలుగుదేశం పార్టీ నాయకులు సక్కూరి ధనంజయరెడ్డి, చంద్రగిరి టూ వీలర్ షోరూమ్స్ యజమానులు పాల్గొన్నారు.

# సురక్ష యాప్ తోనే మద్యం అమ్మకాలు నిర్వహించాలి - ఎక్సైజ్ సీఐ ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి – కోట

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన సురక్ష యాప్ ద్వారానే స్కానింగ్ చేసి మద్యం విక్రయించాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ వాకాడు సర్కిల్ సీఐ ఆర్వి.ఎస్ ప్రసాద్ అన్నారు. వాకాడు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో చిట్టమూరు, కోట, వాకాడు మండలాల ఏ4 షాపుల యజమానులు, అందులో విక్రయించే నౌకరునామాలతో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యం అరికట్టేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా సురక్ష యాప్ ను రూపొందించిందన్నారు. మద్యం కొనుగోలు చేసే వారు కూడా ఈ యాప్ తో లోకల్ లేక బ్రాండ్ అనే విషయాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఈ యాప్ ముఖ్య ఉద్దేశ్యం నకిలీ మద్యాన్ని అరికట్టడమే అన్నారు. అనంతరం లైసెన్సీలు, నౌకరునామాల స్మార్ట్ ఫోన్లలో సురక్ష యాప్ ఇన్స్టాల్ చేసి అవగాహన కల్పించారు...

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 17, అక్టోబర్ 2025

# శ్రీనిధి రుణాలను యాప్ ద్వారా చెల్లించుకోవచ్చు

## శ్రీనిధి రుణాలకు ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజులు లేవు -వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న శ్రీనిధి రుణాలను ఇక పై మొబైల్ యాప్ ద్వారా సులువు పద్ధతిలో చెల్లించుకోవచ్చునని తిరుపతి జిల్లా సత్యవేడు గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ తెలిపారు. గురువారం దాసుకుప్పం గ్రామంలో శ్రీనిధి క్లస్టర్ మేనేజర్ ఆదిల్ భాష ఆధ్వర్యంలో శ్రీనిధి పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథిగా దాసుకుప్పం గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాసవిహారి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ డాంగే యాదవ్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘం సభ్యులు తీసుకుంటున్న శ్రీనిధి రుణాలకు ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజులు లేవన్నారు. పైగా శ్రీనిధి ద్వారా సభ్యులు 10000 రుణం తీసుకుంటే ఏడాదికి 608 రూపాయలు వడ్డీ కలుపుకొని నెలకు 887 రూపాయలు వాయిదా పద్ధతిలో చెల్లించాలన్నారు. అలాగే 50 వేల రూపాయలు రుణానికి 5,977 రూపాయలు వడ్డీ కలుపుకొని రెండేళ్లలో నెలకు 2349 రూపాయలు వాయిదా పద్ధతిలో చెల్లించాలన్నారు. ఒక లక్ష రూపాయలు రుణానికి వడ్డీ18,075 రూపాయలతో 36 నెలలకు గాను నెలకు 3,313 రూపాయలు వాయిదాలు చెల్లించాలన్నారు.ఈ నేపథ్యంలో శ్రీనిధి రుణాలు చెల్లింపులు బ్యాంకుల వద్దకు పరుగులు తీయకుండా మొబైల్ యాప్ ద్వారా చెల్లించుకునే



సదుపాయం ప్రభుత్వం కల్పించదన్నారు. వీటిని స్వయం సహాయక సంఘాలు సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్ పుల్లయ్య,సంఘ మిత్రులు నాగమణి,మంజుల,ధన పలువురు స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ యూరియా కొరకు ప్రతి రైతు ముందుగా యూరియా కార్డులు పొందాలి

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలో రైతుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా కార్డులను పొందాలని టిడిపి సీనియర్ నాయకుడు తుమ్మ మోహన్ నాయుడు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం మండల పరిధిలోని కొండాపురం సచివాలయంలో వ్యవసాయ శాఖ సమకూర్చిన యూరియా కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక ప్రయోజనాలను సమకూరుస్తుంది వాటిని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానంగా యూరియా వ్యవసాయ శాఖ ద్వారా పొందాలంటే ముందస్తుగా కార్డులు పొందాలి, సంబంధిత అధికార, సిబ్బంది ద్వారా కార్డులు పొందవచ్చు అన్నారు. కొండాపురం సచివాలయం పరిధిలో దాదాపు 30 కార్డులు మంజూరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు, వ్యవసాయ శాఖ సహాయకులు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద, పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ 65వ వారపు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, తేజ, మనీ, మహేష్, నవీన్, చందు, ముని చంద్ర, రాజా, మహిళలు బత్తెమ్మ, పద్మ తదితరులు పాల్గొనారు.

## బయట కొడియంబేడులో హైవేపై రోడ్డు ప్రమాదం

### బైకును ఢీకొన్న టిప్పర్

### నాగలాపురం మండల సర్వేయర్ సునీత మృతి

### గ్రామ సర్వే దినేష్ కు గాయాలు



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి :

నాగలాపురం మండలం బయటకొడియంబేడు వద్ద పుత్తూరు చెన్నై హైవేపై గురువారం సాయంత్రం 6:30 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగింది. నాగలాపురం మండల సర్వేయర్ సునీత సురుటుపల్లి కి వెళ్లి అక్కడి గ్రామ సర్వేయర్ దినేష్ తో పాటు సర్వే పనులు పూర్తి చేసుకుని నాగలాపురంకు ద్విచక్ర వాహనంలో వెళుతున్నారు. వెనుక వైపు వస్తున్న టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీకొంది. సునీత టిప్పర్ చక్రాల కింద పడడంతో సంఘటన స్థలంలో మృతి చెందింది. పిచ్చాటూరు గ్రామానికి చెందిన సురుటపల్లి గ్రామ సర్వే దినేష్ బైక్ నుండి పక్కవైపుకు పడడంతో గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు నాగలాపురం పోలీసులకు సమాచారం చేరవేశారు. ట్రైనీ ఎస్ఐ ప్రసాద్, ఏఎస్ఐ షణ్ముగం సంఘటన స్థలానికి వెళ్లి సునీత మృతదేహాన్ని సత్య వేడు కమ్యూనిటీ వైద్యశాలకు తరలించారు.


## దీనబంధు స్వర్గీయ నేదురుమల్లి బాలకృష్ణ రెడ్డి కి ఘన నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు ఎన్.బి.కె.ఆర్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు చైర్మన్ స్వర్గీయ నేదురుమల్లి బాలకృష్ణ రెడ్డికి ఎంఎల్సి మేరిగ మురళీధర్ ఘనంగా నివాళులర్పించారు. గురువారం మధ్యాహ్నం వాకాడులోని బాలకృష్ణారెడ్డి సేవా క్షేత్రం లో ఉన్న ఎన్.బి.కే.ఆర్ సమాధి వద్ద పుష్పాలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఆయన పేద విద్యార్థుల కోసం, విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు.ఆయన వెంట వైకాపా ఎస్ ఈ సి సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైఎస్ఆర్సిపి నేతకు ఎమ్మెల్సీ మేరిగ పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోటలో ఫర్టిలైజర్స్ వ్యాపారి రామిరెడ్డి కోటారెడ్డి కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పరామర్శించారు. కోటారెడ్డి సతీమణి జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె గూడూరు రూరల్ మండలం వైయస్సార్ సిపి నాయకుడు రాధాకృష్ణారెడ్డి సోదరి కావడంతో ఈ క్రమంలో వారి నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ జ్యోతి చిత్రపటానికి నివాళులర్పించారు. కోటారెడ్డి, రాధాకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్సీ వెంట మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి, ఎరటపల్లి.మధుసూదన్ రెడ్డి, దువ్వూరు.రమణారెడ్డి, నాగూర్ రెడ్డి రామచంద్రారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# గుంతల మధ్య రోడ్డు కోసం వెతుకులాట

- రోడ్లు చింద్రం ప్రయాణం నరకం
- దొరవారిసత్రం - పూలతోట ఆర్ అండ్ బి రోడ్డు దుస్థితి
- 16 గ్రామాల ప్రజలకు పట్టణాలకు వెళ్ళాలి అంటే ఈ రోడ్డే దిక్కు
- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ రోడ్డుపై దృష్టి చారించండి
- స్థానికులు ప్రయాణికులు విన్నపం





ప్రజాభూమిప్రతినిది(కోకొల్లు సురేష్) – దొరవారి సత్రం

దొరవారిసత్రం – పూలతోట మధ్య ఉన్న ఆర్ అండ్ బి రొడ్డు పరిస్థితి ప్రయాణికులుకు ప్రమాదంగా మారింది. దీని పట్టించుకునే నాదుడే లేక రోడ్లు మధ్యలో గుంటలు అని చెప్పుకోవాల్సింది పొయ్యి, గుంటలు మధ్యలో రోడ్లు ఉన్నాయి అని చెప్పాల్సినా పరిస్థితి ఏర్పడింది. ఏదైనా అత్యవసర ఆరోగ్య పరిస్థితి ఏర్పడిన అవసరానికి ఆరోగ్య కేంద్రానికి చేరుకోలేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దొరవారిసత్రం రైల్వే గేటుకు తూర్పు వైపు 16 గ్రామాలకు పట్టణాలకు, దొరవారిసత్రంకు వెళ్లాలంటే ఈ రోడ్డె దిక్కు. సదరు 16 గ్రామాల ప్రజలు నిత్యం ప్రైవేట్ కంపెనీలకు, పట్టణాలకు ఇంటి అవసరాల కోసం, ఆరోగ్య సమస్యలు ఏదైనా ఉన్న దొరవారిసత్రానికి పట్టణాలకు ఆసుపత్రిలకు ఈ ఆర్ అండ్ బి రోడ్డు ద్వారానే నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు. అలాంటిది ఈ రోడ్డు భారీ గుంతలతో అధ్వాన్నంగా నీటి గుంటల మధ్య రోడ్డును వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. దీనికి ప్రధాన కారణం గత వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనేపూడి, పూలతోటమిట్ట, వడ్డీకండ్రిగ గ్రామాల నుండి రాత్రి సమయాలలో అధిక లోడ్ కలిగిన టిప్పర్ల ద్వారా గ్రావెల్ తరలించుకొని వెళ్లేవారు. వాళ్ల చూపిన దారిలోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం నాయకులు కొనసాగింపుగా గ్రావెల్ తవ్వకాలు జరిపి సదరు రోడ్డు గుంతలమై అవడానికి కారణమయ్యారు. ఒకవేళ గ్రావెల్ తవ్వకాలు జరపాలన్న 10,12 యూనిట్లు టిప్పర్లతో కాకుండా తక్కువ లోడ్ కలిగిన 7,8 యూనిట్ల టిప్పర్లతో గ్రావెల్ తరలింపు జరిగిన రోడ్లు ధ్వంసం అవకుండా ఉంటే అవకాశం ఉంది అని సదరు 16 గ్రామాల ప్రజలు నాయకులకు మొరపెట్టుకుంటున్నారు.

**కొద్ది రోజుల క్రితం రోడ్డును వరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు**

కొద్దిరోజుల క్రితం నియోజకవర్గ ఆర్ అండ్ బి అధికారులు దొరవారిసత్రం పూలతోట సదరు రోడ్డును సర్వే చేసి నూతన రోడ్డు వేయడానికి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్టు సమాచారం. దానిపై ఆర్ అండ్ బి అధికారులు, ప్రజాప్రతిని ధులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రత్యేకంగా దృష్టి సారించి వీలైనంత తొందరగా కొత్త రోడ్డును వేసేలా చూడాలని సదరు 16 గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా గ్రావెల్ తవ్వకాలలో పెద్దపెద్ద నాయకులు పేర్లు చెప్పి తవ్వకాలు జరిపిన సదరు వ్యక్తులు కొత్త రోడ్డు వేసే సమయంలో ఈ ప్రాంతాలకు మేలు చేయాలని కాస్తా చొరవ తీసుకొని సదరు పెద్ద నాయకుల ద్వారా రొడ్డును నిర్మాణం చేసే కాంట్రాక్టర్లకు తెలిపి రోడ్డును నాణ్యతతో అధిక లోడ్ ను కూడా తట్టుకునేలా రొడ్డు ను వేయించాలని సదరు 16 గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# రుయాలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

## డి సి ఎల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా - ఆరు రోజులుగా రుయా ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



రుయా ఆసుపత్రిలో దాదాపు 20 ఏళ్ల పైబడి పని చేస్తున్నటువంటి కార్మికులను కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు టెండర్ తీసుకుని ఎనిమిది రోజులు పని చేయించుకుని తొమ్మిదవ రోజు నుంచి మీరు 50 సంవత్సరాలు పైబడింది కాబట్టి రేపటి నుంచి పనిలోకి రావద్దని హఠాత్తుగా 50 మంది కార్మికులను తొలగించారు. ఎన్నో ఏళ్ల నుండి పని చేస్తున్నటువంటి కార్మికులను తొలగించడం సరైన విధానం కాదని నేడు డీసీఎల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించి ఏసీఎల్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్మికులు గత ఆరు రోజులుగా రుయా ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన తెలుపుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర, రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్, సిఐటియు నగర అధ్యక్షురాలు పి బుజ్జి, ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షులు జి చినబాబు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుయా ఆసుపత్రి రాయలసీమ జిల్లాలోనే తల మాణికంగా ఉన్న అతిపెద్ద ఆసుపత్రి 1260 బెడ్ల సామర్థ్యం గల ఆసుపత్రి 1260 బెడ్లకు దాదాపు 600 మంది పైచిలుకు కార్మికులు అవసరం ఉంటే కేవలం రెండు మూడు వందల మంది కూడా పనిచేసే పరిస్థితులు ఈ ఆస్పత్రిలో లేదు. సమస్యల వలయంలో రుయా ఆసుపత్రి ఉన్నది.సమస్యలు పరిష్కరించాల్సింది పోయి మరికొన్ని సమస్యలు పెంచే విధంగా అక్కడ పరిస్థితులు పరిణామాలు జరుగుతున్నాయని అన్నారు. గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను అనుభవం కలిగి ఉన్న కార్మికులను పనులు చేయకపోతే పనులలో ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోమని చెప్పాలి పనిచేయడం లేదంటే తొలగించాలి తప్ప బాగా పనిచేస్తున్నటువంటి కార్మికులను కరోనా సమయంలో ఒక్కొక్క కార్మికుడు కార్మికురాలు 10 వార్డులు 12 వార్డులు శ్రమించి పనిచేసిన అనుభవం కలిగినటువంటి కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం చట్ట విరుద్ధం అన్యాయం అని తెలిపారు. కాంట్రాక్టర్ ఏది అనుకుంటే అది చట్టం కాదని కాంట్రాక్టర్ రాసుకున్న ఎం ఓ యు కార్మిక చట్టం కాదని కార్మిక చట్టం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుడు 60 సంవత్సరాల వరకు పనిచేయచ్చని ఈ విషయాన్ని కాంట్రాక్టర్ తెలుసుకోవాలి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు ఉంటే ఈ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వయసు 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదని ఏ చట్టంలో ఉందని, ఆ రకంగా ఏ ప్రభుత్వము తీర్మానం చేయలేదని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న భాస్కర్ నాయుడు తీరు సరైన విధానం కాదని తన వైఖరి మార్చుకొని తొలగించిన 50 మంది కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకొని యధాతధంగా పనుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏసీఎల్ ధర్నా కార్యక్రమం వద్దకు విచ్చేసి కార్మికులు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించి ఈ రకంగా అర్ధాంతరంగా తొలగించడం అన్యాయమని కచ్చితంగా కార్మికులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి ప్రభాకర్ తొలగించిన కార్మికులు లక్ష్మమ్మ, బి రాణి, వై లక్ష్మమ్మ, ఎస్ బీబీ, పి సుబ్రహ్మణ్యం, పి రామ్మూర్తి, కే సుబ్రహ్మణ్యం, పి లక్ష్మీదేవి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డి ఆర్ డబ్ల్యు మహిళా డిగ్రీ కాలేజీలో గూడూరు డివిజన్ స్థాయి చెస్ పోటీలు

ప్రజా భూమి ప్రతినిధి – గూడూరు టౌన్



డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు గూడూరు చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్.ఏ.పీ.జే అబ్దుల్ కలామ్ 90వ జయంతి సందర్భంగా గూడూరులోని డి.ఆర్.డబ్ల్యు మహిళా డిగ్రీ కాలేజీలో గూడూరు డివిజన్ స్థాయి చెస్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు డీఎస్పీ గీతా కుమారి, మరియు గూడూరు మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, పాల్గొని విద్యార్థులను అభినందించారు.డాక్టర్.ఏపీజే అబ్దుల్ కలామ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తజుద్దీన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పోటీలలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.శ్రీ చైతన్య స్కూల్స్ విద్యార్థి ఎన్.వి.ఎస్. ప్రణిత్ రెండవ స్థానం సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. విజేతలకు పురస్కారాలను అందజేస్తూ డీఎస్పీ గీతా కుమారి మాట్లాడుతూ..డాక్టర్ అబ్దుల్ కలామ్ జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి. ఆయన చూపిన మార్గంలో కృషి చేస్తే విజయమే సాధ్యం అని తెలిపారు.బ్ఈ సందర్భంగా డాక్టర్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఆయనకు ఘన నివాళి అర్పించారు...

# నాయుడుపేటలో టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి

## - పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ సినీ హీరో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని నాయుడుపేట పట్టణంలో ఏర్పాటు చేయడానికి గురువారం ఎమ్మెల్యే నిలవల విజయశ్రీ చేతుల మీదుగా భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ప్రతిష్ట భూమి పూజ చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. గురువారం పట్టణంలోని సీఎస్ తేజ సెంటర్ వద్ద ఏర్పాటు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సూళ్లూరుపేట పట్టణంలో 9 అడుగులు నాయుడుపేట పట్టణంలో 10 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళామతల్లి ముద్దుబిడ్డ,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజలకు సేవ చేయడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారని తెలియజేశారు.రెండు రూపాయల కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో హక్కు చట్టం తీసుకు వచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.తమ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చే విధంగా పాలన సాగిస్తున్నారని తెలియజేశారు. ఒకటిన్నర సంవత్సర కాలంలో ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం తోపాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని కొనియాడారు. కూటమి పార్టీ నాయకుల సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపాలిటీల్లో రెండు కోట్ల చొప్పున నాలుగు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రతి ఇంటికి తాగునీరు అందించడం కోసం సూళ్లూరుపేట మున్సిపాలిటీకి 140 కోట్ల రూపాయలు,నాయుడుపేట మున్సిపాలిటీకి 210 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, త్వరలో పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగు నీరు అందిస్తామని తెలియజేశారు.నాయుడుపేట పట్టణంలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి 18 కోట్ల రూపాయలు, సూళ్లూరుపేట మున్సిపాలిటీలో డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు 16 కోట్లరూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ,అభివృద్ధి పథకాలను కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ,తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్,సంచి కృష్ణయ్య,జి విజయ్ కుమార్ నాయుడు,సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కె అశోక్ రెడ్డి,కె. గోపాలకృష్ణ,పోట్లపూడి రాజేష్,కరీం బాయి చెంచయ్య, అవధానం సుధీర్,పలుకూరు ముత్యాలయ్య,కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య, చెందేటి సుజాత,తుపాకుల కన్నమ్మ,చేవూరు చెంగయ్య, గుంటూరు లక్ష్మయ్య,బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్, మొండెం బాబు,పలువురు నాయకులు పాల్గొన్నారు.



# చెంగాళమ్మ గుడి హుండి లెక్కింపు



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటరూరల్

సూళ్లూరుపేటలో వెలిసి ఉన్న తెలుగు తమిళ ఆరాధ్య దైవం శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి పరాకామణి హుండీ లెక్కింపు గురువారం దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్, యం.సుధీర్ బాబు పర్యవేక్షణలో, సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. 102 రోజులకు గాను రూ"59,79,520/–లు నగదు, బంగారం :– 048 గ్రా, వెండి:– 069 గ్రా మరియు విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్స్ - 185 సింగపూర్ డాలర్ –15, యుఎఈ ధీరామ్స్ - 30, సౌదీ రియాల్స్ –15, సెంట్రల్ బ్యాంక్ –1/2 దినార్,నేపాల్ రూపాయి–10, ఆదాయం ఉన్నట్లు సదరు హుండీ లెక్కింపును పర్యవేక్షణలో పాల్గొన్న దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

# గూడూరులో ఎడతెరిపిలేని వర్షం

## ఉదయం నుండి సాయంత్రం వరకు వాన బీభత్సం

## గూడూరు నగరం పై తీవ్ర ప్రభావం

## రోడ్ల పై నీరు, ప్రజలకు అసౌకర్యం

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో గురువారం ఉదయం మొదలైన వర్షం సాయంత్రం వరకు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. ఒక పక్క కుండపోతగా వర్షం కురుస్తుండగా మరో పక్క రోడ్లన్నీ చిత్తడిగా మారి నీరు నిలిచిపోవడంతో జనజీవనం పై తీవ్ర ప్రభావం పడింది. వర్షం కారణంగా పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ తేమగా మారాయి. రోడ్ల పక్కన లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలో ఎక్కడికక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

**విద్యుత్ సరఫరాకు ఆటంకం :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెట్లు, కొమ్మలు విరిగిపడటం ఈదురు గాలుల కారణంగా తీగలు తెగిపోవడంతో అనేక కాలనీలు చీకట్లోనే ఉండిపోయాయి. మరమ్మతు పనులకు వర్షం ఆటంకం కలిగిస్తుండటంతో విద్యుత్ పునరుద్ధరణ ఆలస్యమైంది.

**పాఠశాలలు, కార్యాలయాలు :** ఉదయం నుంచే వర్షం కురుస్తుండటంతో పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థుల హాజరు శాతం తగ్గింది. వర్షం తీవ్రత దృష్ట్యా తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూళ్లకు పంపేందుకు భయపడ్డారు.

**రైతన్నల్లో ఆందోళన :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఈ అకాల వర్షం వ్యవసాయ పనులకు కూడా ఆటంకం కలిగిస్తోంది. వర్షం ఇలాగే కొనసాగితే చేతికొచ్చే పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు...

# కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ పెరుగుతుంది - తలపా దామోదరం రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిరూరల్



ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాల మేరకు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం పల్లంపేట గ్రామం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఓట్ చొర్ గద్దిచోడ్ కార్యక్రమానికి ప్రజల్లో విశేషమైనటువంటి స్పందన లభిస్తుందని రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన రెడ్డి, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, చరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటన

## -పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి – కర్నూలు





కర్నూలు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. తర్వాత ప్రధాని సైనిక హెలికాప్టర్‌లో శ్రీశైలం వైపు పయనమయ్యారు. ఆయనతో పాటు చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూడా హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లారు...

# జాబ్ మేళా పోస్టల్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే: విజయశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట రూరల్



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని తమ స్వగృహం నందు జాబ్ మేళా పోస్టల్ ను ఆవిష్కరించడం జరిగింది. సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపంలో ఈ నెల 22వ తేదీన ఏపీ.ఎస్.ఎస్ డి.సి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాబ్ మేళాకు సంబంధించిన వాల్పోస్టర్ను గురువారం నాయుడుపేటలో విడుదల చేశారు. 21 కంపెనీలు పాల్గొని 1000 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత ఉపయోగకరంగా వినియోగించుకుని ఉద్యోగాలను పొందాలని శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రతినిధులు పాల్గొనడం జరిగింది...

# అక్రమ మట్టి రవాణా పై మౌనం పాటిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం

- రాజకీయ నాయకుల అండ దండలతో యథేచ్ఛగా మట్టి మాఫియా ఆగడాలు
- రెవెన్యూ అధికారులుకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- తమిళనాడు రాష్ట్రాలకు తరలి వెళ్లి పోతున్న ఎర్ర బంగారం

ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం నెలవాయి గ్రామ పంచాయితీలో ఉన్న మేత, ప్రభుత్వ, భూముల్లో ఉన్న ఎర్ర బంగారాన్ని కొందరి రాజకీయ నాయకులు అండదండలుతో యథేచ్ఛగా పక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్రానికి తరలించి సొమ్ము చేసుకుంటున్న వైనం. దీని పై పలు మార్లు రెవెన్యూ అధికారులకు, పంచాయతీ అధికారులుకు, పోలీస్ శాఖకు, జిల్లా అధికారులుకు తెలియజేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలుకు దారితీస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. అవినీతి అక్రమాలకు అడ్డాగా మారి ప్రభుత్వ అధికారులు అందరూ కలిసి దోపిడీ దొంగలుతో చేతులు కలిపి సొమ్ము చేసుకోవడం అలవాటుగా మారిందని అందుకే వారి పై చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. ఇకనైనా నిద్ర మత్తును వీడి అక్రమ మట్టి తరలింపు పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోతే గ్రామస్థులు అందరం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్థులు హెచ్చరించారు. ఇళ్లకు మట్టి తీసుకురావలంటే రెవెన్యూ సిబ్బంది అనుమతి అడిగే అధికారులు, లారీలు లారీలు పక్క రాష్ట్రాలుకు తరలిస్తుంటే ఆఫీసుల్లో నిద్రపోతే ఎలా సారు అంటూ వాపోతున్నారు...

# శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి



తిరుపతి శ్రీ స్వామివారి ఆలయంలో అక్టోబరు 20న దీపావళి ఆస్థానం సందర్భంగా గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఉదయం 5 గం.లకు సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన, నివేదన, శాత్తుమొర నిర్వహించారు. తదుపరి కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా గోడలకు (లేపనం) పూశారు. అనంతరం భక్తులను ఉదయం 09.30 గంటల తర్వాత సర్వ దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, అర్చకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుంది

## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

ప్రజాభూమిబ్యూరో – నెల్లూరు



గురువారం కలెక్టరేట్లోని నెల్లూరు జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి – రసూల్, వై ఎస్ ఆర్ సి పి – వెంకట శేషయ్య, బీఎస్పీ – శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.

# కలంకారి మగ్గం ఆర్య వర్క్ పెయింటింగ్ శిక్షణ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం కేంద్రంలోని ఇసుక తాగేలి గ్రామ పంచాయితీ లో ఆర్.ఎస్.ఈ.టి.ఐ ఎస్బీ.ఆర్.పి – డి.ఆర్.డి.ఏ వారి ఆద్వర్యములో కలంకారి, మగ్గం, ఆర్య వర్క్, పెయింటింగ్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుదీర్ రెడ్డి, సతీమణి రిషితా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇసుక తాగేలి గ్రామ సమాఖ్యలలోని 35 మందిని ఒక బ్యాచ్ గా ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణా కార్యక్రమం మండలంలో రెండవది. ఈ శిక్షణా కార్యక్రమం 30 రోజుల పాటు ఉదయం 9.గం నుండి సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది. మద్యాహ్నము భోజన వసతి కూడా కల్పించి శిక్షణ ఇవ్వడం జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమంలో రిషిత మాట్లాడుతూ..మండలములో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు చేయడం చాలా మంచి పరిణామం. ఇలాంటి కార్యక్రమాలు మండలం లోని అన్ని పంచాయితీలలో ఏర్పాటు చేసి మహిళలను చైతన్య పరచాలని తెలియచేశారు. ఎమ్మెల్యే దృష్టికి ఈ శిక్షణా కార్యక్రమాలు తీసుకుని వెల్లి సుస్థిర జీవనోపాదులు ఏర్పాటు చేసుకునేందుకు ఒక స్థిర నివాసం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం.రవి మాట్లాడుతూ.. శిక్షణ అనంతరం సభ్యులకు బ్యాంకు ద్వారా రుణాలు ఏర్పాటు చేసి వారికి సుస్థిర జీవనొపాది కల్పించేందుకు కృషి చేస్తానని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు, కృష్ణ వేణి, హంస వేణి, మండల టీడీపీ నాయకులు, పున్నారవు, మండల వ్యవసాయ మార్కెటింగ్ చైర్మెన్ మహేశ్ రెడ్డి, పార్టీ నాయకులు గురవా రెడ్డి, గ్రామ సర్పంచ్, ఇతర పార్టీ నాయకులు, ఎల్.డి.ఎం.రవి, డైరెక్టర్, ఏపీఎం, సీసీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# పేటలో 2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయశ్రీ

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేట



సూళ్ళూరుపేట పట్టణంలో రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘమునకు బి.పి.యస్–2019 యల్.ఆర్.యస్–2020 గాను విడుదల చేసియున్నా 2 కోట్లు రూపాయలతో పట్టణ పరిధిలో పలు అభివృద్ధి పనులుచేయడం కోసం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పూలమాల వేసి అనంతరం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు, రెండు కోట్ల రూపాయలతో డ్రైన్లు ,రోడ్లు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్సిఎస్ చైర్మన్ ఎజి కిషోర్ ,టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్ రెడ్డి, పచ్చవ మాధవనాయుడు, అలవల శ్రీనివాసులు , మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్రాన్ని అర్థమయ్యే రీతిలో వివరించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: గురువారం మండల కేంద్రమైన పామర్రు లోని ప్రగతి విద్యాసంస్థల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు క్వాంటం కంప్యూటర్స్ పై ఏర్పాటుచేసిన ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి, సరస్వతీ దేవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు న్యూటన్ గమన సూత్రాలు వంటివి కేవలం మాటలలో చెప్పడమే కాకుండా చేతలలో అర్థమయ్యే విధంగా భౌతికంగా చూపిస్తే గుర్తుంటుందన్నారు. నిజజీవితంలో కూడా భౌతిక శాస్త్రం మనకు ఏ విధంగా అన్వయించుకోవచ్చు తెలియజేస్తే విద్యార్థుల్లో చైతన్యం నింపుతుందన్నారు. తద్వారా విద్యార్థులు రాబోయే రోజుల్లో మరిన్ని ఆవిష్కరణలకు నాంది పలుకుతారన్నారు. మనం తరగతులు నిర్వహిస్తే విద్యార్థులు బాగా అర్థం చేసుకొనగలరు అనే నమ్మకం ఉపాధ్యాయులకు ఉండాలన్నారు.ఆంగ్ల భాషలో పట్టు సంపాదిస్తే కంప్యూటర్ పాటు అన్ని రంగాలలో సామర్థ్యం పెంచుకునే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో తొలుత ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. తదుపరి ప్రధానోపాధ్యాయులకు ఓరియంటేషన్ తరగతుల నిర్వహించామన్నారు. లిటిల్ ఎక్స్పెరిమెంట్స్ పేరుతో చిన్న తరహా ప్రయోగాలతో భౌతిక శాస్త్రాన్నీ అవపోషణ పట్టి సులభంగా అర్థం చేసుకునే రీతిలో వివరిస్తున్న నిపుణులు విశ్రాంత ఉపాధ్యాయులు బి శివ నాగేశ్వరరావుతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు వారి జీవిత మార్గదర్శనం తెలియాల్సి ఉందన్నారు.అది ఒక ఉపాధ్యాయుల ద్వారానే చేతనవుతుందన్నారు. ఉపాధ్యాయులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు యోగా చేయాలన్నారు. విద్యార్థులను కూడా ఆ దిశగా దృష్టి మరల్చేలా చేయాలన్నారు. భవిష్యత్తులో డాక్టర్లకు పెట్టే ఖర్చులు తగ్గుతాయన్నారు.మొదట్లో సమాచారం సాంకేతిక పరిజ్ఞానం పై చాలామందికి అవగాహన ఉండేది కాదన్నారు. నేడు ప్రపంచమంతా దాని చుట్టూ పరిభ్రమిస్తుందన్నారు. మన చుట్టూ ఎక్కడ ఏమి జరుగుతున్నా ఆసక్తి చూపితే తెలుసుకోవచ్చన్నారు.నేడు క్వాంటం కంప్యూటింగ్ అనే కొత్త సాంకేతిక పరిశోధన వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉపాధ్యాయులందరూ క్వాంటం కంప్యూటర్ అవగాహన పెంపొందించుకొని విద్యార్థులకు వివరించి జ్ఞానవంతులను చేయాలన్నారురాష్ట్ర ముఖ్యమంత్రి అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నారన్నారు.క్వాంటం కంప్యూటర్లో తొలి నుంచే జిల్లా ముందుకు వస్తే పెద్ద స్థాయిలో భవిష్యత్తులో ఎదగగలుగుతారన్నారు శుక్రవారం నుండే ఉపాధ్యాయులందరిలో మార్పు రావాలన్నారు. ముందు నుంచి ఉన్న ఉపాధ్యాయులతో పాటు ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా చేరిన ఉపాధ్యాయులు మొదటి నుండి వారి తరగతులను నూతన విధానంలో విద్యార్థులకు తెలియజేస్తే చాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈసారి కార్యశాలలో మనకు అందుబాటులో ఉన్న వస్తువులను ఉపాధ్యాయులందరికీ అందజేస్తామని వాటితో భౌతిక శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలతో కూడిన చిన్న చిన్న నమూనా ప్రయోగాల పరికరాలుగా మలుచుకునే విధంగా తయారు చేయాలన్నారు.ప్రతి ఒక్క ఉపాధ్యా యుని వద్ద అటువంటి పరికరాల కిట్టు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఇటువంటి నూతన విధానాన్ని అవలంబిస్తే రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర తరగతిని వదులుకోకుండా ఎంతో ఆసక్తితో హాజరయ్యే పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్ర సమాచార సాంకేతిక ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి సుందర్ ఈ కార్యక్రమంలో విజయవాడ నుండి వర్చువల్ గా పాల్గొని క్వాంటం కంప్యూటింగ్ గురించి కూలంకుషంగా వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో క్వాంటం కంప్యూటింగ్ కు మంచి భవిష్యత్తు ఉందన్నారు విశ్రాంత ఉపాధ్యాయులు భౌతిక శాస్త్ర నిపుణులు బి శివ నాగేశ్వరరావు 30 రకాల ప్రయోగాత్మక పరికరాలతో భౌతిక శాస్త్రాన్ని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తరగతి గదికే పరిమితం చేయకుండా వారికి చూపించగలిగితే అర్థమవుతుందన్నారు. మనకు ఇంటిలో గాని బయట గాని ఎక్కడైనా వాడి పడేసే చిన్న చిన్న వస్తువులు కూడా ప్రయోగాత్మకంగా మలుచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సృష్టి భ్రమ తరంగాలు కాగితాల్లో చెలిరోజు విమానాలు ఎగిరే విధానము సంపీడనాలు అనురాగము అనునాదము విజయ జీవితం లో నిజజీవితంలో ఎలా ఉంటున్నాయో విసిదీకరించారు. సాంకేతిక నిపుణులు సాయిచరణ్ క్వాంటం కంప్యూటర్స్ పై ఉపాధ్యాయులకు నేరుగా సోదాహరణంగా అవగాహన కలిగించారు. ఆఫ్ కాస్ట్ సమన్వయకర్త ఎం శ్రీనివాసరావు భౌతిక శాస్త్రం, బ్లూ ప్రింట్, విశ్లేషణ తదితర అంశాలపై విశదంగా వివరించారుజిల్లా విద్యాధికారి పి వి జె రామారావు మాట్లాడుతూ జిల్లాలో మంచి విద్యా వ్యవస్థ రూపుదిద్దుకోవాలని తలంపుతో, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేకించి శిక్షణ తరగతులు స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం 10 వ తరగతిలో భౌతిక శాస్త్రంలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన 24 మంది ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. తదుపరి సాంకేతిక నిపుణులు సాయి చరణ్, దినేష్ లను జిల్లా కలెక్టర్ శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానిం చారు. తదనంతరం స్ఫూర్తిదాయకంగా తరగతులు నిర్వహించిన జిల్లా కలెక్టర్ ను జిల్లా విద్యాధికారి, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, జిల్లా విద్యాధికారి పి విజయ రామారావు, ఉప విద్యాధికారి పద్మ రాణి, ప్రగతి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ పూర్ణచంద్రరావు, వారి సతీమణి నాగమల్లేశ్వరి, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో పౌర సేవలు

### విజయవాడను ఆధునిక సాంకేతికత తో అభివృద్ధి చేస్తాం విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ: అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో పౌర సేవలు భేష్ అని, విజయవాడను ఆధునిక సాంకేతికత తో అభి వృద్ధి చేస్తాం అని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. అహ్మదాబాద్, గుజరాత్ లో అక్టోబర్ 15, 16 తేదీలలో నేషనల్ అర్బన్ కాన్క్లేవ్ అండ్ మెయ రల్ సుమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లా డుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా అహ్మదాబాద్ మున్సిప ల్ కార్పొరేషన్ వారు నిర్వహించిన నేషనల్ అర్బన్ కాన్క్లేవ్ అండ్ మెయరల్ సుమ్మిట్- అక్టోబర్ 15, 16 తేదీలలో తాజ్ స్కైలాడ్, అహ్మదాబాద్ లో జరిగిందని, అందులో భాగంగా "షేపింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ సిటీస్" అనే సదస్సు నిర్వహించారని అన్నారు. ఈ సదస్సులో 110 కి పైగా నగరాల నుండి మేయర్లు, నాయకులు పాల్గొన్నారని, ఈ రెండు రోజుల్లో నగరానికి అవసరమయ్యే ఆధునిక సాంకేతికత కూడిన అభివృద్ధిని వారు తెలుసుకున్నారు అని తెలిపారు. అందులో భాగంగా సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, అహ్మదాబాద్ బి ఆర్ టి ఎస్ మరియు మెట్రో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నగర పౌరులకు సేవలందించడం వంటివి తెలిపారు అన్నారు. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి వేస్ట్ ఎనర్జీ ప్లాంట్, నర్సాపూర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను క్షేత్రస్థాయిలో చూపించి అందులో వారు చేసిన అభివృద్ధిని తెలిపారు అన్నారు. మాహా నగరంగా మారుతున్న విజయవాడకు ఇవి ఎంతో అవసరమని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రివర్ ఫ్రంట్, ఆధునిక సాంకేతికతతో కూడిన పౌర సేవలు విజయవాడను అభివృద్ధి పథం లో నడుపుతుందని తెలిపారు.

# పేదవానికి ఉచిత వైద్యం,ఉచిత వైద్య విద్య అందించాలని ఉద్దేశం వైయస్ జగన్మోహన్ రెడ్డి ది

**-ఉచిత వైద్యాన్ని పేద ప్రజలకు దూరం చేస్తూ, వైద్య విద్యను ధనవంతులకు మాత్రమే దగ్గరికి చేసే కుతంత్రాల కూటమి ప్రభుత్వ నాయకుడు చంద్రబాబు నాయుడు**

**-పేదింటి బిడ్డలను డాక్టర్లు చేయాలనే తపన వైయస్ జగన్మోహన్ రెడ్డి ది అని చెప్పిన ఎంపి అవినాష్ రెడ్డి**



ప్రజాభూమి,పులివెందుల

పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తూ, ఉచిత వైద్య విద్య ద్వారా పేదింటి బిడ్డలను డాక్టర్లు చేసి ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయాలనుకునే సంకల్పానికి నడుం బిగించిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ఆంధ్ర ప్రదేశ్ ను అనారోగ్య ఆంధ్రప్రదేశ్ గా చేయాలను కునే సంకల్పానికి నడుం బిగించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం పులి వెందుల పట్టణంలోని భాకరాపురంలోని వైయ స్సార్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన గ్రామ వార్డు కమిటీల సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇంచార్జ్ వైయస్ మదన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి,వజ్ర భాస్కర్ రెడ్డి, పులివెందు ల మున్సిపాలిటీ అదనపు ఇన్చార్జిగా నియమితు లైన దుష్యంత్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్య రంగాన్ని చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది అన్నారు. 5 ఏళ్ల వైకాపా పాలనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య రంగాన్ని సువర్ణ అధ్యాయంగా మారిస్తే,చంద్రబాబు ఆ కార్యక్రమాలను నీరుగారు స్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తున్నారు. ప్రతి జిల్లాకు ఒక బోధనాసుపత్రి ఉండాలన్న సంకల్పంతో తెచ్చిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ, తన బినామీలకు, తన అనుయాము లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వైకాపా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రజావైద్యం ప్రజల హక్కు. ప్రజల ఆస్తులు ఎప్పటికీ ప్రజలకే చెందాలి అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలే జీలను ప్రైవేటుపరం చేయకూడదని వైద్యం తమ ప్రాథమిక హక్కు అని రాష్ట్రమంతా ప్రజలు కదంతొక్కుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి 26 జిల్లాలకు 29 మెడికల్ కాలేజీలను నిర్మించి ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్యాంధ్రప్ర దేశ్ గా చేయాలనుకునే సంకల్పానికి నడుం బిగించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు వాటిని తుంగలో తొక్కాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్త లు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు



# ప్రధాని మోదీ సభలో అనంత జిల్లా టిడిపి నేతలు



ప్రజాభూమి, అనంతపురము

కర్నూలు జిల్లాలో గురువారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ కార్యక్రమంలో అనంతపురం జిల్లా టిడిపి నేతలు పాల్గొన్నారు. అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఉమ్మడి జిల్లాల శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఆర్య కటిక ఆర్య సూర్యవంశం కార్పొరేషన్ చైర్మన్ హరికృష్ణ, సీనియర్ నాయకుడు రాయల మురళి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వెంకటప్ప, డిఆర్ఓ సిసి మెంబర్ ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

# ఉప్పరపల్లిలో వైకాపా జెండాను ఆవిష్కరించిన ఇన్చార్జి దీపిక



ప్రజాభూమి, లేపాక్షి :

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపిక వైకాపా జెండాను ఆవిష్కరించారు. గురువారం మండల వైకాపా కన్వీనర్ ని సార్ అహ్మద్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దీపిక గ్రామంలో వీధి వీధినా తిరిగారు. అనంతరం జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ, ఉప్పర పల్లి గ్రామంలో పార్టీ ఆవిర్భావం నుండి వైకాపా జెండా మొట్టమొదటిసారి ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఉప్పరపల్లిలో దీపిక ఆధ్వర్యంలో జెండా స్తంభాన్ని ఏర్పాటు చేసి వైకాపా జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చెప్పి దాని ఊసే లేదన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పి ఆ పథకాన్ని గాలికి వదిలేసారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంగా రాబోయే ఎన్నికల్లో కృషిచేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని దీపిక పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు


# ఘాట్లను పరిశుభ్రంగా ఉంచండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ఘాట్లను పరిశుభ్రంగా ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమి ఘాట్, కామకోటి నగర్, తుళ్లూరు వారి వీధి, మాధవ శర్మ వీధి, క్వారీ రోడ్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, సితారా సెంటర్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఘాట్ల పైన పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, రానున్న భవాని దీక్ష విరమణ కోసం వచ్చే భక్తులకు, ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కన్వేయర్ బెల్ట్ ను పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకురావాలని, అవసరమైన చోట మరొక కన్వీర్ బెల్ట్ ను ఏర్పాటు చేసేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునమిఘాట్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లో జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిగా పూర్తిచేసి అక్కడున్న నిర్మాణ వ్యర్థాలను ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. తదుపరి వన్ టౌన్ గాంధీజీ మహిళా కళాశాల వద్ద అన్న క్యాంటీన్ ను పరిశీలించి, అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, వారికి కల్పించిన సౌకర్యాలు ఎటువంటి అంతరాయం ఉండరాదని, ఏవైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే పూర్తి స్థాయిలో వాటిని మరమతులు చేసి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, త్రాగునీటి సరఫరా వాడుకనీటి సరఫరాలో ఏమాత్రం అంతరాయం రాకూడదని, అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజల అభిప్రాయం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఏవైనా ఇబ్బందులు ఉన్నచో వెంటనే పరిష్కరించాలని, ప్రతిరోజు అధికారులు తమ తమ అన్న క్యాంటీన్ ను పరిశీలించి ప్రజల వద్ద అభిప్రాయాలు సేకరిస్తుండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన పదవి బాధ్యతలు చేపట్టిన పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్



ప్రజాభూమి, ఒంటిమిట్ట:

సిద్ధవటం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ తెలిపారు పోరుమామిళ్ల, మండలం లోని తిమ్మారెడ్డి గ్రామ పంచాయతీ సెక్రెటరీ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ బదిలీపై మండలంలోనిమాచుపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీగా గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు సమస్యలు తలెత్తకుండా గ్రామ సర్పంచ్ మల్లు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కారం చేస్తామని గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని పర్యావరణాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# అంధులకు, మానసిక వికలాంగులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామానికి చెందిన యుగంధర్ నాయుడు 30వ జన్మదిన వేడుకలను పులివెందుల యూట్యూబ్ హరి ఛానల్ వారు రైతుబిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, చిక్కని హరి, మురళి స్వామి ల ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా యుగంధర్ నాయుడు జన్మదిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం లింగాల మండలం ,లింగాల గ్రామ సమీపంలో ఉన్న దీనబంధు ఆశ్రమంలో, 55 మందికి, కడప ఆశ్రమంలో 105 మందికి, మాంసాహారం తో కూడిన ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు యుగంధర్ రెడ్డిని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని దీవించారు.



# దారిద్ర్య నిర్మూలన.. సమానత కోసం ప్రపంచ పిలుపు

ప్రజాభూమి తొండూరు:

ప్రతి సంవత్సరం అక్టోబర్ 17న అంతర్జాతీయ దారిద్య్ర నిర్మూలన దినోత్సవంను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. పేదరికం కేవలం ఆర్థిక లోపం కాదు; అది మానవ గౌరవానికి, సమాన అవకాశాలకు ఎదురయ్యే ప్రధాన అడ్డంకి. ఈ దినం మనందరికీ గుర్తు చేస్తుంది సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ ఆ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.భారత దేశం గత సంవత్సరాల్లో పేదరికం తగ్గించడంలో పురోగతి సాధించినప్పటికీ, ఇంకా లక్షలాది మంది ప్రాథమిక అవసరాల కోసం పోరాడుతున్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే పేదరికం నిజంగా తగ్గుతుంది.దారిద్య్ర నిర్మూలన అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యము కూడా. మన సహకారం, మన దయ, మన చిత్తశుద్ధి ఇవే పేదరికరహిత ప్రపంచానికి బాటలు వేయగల శక్తులు.



# బాధితుల పట్ల మానవత్వం చూపించాలి : ఎమ్మెల్యే గిడ్డి

ప్రజా భూమి ప్రతినిధి–అయినవిల్లి



వివిధ రోగాలతో బాధపడుతున్న బాధితులు పట్ల మానవత్వం చూపాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. ఎనిమిది మండలంలోని ఐదు లంక గ్రామంలో గురువారం కూటమి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రిలీఫ్ ఫండ్ లో మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే చిట్టిబాబు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ పి.గన్నవరం పార్టీ కార్యాలయానికి బాధితులు హాస్పటల్ నుంచి తీసుకున్న బిల్లులను నేరుగా తీసుకు రావడం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆయా బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలలో ఆయా గ్రామానికి సంబంధించిన కూటమి నాయకులను కలుపుకుని తీసుకురావాలని బాధితులకు చెప్పడం జరుగుతుందని వివరించారు. అందుకనే కూటమి ప్రభుత్వానికి ఆదరణ పెరిగిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు మనం చేయకూడదని నాయకులకు వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లో మాట తాను తుచా తప్పకుండా పాటిస్తున్నానని తెలిపారు.శత్రువునైనా సరే మనదగ్గరకు చేరేటట్టు చేసుకోవాలని తెలిపారు. ఈ విధానాన్ని పాటించాలనే ఉద్దేశంతోటే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దయచేసి అందరూ సహకరించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. అయితే అభివృద్ధి కార్యక్రమాలు వచ్చేటప్పటికి నియోజకవర్గానికి, మరో నియోజకవర్గానికి తేడా ఉంటుందని చెప్పారు. అమలాపురం ఎంపీ పార్లమెంటరీ లో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయన్నారు.ఏడు అసెంబ్లీలో 90 శాతం రోడ్లు పూర్తి చేసిన ఘనత పి.గన్నవరం నియోజకవర్గానికే దక్కిందన్నారు.మీకు ఎవరు సహకరిస్తున్నారు మాకు కూడా క్లూ ఇవ్వండి మేము కూడా ఫాలో అవుతామని అసెంబ్లీ సమావేశాల్లో సీనియర్లైన అమలాపురం, మండపేట ఎమ్మెల్యేలు తనను అడగడం జరిగిందని వాపోయారు.అయితే చిన్న నవ్వు నవ్వి ఊరుకున్నానని తెలిపారు. గతంలో పి. గన్నవరం పార్టీ కార్యాలయంలోనే బాధితులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఒకేచోట కేంద్రీకృతం కాకుండా అయినవిల్లి ,మామిడి కుదురు, అంబాజీపేట, పి.గన్నవరం మండలాల బాధితులు ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయం తెలుసుకుని ఆయా మండలాల్లోనే ఆయా బాధితులకు కూటమి నాయకులు ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో ఆసుపత్రుల్లో బాధితులకు సుమారు రూ. ఐదు కోట్లు చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మానవత దృక్పథంతో సర్వీస్ చేస్తున్నానన్నారు.ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఎవరికీ కష్టమొచ్చినా నేను ముందు ఉంటానన్నార మండలంలో తొమ్మిది మందికి ఆసుపత్రి బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.3,54000ల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబాజీపేట ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మద్దా చంటి బాబు,కళేపల్లి సుబ్బరాజు ,పెంద్ర రమేష్, సలాది బుచ్చిరాజు, బిక్కిన బాబి, కాకర శ్రీనివాస్, వారజయ సావిత్రి లక్ష్మీనరసింహారామ్, వర్రే శ్రీనివాస్ , సలాది పుల్లయ్య నాయుడు, కుప్పాల రాంబాబు, మట్టపర్తి రాజేశ్వరరావు,మోత సత్తిబాబు, వీళ్ళ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు కొనసాగుతున్న చెత్తపై పోరుబాట రిలే నిరాహార దీక్షలు




ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం రూరల్ బండారులంక గ్రామంలో చెత్త ను తరలించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం రెండవ రోజుకు చేరింది.నిన్న గ్రామ పెద్దల సమక్షంలో మొదలైన రిలేనిరాహార దీక్షలు గురువారం పంచాయతీ ఒకటవ వార్డు మెంబర్ ఆధ్వర్యంలో వార్డ్ ప్రజలు దీక్ష లో పాల్గొన్నారు. అదేవిదంగా రోజూ 1 వ వార్డు నుండి 16 వ వార్డు వరకూ ఒక్కక్క వార్డు ప్రజలు ఒక్కో రోజు చొప్పున దీక్ష లో పాల్గొననున్నారు.అమలాపురం రూరల్ మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు, సాకూరు సర్పంచ్ గుత్తుల చిరంజీవి, మాజీ ఎంపిపి ఊటుకూరు సుబ్రహ్మణ్యం తదితరులు గురువారం దీక్ష శిభిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

### 190 రూపాయలకు దొరికే మద్యం...

# బండారు వారి బెల్ట్ షాప్‌లో 230 రూపాయలు

- ప్రస్తుతం రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతుంది
- కొత్తపేట నియోజకవర్గం బెల్ట్ షాపుల్లో అమ్మే బాటిల్ పై వీళ్ళ అవినీతి గుర్రంలా పరిగెత్తాలని గుర్రపు బొమ్మ వేసి అమ్ముతున్నారు
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, అలాగే రాష్ట్ర కార్యదర్శులు కర్రీ పాపారాయుడు, చింతల పాటి శ్రీనివాస రాజు, పాటి శివ కుమార్, చెల్లుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో జగ్గిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతుందని, ఆ కల్తీ మద్యం తాగి ప్రజలు ప్రాణాలు పోతున్నాయని అలాగే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న మహిళల మాంగల్యాలతో చంద్రబాబు నాయుడు ఆడుకుంటున్నారని ఆయన అన్నారు. అలాగే కొత్తపేట నియోజకవర్గంలో బయట గవర్నమెంట్ షాపులో 190 రూపాయలకు దొరికే మద్యం బండారు వారి బెల్ట్ షాప్ లో 230 రూపాయల అమ్ముతున్నారని, మా నియోజకవర్గంలో యూరియా దొరకదు గానీ కల్తీ మద్యం మాత్రం పుష్కలంగా దొరుకుతుంది అన్నారు. లై డిటెక్టర్ టెస్ట్‌కి జోగి రమేష్ సిద్ధం చంద్రబాబు, లోకేష్ మీరు సిద్ధమా అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మోడరన్ యు.ఎస్.ఎఫ్. హ్యూమానిటీ క్లబ్ బ్రోచర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.





మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు ఆధ్వర్యంలో త్వరలో కార్యరూపం దాల్చనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ లోగోను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి, జి. వి. రావు హ్యూమానిటీ క్లబ్ విధివిధానాలు వివరించారు. అన్నార్థులకు మోడరన్ ఫ్యామిలీ సహకారంతో ఆహారాన్ని అందజేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు రావు వివరించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ... మోడరన్ ఫౌండేషన్ కి అనుబంధంగా యూనివర్సల్ సింగల్ ఫ్యామిలీ అనే భావనతో మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి శ్రీకారం చుట్టామని రావు పేర్కొన్నారు. మోడరన్ పూర్వ విద్యార్థులు,ప్రస్తుత విద్యార్థులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, సన్నిహితుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. ఆకలితో అలమటించే వారికి ఆహారాన్ని అందజేయడమే హ్యూమానిటీ క్లబ్ లక్ష్యమని తెలిపారు. నేటికీ ప్రపంచవ్యాప్తంగా 68 కోట్ల మంది పస్తులు ఉంటున్నారని రావు ఆవేదన వ్యక్తం చేశారు. 127 దేశాల ఆకలి సూచి పరిగణన లోకి తీసుకుంటే మన దేశం కూడా 105వ స్థానంలో ఉండటం బాధాకరమైన విషయం అన్నారు. తన వంతు బాధ్యతగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ప్రారంభించాలని ఆలోచన వచ్చిందని పేర్కొన్నారు.2028 సంవత్సరం నాటికీ పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమం కార్యరూపం దాల్చే అవకాశం ఉందన్నారు. కార్యాచరణలో భాగంగా 30 మంది ఫ్యామిలీలు ఒక యూనిట్‌గా, పది యూనిట్లు ఒక డివిజన్‌గా, పది డివిజన్‌లు ఒక జోన్‌గా, పది జోన్లు ఒక రీజియన్‌గా, అలాగే పది రీజియన్లు స్టేట్ వింగ్‌గా రూపొందించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ హ్యూమానిటీ క్లబ్ ద్వారా రోజుకు పదివేల మంది అన్నార్థులకు ఆకలి తీర్చడం సంకల్పంగా పెట్టుకున్నామన్నారు.హ్యూమానిటీ క్లబ్ సభ్యులు ఎటువంటి సభ్యత రుసుము చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు. కేవలం తమ పరిధిలో ఆకలిగా ఉన్న వారిని గుర్తించి వారికి ఆహారాన్ని అందజేయటమే వారి విధి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం 2028 నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుందని రావు తన మనసులో మాట వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమానికి మోడరన్ విద్యాసంస్థల తో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం రావు చేపట్టనున్న హ్యూమానిటేరి యన్ క్లబ్బు ప్రతిపాదనను కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అభినందించారు .భవిష్యత్తులో ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం కావాలని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జి. వి.రావు పలువురికి ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు.

# వాడపల్లి దివ్య క్షేత్రం కొత్తపేట నియోజకవర్గంలో ఉండడం మనందరికీ గర్వకారణం

- తిరుమల తరహాలో వాడపల్లి బ్రహ్మోత్సవాలు.
- వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి.
- బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- కళ్యాణం లడ్డూను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – వాడపల్లి దివ్య క్షేత్రం కొత్తపేట నియోజకవర్గంలో ఉండడం మనందరికీ గర్వకారణం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. తిరుమల తరహాలోనే వాడపల్లి బ్రహ్మోత్సవాలు, వాహన సేవలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆయనకు మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన తిరుప్పావడ సేవలో పాల్గొన్నారు. తిరుమలలో ప్రతి గురువారం నిర్వహించే ఈ సేవ అత్యంత పుణ్యఫల ప్రదాయికమైనదిగా శాస్త్రాలు చెబుతున్నాయని, స్వామివారిని శాంతి స్వరూపంగా ఈ సేవలో కొలుస్తారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఆయన లక్ష తులసి పూజ, ప్రధాన హోమాలు, దిగ్దేవతా బలిహరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవస్థానం నూతనంగా తీసుకువచ్చిన కళ్యాణం లడ్డూను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. రూ.100 విలువతో 450 గ్రాముల బరువుతో ఈ మహా లడ్డు నేటి నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రసాద్ స్కీం, ఓఎన్జిసి, రుడా మొదలైన వాటి నుంచి నిధులు సేకరించి వాడపల్లిని ఒక గొప్ప దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తిరుమల తరహాలోనే వాడపల్లిలో అన్ని రకాల వాహన సేవలతో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని 90 టాయిలెట్లు ఏర్పాటు, పార్కింగ్ సౌకర్యం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శానిటేషన్ ఏ ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామన్నారు. మరీ ముఖ్యంగా తాగునీరు, అన్న ప్రసాదం ఏర్పాట్లు జరిగాయన్నారు. స్వామివారి దర్శనానికి గతంలో గంటలు కొద్దీ సమయం పట్టిదని ప్రస్తుతం ఒక గంట వ్యవధిలోనే అన్ని రకాల దర్శనాలు పూర్తయ్యేలా చూస్తున్నామన్నారు. ఈ ఆలయ అభివృద్ధిని మొదటి ప్రాధాన్యతగా భావిస్తున్నామన్నారు.

### చిరంజీవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఆడపిల్లలకు బాక్సింగ్‌లో ఉచిత శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి–తాళ్లపూడి

విద్యార్థిని విద్యార్థులకు బాక్సింగ్, రజలింగ్, జూడో, సైక్లింగ్, సైకిల్ పోలో, ఆడ పిల్లల ఆత్మ రక్షణ మొదలగు అంశాల పట్ల శిక్షణ మరియు క్రీడలలో ప్రోత్సహించటం అవసరమని, రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అల్ ఇండియా మెగాస్టార్ చిరంజీవి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ పి. రుక్మకరరావు తెలిపారు. ఆయన తాళ్లపూడి మండలంలోని జనసైనికులు కోరిక మేరకు తాళ్లపూడి, వేగేశ్వరపురం హై స్కూల్స్ కు వెళ్లి తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తాను అని తెలియజేశారు. స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు వివిధ క్రీడలలో ఉచిత శిక్షణ కోసం ప్రయత్నిస్తా నాని ఆయన అన్నారు. తాళ్లపూడి మండల జనసేన ప్రధాన కార్యదర్శి, కె.ఎస్.ఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థి అయిన దూసనపూడి రామాంజనేయులు, తాళ్లపూడి జనసేన తరుపున ఐతం మణికంఠ విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం లో పాల్గొన్నారు. స్కూల్ వాతావరణాన్ని పరిశీలించిన అనంతరం సంస్థ ప్రతినిధి తమ్మిరెడ్డి శివశంకర్ రావు తో చర్చించి ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో వేగేశ్వపురం హైస్కూల్ ఎచ్.ఎం.బాలామణి, తాళ్లపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మీ ఇతర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# గజవాహనంపై ఊరేగిన శ్రీవారు

### ఉదయం తిరుప్పావడ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజయిన గురువారం స్వామి వారి గజ వాహనంపై ఊరేగారు. ఉదయం విష్వక్సేన పూజతో అర్చకులు కార్యక్రమాలను మొదలుపెట్టారు. అనంతరం పుణ్యాహవచనము, అష్టకళశారాధన, స్నపనము, లక్ష తులసి పూజ నిర్వహించారు. ప్రతి గురువారం తిరుమలలో జరిపే తిరుప్పావడ సేవను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ప్రధాన హోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ జరిపారు. తిరుప్పావడ సేవ, లక్ష తులసి పూజ తదితర పూజా కార్యక్రమాల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. తిరుమల తరహాలో వాడపల్లిలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం స్వస్తి వచనము, ప్రధానహోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ జరిపారు. వాహన సేవల్లో భాగంగా రాజాధి రాజ అలంకరణలో స్వామివారు గజ వాహనంపై అంగరంగ వైభవంగా తిరుమాడ వీధుల్లో ఊరేగారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు గజవాహనాన్ని మోసారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భీమరాజుకు డాక్టరేట్

ప్రజా భూమి ప్రతినిధి–అయినవిల్లి



అయినవిల్లి మండలంలోని నేదునూరు అశోక్ నగర్ గ్రామానికి చెందిన యువకుడు అంబటి భీమరాజు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. భారతదేశంలో అత్యున్నత విశ్వ విద్యాలయాలలో ఒక టి అయిన గుజరాత్ లోని సూరత్ లో గల సర్ధార్ వల్లభాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ నుండి పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తులపై పరిశోధన చేసి డాక్టర్ భీమ్ సింగ్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు.భీమరాజు గత ఐదు సంవత్సరాల నుంచి సమగ్రమైన విషయాలు అవగాహన చేసుకుని అనేక పరిశోధనలు చేసి అనేక విషయాలు సేకరించి విజయం సాధించారు. ఈ సందర్భంగా సర్ధార్ వల్లభాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి డాక్టర్ భీమ్ సింగ్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టాను పొందినట్లు పేర్కొన్నా రు.అంబటి సత్యనారాయణ శశిరేఖ దంపతుల కుటుంబం పేద కుటుంబం.పెద్ద కుమారుడైన భీమరాజు పొలాల మధ్యలో నివసిస్తూ15 సంవత్సరాల క్రితం స్కూల్ కి రావాలంటే మోకాళ్ళ లోతు బురదలో నడిచి రావాలి. విద్యుత్ సౌకర్యం లేదు..అమ్మా, నాన్న నిరక్షరాసులు. వ్యవసాయ కూలీలు.భీమరాజు పదవ తరగతి చదవడమే గగనం.కానీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అమ్మా, నాన్నలకు పొలం పనులు,పశుపోషణలో సహకరిస్తూ మెరిట్ లో పాస్ పాస్ అవుతూ, అమ్మా, నాన్న ల కష్టార్జితం , ప్రభుత్వ సహకారంతో ఇంటర్, బి. టెక్, ఎం. టెక్ పూర్తి చేసి... చదువుతూనే తన ఉన్నత చదువుల కోసం సంపాదిస్తూ..చదువుకుంటున్న సమ యంలోనే యువత సభ్యునిగా గ్రామంలో స్వచ్ఛంద సేవ చేస్తూ..భారతదేశంలో అత్యున్నత విశ్వ విద్యాలయాలలో ఒకటి అయిన గుజరాత్ లోని సూరత్ లో గల సర్ధార్ వల్లభాయ్ నేష నల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి లపై పరిశోధన చేసి డాక్టర్ డాక్టర్ భీమ్ సింగ్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు భీమ రాజు. క్రమశిక్షణతో కష్టపడితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని ఎందరో నిరూపించారు..ఆ కోవకే చెందిన భీమరాజు మారారు.డాక్టరేట్ పట్టా పొందిన నేదునూరు అశోక్ నగర్ యువకుడిని విద్యావంతులు,గ్రామస్తులు, మండల ప్రజలు అభినందించారు.

ప్రజాభూమి

# జనరల్ 14

శుక్రవారం 17, అక్టోబర్ 2025

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు

ప్రజాభూమిప్రతినిధి - ఏలూరు




ఏలూరు నగరంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై జూట్ మిల్ సెంటర్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిఎస్టి జాయింట్ కమిషనర్ నాగార్జునరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన జిఎస్టి సంస్కరణల వల్ల ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి కరీం మాట్లాడుతూ జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని ప్రాంతాల్లో సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆటోమొబైల్స్ యూనియన్ నాయకులు సోమేశ్వరరావు మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు వల్ల వాహన కొనుగోలుదారులకు ఎన్నో లాభాలు ఏర్పడుతున్నాయని ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తో పాటు ఆటో యూనియన్ అధ్యక్షులు లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో మరమ్మతులు ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలి

- నిర్దేశించిన లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు, పూర్తిచేస్తే అభినందనలు
- కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

జిల్లాలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టవలసిన టాయిలెట్స్ నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ/వార్డ్ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులు, టాయిలెట్లు, త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి., గురుకుల వసతి గృహాలలో త్రాగునీటిని పరీక్షించి, కలుషిత నీరు సరఫరా అయ్యేచోట ఆర్.ఓ., ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని, మంజూరైన టాయిలెట్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 52 ప్రభుత్వ వసతి గృహాలకు మరమ్మత్తు పనులు చేపట్టేందువుకు 5.73 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వాటిని కూడా నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. పూర్తిచేసిన పనులకు సంబందించిన బిల్లులను చెల్లింపుల కోసం ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. సచివాలయాల వద్ద నిర్మించే కమ్యూనిటీ టాయిలెట్ కాంప్లెక్స్ లను వెంటనే పూర్తిచేయాలన్నారు. వసతి గృహాలలో దోమల సమస్య పరిష్కారానికి దోమతెరలు అందించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల భద్రతకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ, వాటిని దగ్గరలోని పోలీస్ స్టేషన్ లలో పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో 390 టాయిలెట్లు మంజూరు కాగా, వాటిలో 313 టాయిలెట్లు పూర్తిచేశారని, మిగిలినవి ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన ద్వారకా తిరుమలలో పారిశుద్ధ్య పరిస్థితులు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ద్వారకాతిరుమల గ్రామంలో పర్యాటకుల ఉపయోగార్థం పబ్లిక్ ప్రదేశాలలో అవసరమైన టాయిలెట్ల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన అధికారులను అభినందిస్తానని, అదే సమయంలో లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా నిర్దేశించిన సమయంలో లక్ష్యాలను పూర్తిచేసిన భీమడోలు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ ని కలెక్టర్ అభినందించారు. ఈసమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాథబాబు, ఐసిడిఎస్ పీడీ శారద, సిపిఓ వాసుదేవరావు, సమగ్రశిక్ష ఏపిసి పంకజ్ కుమార్, పర్యాటకా భివృద్ధి అధికారి పట్టాభి రామయ్య, వివిధ శాఖ అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో రోడ్లు సైతం ఆక్రమణ

**ప్లానింగ్ అనుమతులకు విరుద్ధంగా కట్టడాలు కడుతున్నారు**



ప్రజాభూమి ప్రతినిధి - జంగారెడ్డిగూడెం

మున్సిపాలిటీలో ఆక్రమణలకు అడ్డాగా మారడం మామూలే కానీ ఇక్కడ రోడ్డుపైనే డ్రైన్ కట్టడం, రోడ్డు మధ్యకి ర్యాంపు తయారు చేయడం జరుగుతున్నది స్పందించవలసిన అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉంటే ఉన్నారా లేరా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు అని పలువురు నుండి విమర్శలు వస్తున్నాయి అదే విధంగా ఆ అపార్ట్మెంట్ కన్స్ట్రక్షన్ అనుముతులకు విరుద్ధంగా కడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ మున్సిపల్ కమిషనర్ కానీ అటువైపే కన్నెత్తి చూడట్లేదు ఎందుకని అనేది తెలియని సమాచారం ఆ అపార్ట్మెంట్‌కి సెట్ బ్యాక్ ఇవ్వకపోయినా అనుమతిచ్చారు మరియు ఫైర్ ఎగ్జిట్ కూడా లేకపోవడం విడ్డూరం అసలు అగ్గిపెట్టెల్లాగా ఇలా కట్టడం ప్రజలు ధనము ఖర్చు పెట్టుకుని అపార్ట్మెంట్లు కోనుకుంటే ఏదైనా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ తిరగడానికి సరైన సదుపాయం లేకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడతమే అని పలువురు విమర్శిస్తున్నారు ఇలా రూల్స్ కి వ్యతిరేకంగా కట్టడాలు కడుతున్న సంబంధిత అధికారులు చర్యలు చేపకట్టపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నది యజమానులు ఆదాయం కోసం చూసుకుంటే కొనుక్కనే వారు ఎంత ఇబ్బందులు పడతారో అనే ప్రశ్న ప్రశ్న గానే ఉంటుందా ఈ విధంగా గతంలో కూడా అదే బిల్డర్ హౌస్ ప్లాన్ తీసుకుని ఎనిమిది కన్స్ట్రక్షన్ లో కమర్షియల్ షాపులు కట్టడం దానిమీద మున్సిపల్ అధికారులు చార్ట్ షీట్ వెయ్యడం జరిగినది అయినా కూడా ఆ బిల్డర్ తీరు మారలేదు ఎందుకని బిల్డర్ కి మున్సిపల్ అధికారికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అని ప్రజల విమర్శలు వస్తున్నాయి అంతే కాకుండా పలు అనుమానాలు వస్తున్నాయి ఏమిటంటే ఆ బిల్డర్ కి టౌన్ ప్లానింగ్ అధికారులకు మున్సిపల్ కమిషనర్ కు ఏమైనా అనుబంధాలు ఉన్నాయా అనే అనుమానాలు తావు తీస్తున్నాయి ఇప్పటికైనా చర్యలు చేపడుతారో లేక నామం మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తారో వేచి చూడాలి

## ఏపీలో చికెన్ వ్యాపారులకు అలర్ట్.. కొత్త విధానం తీసుకొచ్చిన ప్రభుత్వం

- ఏపీలో చికెన్ దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి
- ప్రజలకు నాణ్యమైన చికెన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- పౌల్ట్రీ నుంచి దుకాణం వరకు కోళ్ల సరఫరాపై పర్యవేక్షణ



ప్రజాభూమి - ఏలూరు జిల్లా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో చికెన్ వ్యాపారంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన మాంసాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా చికెన్ దుకాణాలకు లైసెన్సింగ్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనతో అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని భావిస్తోంది. ఈ నూతన విధానం ద్వారా కోళ్ల సరఫరా వ్యవస్థను పూర్తిగా ప్రభుత్వ పర్యవేక్షణలోకి తీసుకురానున్నారు. ఏ పౌల్ట్రీ ఫారం నుంచి ఎన్ని కోళ్లు ఏ దుకాణానికి వెళున్నాయి, రోజువారీ అమ్మకాల వివరాలు.. వంటి సమాచారాన్ని పక్కాగా నమోదు చేయనున్నారు. దీనివల్ల కోళ్ల ఉత్పత్తి నుంచి వినియోగదారుడికి చేరే వరకు ప్రతి దశను ట్రాక్ చేయడం సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా, ఆరోగ్యానికి హాని కలిగించే స్టెరాయిడ్లు వాడి పెంచిన కోళ్ల విక్రయాలను పూర్తిగా నియంత్రించడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. గుర్తింపు పొందిన, లైసెన్స్ ఉన్న దుకాణాల నుంచే హోటళ్లు, రెస్టారెంట్లు మాంసం కొనుగోలు చేసేలా ప్రోత్సహించనున్నారు. అదే సమయంలో, చికెన్ దుకాణాల నుంచి వ్యర్థాలను అక్రమంగా సేకరించి చేపల మేతగా వాడుతున్న మాఫియా కార్యకలాపాలను కూడా ఈ విధానం ద్వారా అరికట్టవచ్చని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని చికెన్ దుకాణాలు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. త్వరలోనే ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి తెలుస్తోంది.

## పోలవరం ముంపు.. గందరగోళంలో కుక్కునూరు మండలం

ప్రజాభూమి ప్రతినిధి - కుకునూరు



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురి అవే కుక్కునూరు మండలం 41.15 కాంటూరు లెవెల్ లో 8 గ్రామాలు మాత్రమే ఉండటం మిగతా గ్రామాల ప్రజల భవిష్యత్ గందరగోళంగా మారింది పోలవరం ముంపు ఎనిమిది గ్రామాలు మాత్రమే మునుగుతాయంటూ ప్యాకేజీలు ఇస్తున్నారు. ఈ 8 గ్రామాలు మునిగిన మిగతా గ్రామాలు పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా ఉన్నది ఒక కుక్కునూరు గ్రామాన్ని తీసుకుంటే ఈ ఒక్క గ్రామాన్ని నాలుగు భాగాలుగా విభజించారు అవి కుక్కునూరు ఏ కుక్కునూరు బి కుక్కునూరు సి కుకునూర్ డి బ్లాకులుగా విభజించారు 41.15 కాంటూర్ లెవల్లో ఒక కుక్కునూరు ఏ బ్లాక్ మాత్రమే ముంపుకు గురి అవుతుందని ప్యాకేజీలు ఇచ్చారు 2022 వ సంవత్సరంలో వచ్చిన వరదలకు ఏ బ్లాక్ కంటే బిసి డి బ్లాక్ లో కూడా ముంపుకి పూర్తిగా గురయ్యాయి అదే తరహాలో కౌండిన్య ముక్తి మాధవరం ఏలేరు బెస్తగూడెం దాచారం ఉప్పర మద్దిగట్ల అలా చెప్పకుంటే అన్ని గ్రామాల పరిస్థితి ముంపులో ఉన్నవి ఈ మిగతా అన్ని గ్రామాలను 45 కాంటూర్ లెవెల్‌లో చేర్చడంతో ఈ గ్రామాల ప్రజలు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది ఎందుకంటే మిగతా గ్రామాల అందరికీ ఉపాధి వ్యవసాయం పైన ఆధారపడి ఉండాల్సిందే వ్యవసాయం ఉంటేనే మిగతా గ్రామాల అందరికీ జీవన భృతి రైతు వ్యవసాయం చేస్తేనే కూలీలకు సైతం ఉపాధి ఉంటుంది కానీ 41.15 కాంటూరు లెవెల్ లో ఈ ఎనిమిది గ్రామాలు ముంపుకు గురవుతాయి దీనితో మిగతా గ్రామాలు అందరి యొక్క పంట పొలాలు పూర్తిగా పోలవరం ముంపు ప్రాంతంలోనే ఉంటాయి ఈ గ్రామాలతో పాటు ఆ పొలాలు మునిగిపోయినప్పుడు మిగిలిన 45 కాంటూరు లెవెల్ గ్రామాలు మాత్రమే ఉండటం వలన వారికి ఉపాధి ప్రశ్నార్థకంగా మారుతుంది దీనిపై మండలాన్ని యూనిట్గా తీసుకొని అందరికీ పోలవరం నిర్వాసిత ప్యాకేజీలు ఇవ్వాలని పలు పార్టీలు దీక్షలు ధర్నాలు చేసినప్పటికీ నేటికీ ఫలితం లేకుండా పోయింది ఈ 41.15 కాంటూరు లెవెల్ లో పూర్తిగా ఇచ్చివేసి పోలవరం ప్రాజెక్ట్ 2027 కు పూర్తిచేస్తే మిగిలిన గ్రామాల పరిస్థితి అధ్వానంగా ఉంటుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పోలవరం పేరుతో ఇప్పటికే ఎక్కడ స్థిరపడలేక వేరే ప్రాంతానికి వెళ్తే ఇక్కడ ప్యాకేజీలు వస్తాయో రావో అనే భయాందోళనతో ఈ ముంపు ప్రాంతాన్ని అంటిపెట్టుకొని బ్రతకలేని బ్రతుకులతో జీవనం కొనసాగిస్తున్న ఇక్కడ ప్రజల భవిష్య త్తు ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారనుందని అంటున్నారు ఇప్పటికైనా దీనిపై పునరాలోచన చేసి మండలాన్ని యూనిట్గా తీసుకొని అందరికీ ప్యాకేజీ ఇస్తే ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు ఉండవనేది ఇక్కడ ప్రజల కోరిక అది నెరవేరేవరకు ప్రజలు వేచి చూడాల్సిందే.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి- పోలవరం

పోలవరం మండలం వింజరం సచివాలయంలో గురువారం అంగన్వాడీల ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వింజరం ఎంపీటీసీ సభ్యురాలు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు కుమారి మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు చేయరాదని, ప్రోత్సహించరాదని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, నష్టాలను వివరిస్తూ అంగన్వాడి సిబ్బంది అందరికీ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. చట్ట ప్రకారం యువతీ యువకులు మేజర్లు అయిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని,వీటిని ధిక్కరించి బాల్య వివాహాలు చేసుకుంటే చట్టప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వింజరం ఎంపీటీసీ సభ్యురాలు కుంజం చిట్టెమ్మ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సీఐటీయూ నాయకురాలు కుమారి, అంగన్వాడి సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టిసీమ శివ క్షేత్రం నూతన ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి - పోలవరం



పోలవరం మండలం పట్టిసీమ గోదావరి నది మధ్యలో కొలువైయున్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం బుధవారం ఆలయ ప్రాంగణంలో వైభవంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని నూతన ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ రాజా కంచర్లకోట వెంకట జగన్నాథరావు,ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ లు లోవిశెట్టి రాము, నునకాని లక్ష్మణ ప్రసాద్ లను ఇతర డైరెక్టర్లను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన మండల కన్వీనర్ గుణపర్తి చిన్ని, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, పాత పట్టి సీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, తెలుగుదేశం నాయకులు వలవల శ్రీనివాస్, జనసేన నాయకులు లోవిశెట్టి వీరబాబు, తెలగం శెట్టి రాంప్రసాద్, కరిబండి రాజు, కాకి మణికంఠ, నునకాని ధర్మేంద్ర, సీతయ్య, కే శ్రీను, రామ్ కి, ఎల్ హరిబాబు, తోట శ్రీను తదితరులు ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట

- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్
- వాహనాల ర్యాలీకి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు



ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

స్థానిక శాంతినగర్ నుండి గురువారం జిల్లా ట్రాన్స్ పోర్టు కార్యాలయ ఆధ్వర్యంలో పోలీసు పెట్రోల్ బంకునుండి పాత బస్టాండు వరకు ఆటోలు, మాక్సీ క్యాబ్ లు, మోటారు క్యాబ్ లు, చిన్న కార్లుతో ర్యాలీని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీలు జెండా ఊపి, ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణలతో నిరుపేద, మధ్యతరగతి, ధనిక కుటుంబాలుతో సహా అందరికీ ఎంతో మేలు కలిగిందని అన్నారు. అందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లా పట్టణాలు నుండి గ్రామాలు వరకు ప్రతిరోజు ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నా మని, అందులో భాగంగా ఈ రోజు వాహనాలు ర్యాలీని ప్రారంభించామని అన్నారు. ఆర్థిక మాంద్యం నెలకొన్న తరుణంలో జీఎస్టీ నాలుగు స్లాబులను రెండుకి కుదించి, కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించడం, కొన్నింటిపై రద్దుచేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా సామాగ్రిపై గతంలో 18 శాతం, 12 శాతం , 5 శాతం జీఎస్టీ ఉండేదని, ఇప్పుడుకొన్నింటిపై 5శాతం, కొన్నింటిపై జీరో శాతం చేసినట్లు తెలిపారు. పిల్లలు వాడుకునే పెన్నులు, పెన్సులు, ఎరేజర్స్ వంటివాటి పై టాక్స్ లేదన్నారు. కొబ్బరి నూనె, టాల్కక్ పౌడర్ వంటివాటిపై టాక్స్ తగ్గించారని తెలిపారు. పేద మధ్య తరగతి వారికి నెలకు సుమారు రూ 12 వేలు వరకు ఆదా అయ్యేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం ప్రజలు అందరికీ ఎంతో మేలు జరుగుతుందని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను మొట్టమొదటి సరిగా మద్దతు తెల్పిన ఘనత రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ప్రారంభించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకునివెళ్ళి జీఎస్టీ ఫలాలు అందరికీ అందేలా మనమంతా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఆర్థికపరిస్థితిని చక్కదిద్దుతూ ఒక పక్క ఇచ్చిన హామీలు అమలు చేస్తూ, మరోపక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. దీనివలన ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమీషనరు షేక్ కరీం, వాణిజ్య పన్నుల శాఖ జాయింటు కమీషనరు నాగార్జున రావు, ఏలూరు నగరపాలక కమీషనరు ఏ.భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు, వివిధ శాఖలు అధికారులు, ఆటోలు,మాక్సీ క్యాబ్ లు, మోటారు క్యాబ్ లు, చిన్న కార్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.